ఆగస్టు
2017

136

సంపుటి : 12 సంచిక : 4 వెల రు. 10 /-


## ఈ సంచికలో........

వామపక్ష బలంతోనే బిజేపిని ఓడించగలం
వ్యవసాయ సంక్షోభానికి కారణమేమిటి?
విప్లవాల సంధికాలంలో రష్యా
భారత జాతీయత : ఆర్‌ఎస్‌ఎస్
భారత్ - చైనా సరిహద్దు సమస్య
మోడీ కాలంలో మనుస్మృతి
పార్టీ కుటుంబాల సమ్మేళనం
ఆఫ్ఘన్ విధ్వంసానికి పూనుకున్న అమెరికా
కార్మికోద్యమాలు పునరుజ్జీవం పొందుతున్నాయి
సాటిలేని సైద్ధాంతిక మార్గదర్శి కారల్ మార్క్స్

# సాటిలేని సైద్ధాంతిక మార్గదర్శి కారల్ మార్క్స్

తెలకపల్లి రవి

ఆధునిక మానవ చరిత్రలో ఆయనంత బలమైన ప్రభావం చూపిన సిద్ధాంత కర్త, ఆర్థిక, సామాజిక తత్వవేత్త మరొకరు లేరు. పుట్టి 200 ఏళ్లు గడిచిపోయిన అనంతరమూ సమకాలీన సమస్యల విశ్లేషణకు పరిష్కారానికి వ్యతిరేకులు కూడా వెతికేది ఆయన పుస్తకాలే. కాలజ్ఞానం రాసిన వారు ఈ దేశంలోనూ ప్రపంచంలోనూ చాలా మంది వున్నారు గాని నిజంగా కాలాన్ని, కాలగమనాన్ని సశాస్త్రీయంగా అధ్యయనం చేసి మరింత న్యాయమైన మానవీయమైన భవిష్యత్ రూపు రేఖలు సూచించిన ఒక సిద్ధాంత ప్రవక్త ఆయన. శాస్త్ర విజ్ఞానం సామాజిక న్యాయం చారిత్రిక కోణం అన్నీ ఒక్క చోట మేళవించిన మహా మేధావి కారల్ మార్క్స్. అరచేతిలో అద్భుతం లాటి ఇంటర్ నెట్ గూగుల్ సెర్చిలోకి వెళ్లి చూడొచ్చు- చార్లెస్ డార్విన్, ఆల్బర్ట్ ఐన్‌స్టీన్ తర్వాత అతి ఎక్కువ మంది అన్వేషించే వ్యక్తి కారల్ మార్క్స్. వీరిలో ఒకరు జీవ శాస్త్రవేత్త, మరొకరు భౌతిక శాస్త్రవేత్త, మార్క్స్ అవన్నీ మేళవించిన సామాజిక శాస్త్రవేత్త. అలాగే లండన్‌లోని హేగేట్ శ్మశాన వాటికలో మార్క్స్ సమాధి దగ్గర సందడి చూడండి. ఆ పక్కనే హెర్బర్ట్ స్పెన్సర్ సమాధి కూడా వుంటుంది. స్పెన్సర్ తన జీవిత కాలంలో గొప్ప వెలుగు వెలిగిన వ్యక్తి. మార్క్స్ దాదాపు అనామకంగా తన అధ్యయనం రచన కార్యాచరణ చేసుకునే వారు. మహాఅయితే తాత్వికులు శ్రామికులు కొద్దిమంది స్నేహితులు ఆయనను అభిమానించే వారు. అలాటిది ఇప్పుడు చూస్తే స్పెన్సర్ సమాధిని పట్టించుకునేవారే వుండరు. కాని మార్క్స్ సమాధి మాత్రం దేశ దేశాల నుంచి వచ్చిన ప్రగతిశీల వాదులకు తీర్థయాత్ర స్థలి లాంటిది. ఇండియా, జపాన్, లాటిన్ అమెరికా వంటి చోట్ల నుంచి వచ్చిన వారు ఆ సమాధి చూడకుండా వెళ్లడానికి ఒప్పుకోరు. లండన్‌లో చనిపోయే ముందు దేశ దేశాల పోరాట యోధులు ప్రవాసులు తమ మృతదేహం మార్క్స్ సమాధి పక్కనే ఖననం చేయాలని



కోరుతుంటారట.

ఇవి వ్యక్తిగా మార్క్స్ పొందినగౌరవాభిమానాలకు నిదర్శనాలు. కాని ఆయన భావాల జైత్రయాత్ర అంతకంటే చాలా గొప్పది. 1848లో కమ్యూనిస్టు ప్రణాళిక, 1871లో పెట్టుబడి మొదటి సంపుటం వచ్చాయి. ఇంకా అనేక ఇతర ప్రామాణిక రచనలున్నాయి. జర్మనీ, రష్యాలలో శ్రమ జీవులు, మేధావులు అప్పటికే ఆయన బోధనల బాట పడుతున్నారు. జర్మనీలో కార్మికోద్యమం ఆయన అనుయాయులే ప్రారం భించారు. అయినా తను అర్థశతాబ్ది కాలం నివసించి అర్థశాస్త్రానికి ప్రాణం పోసిన బ్రిటన్ దేశపు మేధాజీవితంలో మార్క్స్‌కు స్థానముండేది కాదు. కాని 1883లో ఆయన మరణానంతరం మార్క్సిస్టు భావజాలం వ్యాపించిన తీరు సాటిలేనిది. పాతికేళ్లలోపే యూరప్‌లో ఆయన భావజాలాన్ని అనుసరించే పార్టీలకు 15 నుంచి 47 శాతం వరకూ ఓట్లు పెరిగాయి. బ్రిటన్ తప్ప తక్కిన దేశాలన్నిటా ఈ ప్రభావం కనిపిం చింది. 1918 తర్వాత ఈ పార్టీలలో చాలా భాగం అధికార పార్టీలుగా మారాయి.

రెండవ ప్రపంచ యుద్ధంలో ఫాసిజాన్ని ఓడించిన తర్వాత అక్కడ చాలాచోట్ల సామ్యవాద వ్యవస్థలు కూడా ఏర్పడ్డాయి. 1983లో మార్క్స్ శతవర్ధంతి జరిగే నాటికి మానవాళిలో మూడో వంతు సోషలిజం కింద వుంది. చెప్పాలంటే ఇప్పటికి మానవాళిలో అయిదో వంతు కమ్యూనిస్టు పార్టీల నాయకత్వంలోనే పాలించబడుతున్నది. ప్రసిద్ధ చరిత్ర కారుడు ఎరిక్ హాబ్స్‌బామ్ మానవ చరిత్రలోనేమహత్తరమైందిగా పరిగణించబడే ఇరవయ్యవ శతాబ్దాన్ని అనితర సాధ్యంగా తీర్చిదిద్దిన ఆలోచనలు మార్క్స్‌కు చెందుతాయంటాడు. ఇదంతా ఆయన శాస్త్రీయ అధ్యయన పద్ధతి వల్లనే సాధ్యమైంది.

మార్క్స్ శతవర్ధంతి 1983 తర్వాత రెండేళ్లలోనే సోవియట్ యూనియన్‌లో గోర్బచెవ్ అధికారంలోకి రావడం, అనర్థక మార్పులతో విచ్చిన్నానికి కారణమవడం ఇప్పుడు చరిత్రలో భాగమై పోయింది. అనేక దేశాల్లో నాడున్న రూపంలో కమ్యూనిస్టుపార్టీలు లేవు. ఈ దేశాలలో వేర్వేరు పరిస్థితులలో జరిగిన విప్లవాలు, అధికారంలోకి వచ్చినవారు అనుసరించిన విధానాలు మొత్తం మార్క్స్ ముందే వూహించి వుండలేదు. ఆయన పెట్టుబడిదారీ విధానాన్ని కూలదోయడం అవసరమనీ, నూతన సోషలిస్టు వ్యవస్థ నిర్మాణం అనివార్యమని చెప్పారు తప్ప సూక్ష్మ వివరాల్లోకి పోలేదు. ఆ విజయాలు విచ్చిన్నాలను బట్టి మార్క్స్ మౌలిక బోధనలను విలువ కట్టడం వివేకం కాదు. ఆ దేశాల అనుభవాల మంచి చెడ్డలు మరో చర్చ. జనాభా రీత్యా ప్రపంచంలో పెద్దవైన చైనా, ఇండియాలలో ఇప్పటికీ కమ్యూనిస్టు పార్టీలు నిలిచే వున్నాయని పరిశీలకులు గుర్తిస్తున్నారు. పాలక పార్టీగా చైనాలో కమ్యూనిస్టులు అనుసరించే విధానాలు, భారత కమ్యూనిస్టుల ఎదురు దెబ్బలు వంటివి రకరకాల అంచనాలకు కారణం కావచ్చు. కాని వారి ప్రభావాన్ని మాత్రం విస్మరించడానికి లేదు. ఈ దేశంలో మొదటి సారి పూర్తి మెజార్టితో అధికారంలోకి వచ్చిన బిజెపి మోడీ ప్రభుత్వం కూడా సైద్ధాంతికంగా వామపక్ష భావజాలాన్ని తన మొదటి శత్రువుగా భావించి దాడి చేయడం చూస్తున్నాం. చరిత్రను కళా సాహిత్యాలను కమ్యూనిస్టు మేధావులే ప్రభావితం చేశారని ఆరెస్సెస్ వర్గీయులు ఆక్రోశించడం నిత్యకృత్యంగా మారింది. మార్క్సిస్టు భావజాలం ఎంత ప్రభావశీలమో తెలియడానికి ఈ ఉదాహరణ చాలు.

ఏమైనా మార్క్స్ శతవర్ధంతి(1983) తర్వాత పాతికేళ్లలో పరిస్థితిని బట్టి చాలామంది ఆయన చరిత్రలో కలిసి పోయారని సూత్రీకరణలు చేశారు. చరిత్రాంతం వంటి సిద్ధాం

(మిగతా 34వ పేజీలో)

## ఈ సంచికలో...


1. సాటిలేని సైద్ధాంతిక మార్గదర్శి కారల్ మార్క్స్
తెలకపల్లి రవి .................... 2

2. వామపక్ష బలంతోనే బిజెపిని ఓడించగలం
థామస్ ఐజాక్ .................... 4

3. వ్యవసాయ సంక్షోభానికి కారణమేమిటి?
పి. సాయినాథ్.................... 9

4. విప్లవాల సంధికాలంలో రష్యా
కొండూరు వీరయ్య.............. 12

5. భారత జాతీయత : ఆర్ఎస్ఎస్
ఇర్ఫాన్ హబీబ్ .................. 18

6. భారత్ - చైనా సరిహద్దు సమస్య
ప్రేమ్ శంకర్ ఝా .............. 24

7. మోడీ కాలంలో మనుస్మృతి
జియా ఉస్సలామ్ ................ 28

8. పార్టీ కుటుంబాల సమ్మేళనం
సిహెచ్. కృష్ణారావు .............. 30

9. ఆఫ్ఘన్ విధ్వంసానికి పూనుకున్న అమెరికా
విజయప్రసాద్ .................... 31

10. కార్మికోద్యమాలు
పునరుజ్జీవం పొందుతున్నాయి
బి.వి. రాఘవులు ................. 33



సంపాదకుడు:
**ఎస్. వెంకట్రావు**

సంపాదక వర్గం:
**పాటూరు రామయ్య**
**బి.వి. రాఘవులు**
**తమ్మినేని వీరభద్రం**
**ఎస్. వీరయ్య**
**తెలకపల్లి రవి**



భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు)
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కమిటీ తరపున
ప్రచురణ కర్త, ముద్రాపకుడు: బి.వి.రాఘవులు
సంపాదకుడు : ఎస్. వెంకట్రావు
ముద్రణ : ప్రజాశక్తి డైలీ ప్రింటింగ్ ప్రెస్,
14-12-19, కృష్ణనగర్, తాడేపల్లి(మ) గుంటూరు(జి)
ఫోన్: ఎడిటోరియల్ 9490099333
మేనేజర్: 9490099275
email:venkataraosankarapu@gmail.com
visit cpi(m) site at : cpim.org


# ప్రమాద సంకేతాలు

బీహార్ ముఖ్యమంత్రి నితీష్ కుమార్ అవకాశవాదంతో బిజెపీ పంచన చేరడంతో దేశంలోని 29 రాష్ట్రాల్లో మూడొంతుల వరకు మతోన్మాద, కార్పొరేట్ అనుకూల భారతీయ జనతా పార్టీ ప్రభావంలోకి వెళ్లిపోయాయి. ఎన్నికల్లో నేరుగా గెలుచుకోవడం ద్వారా కొన్ని రాష్ట్రాల్లో, శాసనసభ్యులను ప్రలోభపరుచుకుని ప్రజలిచ్చిన తీర్పును తొత్తడం చేయడం ద్వారా కొన్ని రాష్ట్రాల్లో, అవకాశవాద ప్రాంతీయ పార్టీల నాయకులను లోబరుచుకోవడం ద్వారా మరికొన్ని రాష్ట్రాల్లో, మొత్తం మీద దేశ వ్యాపితంగా అత్యధిక రాష్ట్రాల్లో బిజెపీ పాగా వేసింది. అయిదు రాష్ట్రాల్లో కాంగ్రెస్, రెండు రాష్ట్రాల్లో వామపక్షాలు, ఒడిషా, బెంగాల్ మినహాఇస్తే మిగిలిన రాష్ట్రాలను బిజెపి ప్రత్యక్షంగానో పరోక్షంగానో తన అధీనంలోకి తెచ్చుకుంది. బెంగాల్‌లో కూడా తృణమూల్ కాంగ్రెస్‌తో లాలూచీకి బిజెపి అన్ని విధాలా ప్రయత్నిస్తూనే ఉంది. ఒడిషాలో నవీన్ పట్నాయక్‌కు చెందిన బిజూ జనతాదళ్‌కు బిజెపి ప్రధాన ప్రత్యర్థి కనుక అక్కడ ప్రస్తుతానికి ఆ పరిస్థితి కనిపించడం లేదు. ఆంధ్రప్రదేశ్‌లో చంద్రబాబు మంత్రివర్గంలో బిజెపికి చోటివ్వగా, తెలంగాణా, తమిళనాడు ప్రభుత్వాలు కేంద్రంలో బిజెపి ప్రభుత్వం తానా అంటే తందానా అంటున్నాయి.

ఒకప్పుడు కాంగ్రెస్ ఏకచక్రాధిపత్యం దేశానికి నియంతృత్వ ప్రమాదాన్ని తీసుకొచ్చింది. కేంద్రలోనూ, రాష్ట్రాల్లోనూ కాంగ్రెస్సే అధికారంలో ఉండాలన్న ధోరణి అనేక రాష్ట్రాల్లో ప్రజలచేత ఎన్నికైన ప్రభుత్వాలను కూలదోయడానికి దారితీసింది. ఈ నియంతృత్వ ధోరణికి మొట్టమొదట బలైంది కేరళలోని తొలి కమ్యూనిస్టు ప్రభుత్వం. బెంగాల్‌లో కమ్యూనిస్టులు అధికారంలోకి రాకుండా 1970వ దశకం ప్రారంభంలో కాంగ్రెస్ సాగించిన అర్ధఫాసిస్టు దమనకాండ తరువాత ఎమర్జెన్సీ విధించి దేశ మంతటిపైనా విరుచుకు పడింది. కేంద్ర నియంతృత్వానికి వ్యతిరేకంగా పోరాడే క్రమంలో అనేక రాష్ట్రాల్లో ప్రాంతీయ పార్టీలు పుట్టుకొచ్చాయి. కేంద్రం నుండి హక్కులు, న్యాయమైన నిధులకోసం పోరాడిన ప్రాంతీయ పార్టీలు అనేకం బిజెపి మతోన్మాదానికి వ్యతిరేకంగా, లౌకికతత్వం కోసం నిలబడ్డాయి. కానీ క్రమంగా ఇవి కూడా అవకాశవాదంతో బిజెపితో అంటకాగడమే కాకుండా నయా-ఉదారవాద విధానాల నేపథ్యంలో సరళీకరణ, ప్రయివేటీకరణ విధానాల బాట పట్టాయి.


భారత పాలక వర్గాలకు ఉంటే కాంగ్రెస్ ఉండాలి లేకుంటే బిజెపి ఉండాలి. ప్రపంచ ఆర్థిక సంక్షోభం, ప్రజల్లో పాలకవర్గాలపై పెరుగుతున్న అసంతృప్తి నేపథ్యంలో మతోన్మాద బిజెపినే కాంగ్రెస్ కన్నా తమ ప్రయోజనాలు బాగా నెరవేర్చగలదని అవి భావిస్తున్నాయి. అందుకే ఒక నియంతృత్వ శక్తిగా బిజెపిని ముందుకు తెస్తున్నాయి. ఇలాంటి పరిస్థితుల్లో పాలకవర్గాలను ఎదుర్కోవడానికి దేశవ్యాపితంగా ఒక బలమైన వామపక్ష, ప్రజాతంత్ర ఐక్య సంఘటనను నిర్మించడం మినహా మరో ప్రత్యామ్నాయం లేదని సిపిఐ(ఎం) గత మహాసభలో తీసుకున్న నిర్ణయం ఎంత సమంజసమైందో అర్థమవుతుంది. కార్మికవర్గంపైనా, ప్రజలపైనా బిజెపి ప్రభుత్వం సాగిస్తున్న దాడులను ఎదుర్కోడానికి ప్రజా పోరాటాలను ఉధృతం చేయడమే సరైన మార్గం.


**చందా వివరాలు**
విడిపత్రిక: **రూ.10**, సంవత్సర చందా:**రూ.100**, పోస్టు ద్వారా **రూ. 120**
పోస్టు ద్వారా లేదా ఏజెంటు ద్వారా తెప్పించుకోవచ్చు.
లేదా మీ స్థానిక పార్టీ కార్యాలయంలో సంప్రదించండి.
ప్రజాశక్తి బుక్‌హౌస్ అన్ని బ్రాంచీలలోనూ లభిస్తాయి.

**చిరునామా**
మేనేజర్,
మార్క్సిస్టు (సైద్ధాంతిక మాసపత్రిక),
ఎం.బి. విజ్ఞానకేంద్రం,
డోర్ నెం. 27-30-4, ఆకులవారి వీధి,
గవర్నర్‌పేట, విజయవాడ-520 002

**ఈ మాసం ముఖ్యాంశం**

# వామపక్ష బలంతోనే బిజెపీని ఓడించగలం


రచయిత
కేరళ ఆర్థికశాఖామంత్రి

**థామస్ ఐజాక్**

*దేశవ్యాప్తంగా కాషాయ మతోన్మాదం పెచ్చరిల్లుతుండటం, గో రక్షకుల పేరిట సంఘ్ గూండాలు మైనార్టీలను, దళితులను లక్ష్యంగా చేసుకుని దాడులు కొనసాగుతుండటం, కేరళలో సంఘ్ పరివార్ పట్టపగలే అరాచక దాడులకు తెగిస్తుండటం వంటి పరిణామాల నేపథ్యంలో **'మతోన్మాదం-సవాళ్లు'** అనే అంశంపై మార్క్సిస్టు పార్టీ జూన్ 25న విజయవాడ, గుంటూరులలో సదస్సులు నిర్వహించింది. ఈ రెండు సదస్సుల్లోనూ కేరళ ఆర్థిక శాఖ మంత్రి డాక్టర్ **టిఎం థామస్ ఐజాక్** ప్రధానోపన్యాసం చేశారు. గుంటూరులో బిజెపి, హిందూ సేన ఆయన ప్రసంగాన్ని అడ్డుకోవాలని విఫలయత్నం చేశాయి. విజయవాడలో మాకినేని బసవ పున్నయ్య విజ్ఞానకేంద్రంలో థామస్ ఐజాక్ చేసిన ప్రసంగ సారాంశాన్ని పాఠకులకు అందిస్తున్నాం. – ఎడిటర్*

ఉద్యమ సహచరులకు, మిత్రులకు నమస్కారం. గుంటూరులో కొందరు హిందూసేన కార్యకర్తలు నా ప్రసంగాన్ని అడ్డుకునేందుకు ప్రయత్నించినట్లు తెలిసింది. దానిని నేను గౌరవంగానే స్వీకరిస్తాను. భారతదేశంలో మతోన్మాద సవాళ్లను ఎదుర్కొనే పోరాటంలో భారత కమ్యూనిస్టు పార్టీ ముందు పీఠిన ఉందనేందుకు ఇది సంకేతం. దేశంలో అసహనం తీవ్రస్థాయిలో పెరిగిపోతోంది. రాజకీయంగా వైరుధ్యాలు ఉండవచ్చు కానీ భిన్నమైన భావ వ్యక్తీకరణను అడ్డుకునేందుకు ప్రయత్నించడం, మతోన్మాదాన్ని ప్రోత్సహించడం వంటి చర్యలు చాలా ప్రమాదకరం. 'మతోన్మాదం – సవాళ్లు' అంశాన్ని నాలుగు భాగాలు వివరిస్తాను. అవి 1. మతత్వం ఎందుకు సవాలుగా మారింది, 2.మతోన్మాద పరిణామ క్రమం, 3. ప్రస్తుతం సవాలుగా మారిన బిజెపి మతోన్మాద స్వభావం, 4. కేరళ ప్రభుత్వంపై బిజెపి ప్రత్యేకంగా కక్ష కట్టడానికి కారణమేంటి?

మతోన్మాదం ఎందుకు సవాళుగా మారిందో మనం ముందు అర్థం చేసుకోవాలి. సమాజ సమూలాల మార్పునకు మనం కృషి చేస్తున్నాం. కుల, మత, లింగ, ప్రాంత, జాతీయతకు అతీతంగా కార్మికులు, రైతులు, వివిధ తరగతులకు చెందిన ఇతర ప్రజలను ఐక్యం చేసి సమసమాజ స్థాపన కోసం మనం ప్రయత్నిస్తున్నాం. ఇది మన రాజకీయ పోరాటం. ఇప్పటికిప్పుడే సంపూర్ణ విజయం సాధించకపోవచ్చు. కానీ అదే మనం కొనసాగించాల్సిన పోరాటం. అయితే ప్రజలు కుల, మత, లింగ ఇతర అస్థిత్వ భావాలతో గుర్తింపును కోరుకోవడం సహజం. సామాజిక మార్పునకు వర్గ అస్థిత్వమనేది చాలా కీలకమైనది. అందువల్ల ప్రజల అస్తిత్వ భావాలను అవగాహన చేసుకునేందుకు ప్రయత్నించాలి. అదే సమయంలో అస్థిత్వ ధోరణల నుంచి బయటపడి కార్మికులను, రైతులను, ఇతర శ్రామిక వర్గాన్ని ఐక్యం చేసేందుకు కృషి సాగించాలి. ప్రస్తుతం మతతత్వం అనేది వర్గ ఐక్యతకు ప్రధానమైన సవాలుగా ముందుకొస్తోంది. అంతేకాదు, మతతత్వం వల్ల మరో ప్రమాదం కూడా పొంచివుంది. శ్రామిక వర్గంపై అధిపత్యాన్ని, నియంతృత్వాన్ని వ్యవస్థీకరించేందుకు కూడా అది ఉపయోగపడుతోంది. ప్రజలను విభజించడంతో పాటు శ్రామికవర్గంపై అధిపత్యాన్ని కొనసాగించి అధికారాన్ని చేజిక్కించుకునేందుకు మతతత్వం చక్కగా ఉపయోగపడుతోంది. అందువల్లే మతోన్మాదం పెను సవాలుగా ముందుకొచ్చింది.

## చరిత్రలో మతోన్మాదం

భారతదేశంలో మతోన్మాదం అనేది సామ్రాజ్యవాద పాలనా ఫలితమని చెప్పవచ్చు. ఎందుకంటే మన దేశ చరిత్రలో అంతకుముందు మత ఘర్షణలు ఉన్నట్లు ఎక్కడా కానరాదు. భారతదేశ ప్రాచీన చరిత్రను పరిశీలిస్తే సింధూ నాగరికతకొన్ని వేల ఏళ్ల పాటు సాగింది. ఆ తర్వాత మధ్య ఆసియా ప్రాంతం నుంచి ఆర్యులు, వారి తర్వాత అనేక ప్రాంతాల ప్రజలు మనం దేశంలోకి వచ్చారు. కానీ ఇప్పుడు బిజెపి వాళ్లు, హిందూత్వ వాదులు సరస్వతీ నది ఒకటుండేదని, ఆర్యులు ఎప్పటి నుంచో భారత్‌లోనే ఉన్నారనీ, వేదాలు కూడా ఇక్కడే రూపొందాయనేటువంటి వాదనలు చేస్తున్నారు. ఏవిధమైన ప్రామాణికత, ఆధారాలు లేకుండానే ఊహాజనీతంగానే ఈ వాదనలు చేస్తున్నారు. దేశంలోని చరిత్రకారులెవ్వరూ బిజెపి వాదనలతో ఏకభవించడంలేదు. ఆర్యులు భారతదేశంలోకి వచ్చిన తర్వాత కూడా ఇక్కడున్నటువంటి పశువులను, ఇతర సంపదలను స్వాధీనం చేసుకునేందుకు, స్థానికులపై పెత్తనం సాగించేందుకు ప్రయత్నించారు. ఆ తర్వాత వచ్చిన అలెగ్జాండర్ లాంటి వాళ్లు కూడా ఇక్కడున్నటువంటి సంపదను దోచుకోవడానికి యత్నించారు. వారి తర్వాత ముస్లిం రాజులు చాలా మంది వచ్చారు. అధిపత్య ఘర్షణలు, యుద్ధాలు జరిగాయి. కొందరు ఇక్కడే ఉండి పరిపాలన సాగించారు. ఈ యుద్ధాల్లో ఏ ఒక్కటి కూడా మత ప్రాతిపదికన జరిగిన దాఖలాలు లేవు. కొందరు ఇక్కడకొచ్చి యుద్ధాలు చేసి దేవాలయాల్లో ఉన్న సంపదను కొల్లగొట్టుకుపోయిన సందర్భాలున్నాయి. కాని దానిని మతం మీద జరిగిన దాడిగా ఎట్టి పరిస్థితుల్లోనూ పరిగణించలేము. మొగలురాజుల చివరి కాలంలో మత ప్రాతిపదికగా ఒకట్రెండు ఘర్షణలు జరిగినట్లు తెలుస్తోంది. ఇవి మినహా భారతదేశ సుదీర్ఘ చరిత్రలో మతపర విద్వేషాలు, మతపర దాడులు జరిగినట్లు ఆధారాలేవీ లేవు.

1857లో జరిగిన ప్రథమ భారత స్వతంత్ర సంగ్రామం కూడా బ్రిటీష్ పాలనకు వ్యతిరేకంగా అన్ని మతాలు, కులాలు, విశ్వాసాలకు చెందినటువంటి భారతీయులందరూ ఏకమై

చేసినటువంటి ప్రతిఘటన. దీనికి బ్రిటీష్ రాణి స్పందిస్తూ 'భారత ప్రజల మనోభావాలు, మత విశ్వాసాలు, సంస్కృతి, సంప్రదాయాల్లో ఏ రకంగానూ జోక్యం చేసుకోము' అని ప్రకటించినా అప్పటి నుంచే భారత్ పట్ల బ్రిటీష్ వాళ్ల వైఖరి మారుతూ వచ్చింది. దేశాన్నీ, ప్రజలను అభివృద్ధి చేయడం అనేదాన్ని పక్కన బెట్టి ఇక్కడున్నటువంటి ప్రజల సెంటిమెంట్లనీ, మత విశ్వాసాలనీ ఉపయోగించి 'విభజించు – పాలించు' సిద్ధాంతాన్ని ఆచరణలోకి తెచ్చారు. ఆ క్రమంలోనే మతోన్మాదం అనేది భారతదేశంలో వేళ్లూనుకుంది.

❝ అయితే ఆర్ఎస్ఎస్ వ్యవస్థాకుడైన సావర్కర్ వంటివారు అండమాన్ నికోబార్ జైల్లో ఉన్నప్పుడు బ్రిటీష్ వారికి క్షమాపణ పత్రం రాసిచ్చి బయటకువచ్చిన ఉదంతాలూ మనకు విదితమే. బ్రిటీష్ సామ్రాజ్య వాద పెత్తనానికి మద్దతు పలికేటువంటి పాత్రనే హిందూ మహాసభ నిర్వహించింది మినహా జాతీయోద్యమంలో ఏ కోశాన కూడా భాగ స్వామి కాలేదు. ❞

'విభజించు – పాలించు' సిద్ధాంతం నేరుగా జాతీయోద్యంపై జరిగిన దాడి. బ్రిటీష్ పరిపాలన కు వ్యతిరేకంగా జరిగిన జాతీయోద్యమంలో ప్రధానమైన స్రవంతి సామ్రాజ్యవాద వ్యతిరేకత అయినప్పటికీ..అనేకమైన స్థానిక కారణాలవల్ల దానిలో కూడా మతోన్మాద, మతతత్వ ధోరణులు కనిపిస్తాయి. బెంగాలీ రచయిత బంకించంద్ర ఛటర్జీ అక్కడి ప్రజలను కదిలించేందుకు నాడు బెంగాల్ రాజుగా ఉన్న ముస్లిం రాజును లక్ష్యం గా చేసుకొని 'వందేమాతరం' గీతం రాశారు. బాలగంగాధర్ తిలక్ మహారాష్ట్ర ప్రాంతంలో ప్రజలను కదిలించేందుకు 'గణేష్ ఉత్సవాల'ను సాధనంగా వాడారు. మహాత్మాగాంధీ ఇటు వంటి ధోరణలకు వ్యతిరేకం అయినప్పటికీ రాముడి పేరుని, ఖిలాఫత్ ఉద్యమం సమయం లో ముస్లిం సెంటిమెంట్‌ని జాతీయోద్యమానికి వాడిన సందర్భాలున్నాయి. జాతీయోద్యమంలో ఈ సెంటిమెంట్లు పెరగడం, బ్రిటీష్‌వాళ్ల 'హిందూ–ముస్లిం' విభజన ఎత్తుగడల ఫలితంగా మహ్మద్ అలీ జిన్నా నేతృత్వంలో 'ముస్లిం లీగ్' అనేది ఆవిర్భవించడానికి దారితీసింది. ముస్లింలకు ప్రత్యేక ఒక దేశం కావాలనే డిమాండ్ కూడా దాంతోపాటే ముందుకొచ్చింది. ముస్లింలీగ్‌కు పోటీగా హిందువులకు వేరే దేశం కావాలనే డిమాండ్‌ను 'హిందూ మహాసభ' తీసుకొచ్చింది. అయితే హిందూ మహాసభ ముస్లింలీగ్ తరహాలో జాతీయోద్యమంలో పాల్గొనకుండా దూరంగా ఉండింది. హిందూ మహాసభ, దాని వారసత్వంగా వచ్చిన ఆర్ఎస్ఎస్ చరిత్రను మనం చూస్తే జాతీయోద్యమంలో ఎక్కడా వాళ్లు పాల్గొన్న దాఖలాలు లేవు. ఒకరిద్దరు నాయకులు 'సహాయ నిరాకరణోద్యమం' వంటి సందర్భాల్లో జైలుకెళ్లారు. అయితే ఆర్ఎస్ఎస్ వ్యవస్థాకుడైన సావర్కర్ వంటివారు అండమాన్ నికోబార్ జైల్లో ఉన్నప్పుడు బ్రిటీష్ వారికి క్షమాపణ పత్రం రాసిచ్చి బయటకువచ్చిన ఉదంతాలూ మనకు విదితమే. బ్రిటీష్ సామ్రాజ్య వాద పెత్తనానికి మద్దతు పలికేటువంటి పాత్రనే హిందూ మహాసభ నిర్వహించింది మినహా జాతీయోద్యమంలో ఏ కోశాన కూడా భాగస్వామి కాలేదు. ఈ మొత్తం పరిణామాలు భారత దేశం విడిపోవడానికి దారి తీశాయి. భారతదేశ విభజన కూడా పెద్ద ఎత్తున మత ఘర్షణల నేపథ్యంలో జరిగింది. ఈ రక్తపాతం లో నుంచి మనదేశానికి స్వతంత్రం తెచ్చుకున్నాం. ఈ క్రమంలోనే భారత దేశ రాజకీయాలలో మతోన్మాదం, మతతత్వం ఒక భాగంగా ఉంటూ వచ్చింది.

**భారతీయ జన సంఘ్ ఆవిర్భావ నేపథ్యం**

స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత ఆర్ఎస్ఎస్, హిందూ మహాసభ తలదించుకునే పనిచేశాయి. మహాత్మాగాంధీ హత్య తర్వాత దేశంలో వారికి తలెత్తుకోలేని స్థితి ఏర్పడింది. దీనికి తోడు స్వతంత్రోద్యమంలో పాత్రేమీలేకపోవడంతో ఆర్ఎస్ఎస్ తక్కుత పరిధుల్లో పనిచేసుకోవాల్సి వచ్చింది. అందువల్ల కొత్త ముఖంతో ప్రజల్లోకి రావడానికి 1950లో భారతీయ జన సంఘ్ అనే రాజకీయ పార్టీని స్థాపించారు. అదే సిద్ధాంతం, అదే మతోన్మాద పునాదితో ఒక రాజకీయ పార్టీగా ప్రజల్లోకి వచ్చారు. కానీ పెద్దగా ముందుకు సాగలేకపోయారు. దానికి కారణం ప్రజలు జాతీయోద్యమంలో పాల్గొన్న కాంగ్రెస్‌ను, అదే విధంగా జాతీయోద్యమంలో చాలా విశిష్టమైన పాత్ర పోషించిన కమ్యూనిస్టులనీ ఎక్కువగా ఆదరించారు. ఆంధ్రాలో జరిగిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం చూసుకున్నా, కేరళలో జాతీయోద్యమం వాస్తవంగా కమ్యూనిస్టుల నాయకత్వంలోనే జరగటం. బెంగాల్‌లో తెభాగ ఉద్యమం చూసినా, దేశంలో వివిధ ప్రాంతాల్లో జరిగిన జాతీయోద్యమంలో కమ్యూనిస్టుల పాత్ర విశిష్టమైనది. అందువల్లే ప్రజలు కాంగ్రెస్‌ను, కమ్యూనిస్టులను ఆదరించారు. అదేవిధంగా జన సంఘ్ కన్నా మరో మితవాద పార్టీ అయిన 'స్వతంత్ర పార్టీ' చాలా మెరుగైన ఆదరణ పొందింది. కాబట్టి జన సంఘ్ పెద్దగా ముందుకు పోవడానికి వీలుకాలేదు. తర్వాత కాలంలో కాంగ్రెస్ పార్టీ ఏకఛత్రాధిపత్యం దెబ్బతిని ముక్కలై 'ఎమర్జీన్సీ' దాకా

## పాఠకుల అభిప్రాయాలు...

గౌరవనీయులైన మార్క్సిస్టు సైద్ధాంతిక మాసపత్రిక సంపాదకులకు నమస్కరించి వ్రాయునది. జులై సంచికపై నా అభిప్రాయం. ప్రచురించ కోరుతున్నాను.

పెట్టుబడి గ్రంథంలో అన్ని రక్తాక్షరాలే ప్రపంచంలో అత్యంత ప్రాధాన్యం గలవి మూడు గ్రంథాలు. ఒకటి చార్లెస్ డార్విన్ రచించిన ఆరిజన్ ఆఫ్ స్పీషిశ్ (పరిణామం), రెండవది సిగ్మండ్ ఫ్రాయిడ్ మనస్తత్త్వ శాస్త్రం, మూడవది కారల్ మార్క్స్ రచన క్యాపిటల్ (పెట్టుబడి) పెట్టుబడి గ్రంథం. 20 ఏండ్ల కృషి తరువాత 1867లో విడుదలైంది. పెట్టుబడి అనగా శ్రామిక వర్గ రక్తమాంసాలు పీల్చి పిప్పిచేసే నిర్జీవి. కానీ అందులో శ్రామికవర్గ రక్తాక్షరాలే కనిపిస్తాయి. మానవ హక్కులతోపాటు వర్గ సంబంధాలు, వైరుధ్యాలు అన్నీ విశ్లేషించబడినాయి. ఏ సమాజాన్ని అర్థం చేసుకోవాలన్నా దానికి పునాదిగా ఉన్న ఆర్థిక సంబంధాలను అధ్యయనం చేయాలి. 'దాస్ క్యాపిటల్' అనేక భాషలలో అనువాదమైంది. కటిక దారిద్ర్యంలో వుంటూ ఆకలితో కుటుంబం వున్న పరిస్థితులలో ఆయన కలం నుండి, దాస్ క్యాపిటల్ వెలువడింది. కామ్రేడ్ రాఘవులుగారి ప్రసంగం వ్యాసరూపంలో ప్రచురించినందులకు ధన్యవాదాలు. అందరూ తప్పక చదవాలి.

– **తుంపాల శ్రీరామమూర్తి,** గాజువాక

> **"భారతదేశం హిందువుల దేశం'. హిందూ మతం, హిందీ భాష, హిందూ జాతిని అమోదించేవాళ్లే భారతీయులు, మిగిలిన వారంతా పరాయిలునేటువంటి అత్యంత ప్రమాదకరమైన తిరోగమన ఛాందస్స సిద్ధాంతాన్ని వ్యాప్తి చేస్తారు. ఎవ్వరైనా తమదైన అస్థిత్వాన్ని భాషగానీ, సంస్కృతిగానీ, జీవన విధానం కానీ, ప్రత్యేకంగా జీవించాలనే మైనార్టీలను పరాయి వారుగా చూడాలంటుంది."**

పోయినప్పుడు మతోన్మాదులకు ఒక అవకాశం వచ్చింది. ఆ క్రమంలోనే జనతా పార్టీ ఆవిర్భావం, అందులో జన సంఘ్ విలీనం..అందులో మళ్లీ 'ద్వంద్వ సభ్యత్వ వివాదం'. జనతా పార్టీ ముక్కలై పోవడం వంటి పరిణామాలు తెలిసినవే. ఈ పరిణామక్రమం మధ్యలోనే 1970లలో భారత్ లోని వివిధ రాష్ట్రాల్లో అధికార యంత్రాంగం లోకి మతోన్మాదులు జొరబడ్డానికి అవకాశం లభించింది. 1980లో మళ్లీ భారతీయ జనతా పార్టీగా ఆవిర్భవించారు. అక్కడి నుంచి మనం బిజెపి చరిత్రను మూడు భాగాలుగా విడగొట్ట వచ్చు. ఒకటి అటల్ బిహారీ వాజ్‌పేయి కాలం, రెండోది ఎల్‌కె అద్వానీ కాలం, మూడోది నరేంద్ర మోడీ కాలం. వాజ్‌పేయి కాలంలో గాంధేయ సోషలిజం అనే నినాదమిచ్చారు. ప్రజల ఆర్థిక సమస్యలపై మాట్లాడుతూ మెల్లగా వారిని కదిలిస్తూ వారి మౌలికమైన మతోన్మాద విధానాలను వదిలిపెట్టకుండా మృదుత్వంతో కూడిన పద్ధతిలో ప్రజల్లోకి మతోన్మాద భావాలను తీసుకెళ్లేందుకు ప్రయత్నం చేశారు. కానీ 1984లో భారతీయ జనాతా పార్టీ కేవలం రెండు సీట్లకే పరిమితమవ్వడంతో 'వాజ్ పేయి విధానం'తో ఉపయోగంలేదనీ కటువుగానే మతతత్వాన్ని ముందుకు తీసుకెళ్లాలని నిర్ధారణకు వచ్చి అద్వానీని తెరపైకి తెచ్చారు. ఆ సమయంలోనే మీనాక్షిపురం మత మార్పిడుల అంశాన్ని పెద్ద ఎత్తున ప్రచారం చేశారు. 'రథయాత్ర' పేరుతో దేశవ్యాప్తంగా మత విద్వేషాలను రెచ్చగొట్టేందుకు ప్రయత్నం చేశారు. ఆ క్రమంలో ఉత్తర భారతదేశంలో మతతత్వ భావాలు బలపడి తర్వాత ఎన్నికల్లో బిజెపి లబ్ది పొందింది. జాతీయంగా అద్వానీ శకం నడుస్తుండగానే గుజరాత్‌లో నరేంద్ర మోడీ బలపడ్డారు. అద్వానీని మించి నటువంటి పద్ధతుల్లో గుజరాత్‌లో మోడీ వ్యవహరించారు. ప్రభుత్వంలో ఉంటూనే మైనార్టీలను పెద్ద ఎత్తున ఊచకోత కోశారు. దీనిపై అంతర్జాతీయంగా తీవ్రస్థాయిలో నిరసన వ్యక్తమైనా దానిని తట్టుకొని తనదైన మత ఎత్తుగడలతో మోడీ మరో రెండు పర్యాయాలు గుజరాత్ ముఖ్యమంత్రి అయ్యారు. మెజార్టీ మత తత్వాన్ని రెచ్చగొట్టి అధికారాన్ని ఎలా నిలబెట్టుకోవచ్చో మోడీ ఆచరణలో చూపారు. రథయాత్ర ద్వారా దేశమంతా మత విద్వేషం రాజేసిన అద్వానియే మోడీతో పోలిస్తే కాస్త ఉదారవాది అనేంతగా మోడీ ఎదిగారు.

### బిజెపిపై ఆర్‌ఎస్‌ఎస్ బలీయమైన పట్టు

అధికార మార్పును గమనిస్తే ఒక బూర్జువా పార్టీ స్థానంలో ఇంకో బూర్జువా పార్టీ అధికారంలోకి వస్తోందనేది అర్థమవుతోంది. మరి కమ్యూనిస్టులుగా మనం పోషించిన పాత్రేమిటి? ఈ బూర్జువా ప్రభుత్వాలకు వ్యతిరేకంగా ప్రజానుకూల ప్రభుత్వాలు ఏర్పాటు చేసేందుకోసం మనం ఉద్యమాలు చేశాం, ప్రయత్నాలు చేశాం. అందులో మనం విజయం సాధించలేకపోవడానికి అనేక కారణాలున్నాయి. కానీ మనం ఈ బూర్జువా పాలనకు ప్రత్యామ్నాయం అందించేందుకు చేయాల్సిన పని జరగలేదన్నది వాస్తవం. మరి మతోన్మాదులు ఎలా అధికారంలోకి రాగలిగారు? పాలక వర్గాలు కాంగ్రెస్ స్థానంలో మతోన్మాదాలను తమ ప్రతినిధులుగా తేవడానికి పూనుకున్నారు. దానికి కారణమేంటంటే 1990లో తీసుకొచ్చిన సరళీకృత ఆర్థిక విధానాలను మతోన్మాద బూర్జువాలయితేనే శక్తివంతంగా ముందుకు తీసుకెళ్లగలరని నిర్ధారణకు రావడమే. రెండోది బిజెపి మీద ఆర్‌ఎస్‌ఎస్ పెత్తనం ఇప్పుడు బలంగా ఉండటం. వాజ్‌పేయి కాలంలో ఇంత పట్టులేదు. నిజానికి గుజరాత్‌లో మోడీ అనుసరించిన పద్ధతులని, అతని పరిపాలనా శైలిని వాజ్‌పేయి ఆమోదించలేదు. వ్యతిరేకించారు. ఇది అందరికీ తెలిసిన సంగతే. కానీ అలాంటి పరిస్థితి ఇప్పుడు లేదు. కింది నుంచి పై స్థాయి వరకు బిజెపిపై ఆర్‌ఎస్‌ఎస్ పట్టు సాధించింది. ఎవ్వరైనా ఆర్‌ఎస్‌ఎస్ విధానాలను ప్రశ్నిస్తే వారిని నిర్ధాక్షిణ్యంగా పక్కకు నెట్టేయడం జరుగుతోంది. ఆ రకమైన సంఘ్ పరిపాలనలో మనం ఉన్నాం.

### మతోన్మాద సంస్థగా సంఘ్ పరివార్ స్వభావం

ఆర్‌ఎస్‌ఎస్ మూల సిద్ధాంతం ఫాసిస్టు సిద్ధాంతం. దీని సిద్ధాంతకర్త అయిన ఎంఎస్ గోవాల్కర్ తన రచనల్లో ఈ విషయాన్నిచాలా స్పష్టంగా పేర్కొన్నారు. ఇటలీ నియంత ముస్సోలినితో చర్చలు జరిపి ఆ భావాలతో ఉత్తేజం పొందిన గోల్వాల్కర్ భారతదేశంలో దానిని అమల్జేయడం ఎలా అనేది వివరించారు. 'మహాత్మా గాంధీ వెన్నెముక లేని నాయకుడని, లౌకిక వాదం పేరుతో అందరినీ పట్టించుకుంటారనీ, భారతదేశానికి అది పని కాదనీ దీనిని బలమైన హిందూ రాజ్యంగా మార్చాలంటే ఫాసిస్టు విధా నమే సరైందనీ 'ద బంచ్ ఆఫ్ థాట్స్' అనే పుస్తకంలో గోల్వాల్కర్ స్పష్టం చేశారు. ఈ ఫాసి స్టు సిద్ధాంతాన్ని జర్మనీలో అడాల్ఫ్ హిట్లర్ ఏవిధంగా అమల్జేశారు.. ఇటలీలో ముస్సోలినీ, స్పెయిన్‌లో ఫ్రాంకో ఎలా అమల్జేశారో వివరిస్తూ వారిని గొప్పగా కీర్తించారు. ఇదంతా కూడా పుస్తకం రూపంలో ఉన్నదే. ఎవ్వరూ కాదనలేని వాస్తవం. ఆర్‌ఎస్‌ఎస్ యంత్రాంగమే నిరంకుశత్వంతో కూడుకున్నది. ఆర్‌ఎస్‌ఎస్ అధినాయకత్వమైన సర్‌సంఘ్ లకే మొత్తం కింద వరకు నియామకాలు చేస్తాడు. ప్రజాస్వామ్యానికి చోటే వుండదు. 'భారతదేశం హిందువుల దేశం'. హిందూ మతం, హిందీ భాష, హిందూ జాతిని అవోదించేవాళ్లే భారతీయులు, మిగిలినవారంతా పరాయిలునేటువంటి అత్యంత ప్రమాదకరమైన తిరోగమన ఛాందస్స సిద్ధాంతాన్ని వ్యాప్తి చేస్తారు. ఎవ్వరైనా తమదైన అస్థిత్వాన్ని భాషగానీ, సంస్కృతిగానీ, జీవన విధానం కానీ, ప్రత్యేకంగా జీవించాలనే మైనార్టీలను పరాయివారుగా చూడాలంటుంది. దీనికి వ్యతిరేకంగా మెజార్టీ ప్రజలను సమీకరించడం మైనార్టీలపై దాడులకు ఉసిగొల్పడం చేయడం ఆర్‌ఎస్‌ఎస్ సిద్ధాంతం. అవకాశం దొరికినప్పుడల్లా మత ఘర్షణలను రెచ్చగొట్టడం, దేశ విభజన సమయంలో జరిగిన ఘర్షణలు, ఆ తర్వాత ప్రధాన పారిశ్రామిక కేంద్రాల్లో మత ఘర్షణలు రెచ్చగొట్టే ప్రయత్నం చేశారు. అద్వానీ రథయాత్ర సందర్భంగా జరిగిన ఘర్షణలు, గుజరాత్‌లో మోడీ కాలంలో జరిగిన ఘర్షణలు ఇలా స్వతంత్ర్యానంతరం చోటు చేసుకున్న అన్ని మత ఘర్షణల్లోనూ ఆర్‌ఎస్‌ఎస్ పాత్ర ఉన్నవిషయాన్ని ప్రభుత్వ కమిషన్లు, దర్యాప్తు సంస్థలే నిర్ధారించాయి. ఘర్షణల్లో

ఇంకో వైపు ఒక్కో సందర్భంలో ముస్లిం సంస్థలో, క్రిష్టియన్ సంస్థల్లో ఉంటే ఉండొచ్చు కానీ ఇందిరా గాంధీ హత్య అనంతరం సిక్కు వ్యతిరేక దాడుల ఘటనను ఒక్కదాన్ని మినహాయిస్తే ప్రతి మత ఘర్షణల్లోనూ ఆర్ఎస్ఎస్ ప్రధానపాత్ర కలిగియుంది. మరో ముఖ్యమైన విషయం అనేక సంస్థలను ఏర్పాటు చేయడం. సంఘ్ పరివార్‌గా పేర్కొంటున్న ఈ కూటమిలో అనేక స్వచ్ఛంద సంస్థలు, సేవా సంస్థలు, సాంస్కృతిక సంస్థలు, విద్యా సంస్థలు ఇలా రకరకాల పేర్లతో ప్రజల్లోకి చొరబడి తమ నెట్‌వర్క్‌ని విస్తరించుకోవడం ఆర్ఎస్ఎస్ లక్షణాల్లో కనిపిస్తుంది.

**రాజకీయ పార్టీగా బిజెపి స్వభావమేంటి?**

బిజెపి ప్రభుత్వం బడా కార్పొరేట్ సంస్థల తరపున మినహాయింపులేమి లేకుండా నయా సరళీకరణవాదంతో పనిచేస్తోంది. దీనికి మంచి ఉదాహరణ వస్తు సేవల పన్ను (జిఎస్‌టి). పెద్ద కార్పొరేట్ సంస్థలకి అనుకూలంగానే ఉండేలా దీనిని నిర్ణయించారు. వస్త్ర పరిశ్రమనే ఉదాహరణగా తీసుకొంటే భారీ పాలిమర్ ముడి పదార్థంపై 18 శాతం జిఎస్‌టి వేశారు. అంటే ఎవ్వరైనా చిన్న ఉత్పత్తిదారుడు తక్కువ మొత్తంలో దానిని కొనుగోలు చేసి బట్టలు వేయాలంటే 18 శాతం పన్ను కట్టాలి. అదే పాలిమర్ ముడి పదార్థాన్ని రిలయన్స్ ఉపయోగి స్తుంది. కానీ అది బల్క్‌గా పెద్ద మొత్తంలో కొనుగోలు చేస్తుంది కాబట్టి ఈ పన్ను వర్తించదు. ఉత్పత్తి అయిన దుస్తులను అమ్మేటప్పుడు 5 శాతం పన్ను ఉంటుంది. రిలయన్స్ ముడి పదార్థం బల్‌గా కొన్నందున ట్యాక్స్ ఉండదు కాబట్టి దానికి కేవలం ఐదు శాతమే పన్ను పడుతుంది. చిన్న వర్తకులకు ముడి పదార్థంపై 18 శాతం, ఉత్పత్తి అయిన తర్వాత అమ్మేవేళ 5 శాతం పన్ను కలిపి మొత్తం 23 శాతం పన్ను పడుతుంది. అందువల్ల పోటీలో చిన్న కంపెనీలేవీ నిలబడలేని పరిస్థితి వస్తుంది. కేరళలో మొత్తం 1200 రకాల సరుకులు, సేవ లు ఉండగా వాటిలో దాదాపు 1000 ఐటమ్స్ 14.5 శాతం పరిధిలో ఉండేవి. ఇప్పుడు కేవలం 200 ఐటమ్స్ మాత్రమే 14.5 శాతం పన్ను పరిధిలో ఉన్నాయి. దీనివల్ల ప్రభుత్వం దాదాపు లక్షన్నర కోట్ల మేర ఆదాయం కోల్పోనుంది. ఆ మేరకు పారిశ్రామిక వేత్తలకు పన్ను తగ్గుతుందన్నమాట. దీనిని వినియోగ దారులకేమైనా తగ్గిస్తారా అంటే కార్పొరేట్ కంపెనీలు ఆ పని చేయవు. అంటే ప్రభుత్వం కోల్పోయే లక్షన్నర కోట్ల ఆదాయం పెద్ద కార్పొరేట్ కంపెనీలకు పన్ను మినహాయింపుతో దక్కనుండగా ప్రజలకు మాత్రం ఏ ప్రయోజన మూ లేకుండా పోతుంది.

> ❝ప్రయివేటు ప్రభుత్వ భాగస్వామ్యంతో చేపడుతున్న మౌలిక సదుపాయాల ప్రాజెక్టులకు బ్యాంకుల నుంచి కార్పొరేట్ కంపెనీలకు పెద్ద మొత్తంలో రుణాలు ఇప్పించిన పాలకులు ఇప్పుడు ఆ సంస్థలు ఎగ్గొట్టిన రుణాలను నిరర్థక ఆస్తులుగా చూపి బ్యాంకుల ప్రయివేటీకరణకు తలుపులు తెరుస్తున్నారు. ఎవ్వరైతే బ్యాంకుల దగ్గర అప్పులు తీసుకొని ఎగ్గొట్టారో వారికే కారు చౌకగా బ్యాంకులను అమ్మేసే కుట్రలకు బిజెపి ప్రభుత్వం తెరలేపుతోంది.❞



జాతీయోద్యమ నాయకులు గాంధి, బోస్, పటేల్

ఇందులో కూడా కొంత మంది ప్రత్యేకంగా బిజెపికి సానుకూలంగా ఉండే పారిశ్రామిక వేత్తలకు మరిన్ని ప్రయోజనాలు కల్పిస్తున్నారు. 20 ఏళ్ల క్రితం అంబానీలు ఎక్కడున్నారు.. అదానీ అనే పేరు ఇదివరకు విన్నామా వీరంతా ఇంత శరవేగంగా శతాధిక కోటీశ్వర్లుగా పెరిగారంటే ఇద్దేదో చట్టబద్ధమైన విధానంలో పెరుగుతున్నారంటే అది కానేకాదు. కచ్చితంగా కొల్లగొట్టే దోపిడి విధానాల ఫలితంగానేనని చెప్పాలి. బిజెపి ఈ రకమైన ఆర్థిక, మత విధాన లక్షణాలు కలిగియుంది.

**కార్పొరేట్లకు దోచిపెడుతున్న బిజెపి**

ప్రభుత్వ రంగ సంస్థలను చాలా తక్కువ ధరకు ప్రయివేటుకు కట్టబెట్టే పనులు చాలా వేగంగా జరుగుతుండటం మరో ప్రమాదకరమైన అంశం. కొద్ది వారాల్లోనే ఎయిర్ ఇండియాను ప్రైవేటువారిని అప్పగించేందుకు సిద్ధపడుతున్నారు. వాస్తవానికి ఎయిర్ ఇండియా నగదు నిల్వలు చాలా ఎక్కువగా ఉన్నాయి. అలాగే ప్రభుత్వరంగ బ్యాంకులను కూడా నిర్వీర్యం చేస్తున్నారు. ప్రయివేటు ప్రభుత్వ భాగస్వామ్యంతో చేపడుతున్న మౌలిక సదుపాయాల ప్రాజెక్టులకు బ్యాంకుల నుంచి కార్పొరేట్ కంపెనీలకు పెద్ద మొత్తంలో రుణాలు ఇప్పించిన పాలకులు ఇప్పుడు ఆ సంస్థలు ఎగ్గొట్టిన రుణాలను నిరర్థక ఆస్తులుగా చూపి బ్యాంకుల ప్రయివేటీకరణకు తలుపులు తెరుస్తున్నారు. ఎవ్వరైతే బ్యాంకుల దగ్గర అప్పులు తీసుకొని ఎగ్గొట్టారో వారికే కారు చౌకగా బ్యాంకులను అమ్మేసే కుట్రలకు బిజెపి ప్రభుత్వం తెరలేపుతోంది. అదే విధంగా భూములను తీసుకోవడం, ఇతర రంగాల్లోనూ పెద్ద ఎత్తున సరళీకరణ విధానాలను అమల్జే స్తోంది. విదేశీ ప్రత్యక్ష పెట్టుబడుల విషయంలోనూ ఇదే దుందుడుకు వైఖరిని బిజెపి ప్రదర్శిస్తోంది. మొత్తంగా మోడీ నేతృత్వంలోని ప్రభుత్వం భారతదేశ మొత్తం సంపదను బడా కార్పొరేట్ కంపెనీలకు దోచిపెడుతోందనేది మాత్రం వాస్తవం.

**కాంగ్రెస్‌కు, బిజెపికి తేడా**

సరళీకరణ విధానాలను కాంగ్రెస్ ప్రభుత్వం కూడా అమల్జేసింది. అయితే కాంగ్రెస్ అమల్జేయడానికి, బిజెపి అమల్జేస్తున్న దానికి మధ్య తేడా ఉంది. వాస్తవానికి బిజెపి మతతత్వ ఎత్తుగడల విధానమే తమకు బాగా లాభిస్తుందని కార్పొరేట్ శక్తులు నిర్ధారణకు వచ్చాయి. ఎందుకంటే చాలా పెద్ద ఎత్తున ప్రజానీకాన్ని పక్క దోవ పట్టించి, వారి దృష్టిని మళ్లించాలంటే కార్పొరేట్ అనుకూల విధానాలకు ఎటువంటి ప్రతిఘటనా లేకుండా

**"కంపెనీ కూడా ఆవుల కంటే గేదేల వల్లే పాల ఉత్పత్తి బాగా పెరిగిందనీ వాటికి ప్రాధా న్యత ఇస్తోంది. పాల పాడి నాణ్యత కూడా గేదే పాలే మంచివని పేర్కొంది. ఈ వాస్తవాలను వదిలి పవిత్రత పేరుతో దేశంలో దాడు లకు పాల్పడటం, ప్రజల దృష్టిని అటు మళ్లించి కార్పొ రేట్ అనుకూల సరళీకృత విధానాలను చాలా వేగంగా బిజెపి అమల్జేస్తోంది."**

చేయాలంటే అది బిజెపి, ఆర్‌ఎస్‌ఎస్ విధానాల తోనే సాధ్యం. అప్రధానమైన అంశాలను ముందుకుతీసుకొచ్చి ప్రజా సమస్యలను పక్కకు మళ్లించడం ద్వారా సరళీకరణ విధానాలను ఏ ఆటంకం కూడా లేకుండా అమల్జేయగలరు. ఉదాహరణకు ఈ సరళీకరణ విధానాల భారం పెద్ద ఎత్తున్న ఉన్నప్పటికీ అది చర్చనీయాంశం కాకుండా అప్రధానమైన గోవధ నిషేదాన్ని పెద్ద అంశంగా ముందుకొస్తోంది. ఆవుల రక్షణ విషయానికి వస్తే కొన్ని అంశాలు ప్రస్తావించక తప్పదు. బ్రిటీష్ వాళ్లు అధికారం చేపట్టినప్పటి నుంచి ప్రతి పదేళ్లకూ పశు గణన చేస్తున్నారు. ఆ లెక్కలు ప్రకారం భారతదేశంలో ఆవుల కంటే ఎద్దులు పాతిక శాతం ఎక్కువ వున్నాయి. ఎందుకంటే ఆవులు ఒట్టిపోగానే వాటిని కటిక వారికి అమ్మేయడం జరుగుతుంది. లేదా తిండి లేక చనిపోతాయి. కానీ ఎద్దులు బతికున్నం త కాలం పొలం పనులకు వినియోగిస్తారు కాబట్టి ఎద్దుల సంఖ్య ఎక్కువ ఉన్నది. అది కేరళ తీసుకుంటే ఎద్దులు ఎక్కువ లేవు. ఎందుకంటే 80 శాతం రాష్ట్రం లో తోటలు న్నాయి కాబట్టి ఎద్దుల అవసరముండదు. అందు కని ఆవులు ఎక్కువ సంఖ్యలో ఉంటాయి. భారత ఆర్థిక వ్యవస్థలో వీటికి చాలా కీలమైన స్థానముంది. యాంత్రీకరణ వచ్చిన తర్వాత ఎద్దుల అవసరం మరింతగా తగ్గిపోయింది. పురాణాల్లో కూడా ఆవును పవిత్రంగా చెప్పారే



సావర్కర్

కానీ ఎద్దు పవిత్రమైనదని ఎక్కడా చెప్పలేదు. ఆర్‌ఎస్‌ఎస్ వాళ్లు ఈ విషయం చెప్పరు. అమూల్ కంపెనీ కూడా ఆవుల కంటే గేదేల వల్లే పాల ఉత్పత్తి బాగా పెరిగిందనీ వాటికి ప్రాధా న్యత ఇస్తోంది. పాల పాడి నాణ్యత కూడా గేదే పాలే మంచివని పేర్కొంది. ఈ వాస్తవా లను వదిలి పవిత్రత పేరుతో దేశంలో దాడు లకు పాల్పడటం, ప్రజల దృష్టిని అటు మళ్లించి కార్పొ రేట్ అనుకూల సరళీకృత విధానాలను చాలా వేగంగా బిజెపి అమల్జేస్తోంది. అందువల్లే కార్పొరేట్ సంస్థలకి కాంగ్రెస్ కంటే బిజెపి చాలా ఇష్టమైనది అయింది.

బిజెపి అనుసరించేటువంటి ఫాసిస్టు విధానాలను కమ్యూనిస్టులుగా మనం చాలా తీవ్రంగా ప్రతి ఘటించాల్సిన అవసరముంది. సంఘ్ పరివార్ అనేక రూపాల్లో తమ నెట్ వర్క్‌ని పెంచుకుంటూ పోతున్నారు. ఫాసిజాన్ని 'గుత్త పెట్టుబడి (ఫైనాన్స్ కేపిటల్) తాలుకు అత్యంత నిరంకుశత్వ పరి పాలన. ఫాసిస్టు పాలనకు వెన్నుదన్నుగా పెట్టు బడిదారి వర్గం అత్యంత ప్రగతి నిరోధక వర్గం' అని నిర్వచిం చారు. మన దేశంలో పాలన సాగించేది ప్రజాతంత్ర వ్యవస్థ అయినా నియం తృత్వ ధోరణే ఎక్కువగా ఉంటున్నది. మనదేశంలో పార్లమెంటరీ ప్రజాస్వామ్యం ఏదొక రూపంలో ఉంది కాబట్టి మనకు ప్రతి ఘటించే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. కాని ద్రవ్య పెట్టుబడి ఎటువంటి ప్రతిఘటననూ సహించదు. కాబట్టే అన్ని రంగాల్లోకి చాలా వేగంగా చొరబడు తున్నారు. విద్యారంగాన్ని వారి గుప్పిట్లోకి తెచ్చు కున్నారు. పాఠ్యాంశాలను, చరిత్రను తమకు అను కూలంగా తిరగరాయిస్తున్నారు. మీడియాను కూడా తమకు అనుకూలంగా మార్చుకుంటు న్నారు. ప్రతి ఘటించిన ఎన్‌డిటివి వంటివాటిని ఇబ్బందుల పాల్జేస్తున్నారు. న్యాయ వ్యవస్థనూ తమ గుప్పింట్లోకి తెచ్చుకునేందుకు ప్రయత్ని స్తున్నారు. ఈ రకంగా వ్యవస్థ యొక్క మూలమూల్లోకి వేళ్లానుకుంటోంది. అదే సమయంలో భారత దేశంలో బిజెపి అనుసరి స్తున్న ఈ విధానాలను ప్రతి ఘటించేందుకు కమ్యూనిస్టులుగా మనం చేయాల్సిన కృషి ఏమిటనేది గమనించాల్సిన అవసరముంది. మన ఎత్తుగడల్లో చాలా కాలం కాంగ్రెస్‌ను వ్యతిరేకించి దాని విధానాలను వ్యతిరేకించే వాళ్లను కలుపుకుని ముందుకు పోయే చాలా సాధారణ వ్యూహాన్ని అనుసరించాం. మతోన్మాద శక్తులు బలం పుంజుకున్న తర్వాత ఇటు కాంగ్రెస్‌కి, అటు బిజెపికి వ్యతిరేకంగా పనిచేసే రాజకీయ శక్తులను కలుపుకొనే ఎత్తుగడలు అనుసరించాం. కానీ ఈ క్రమంలో మన పునాధిని బలహీనపర్చుకున్నాం. ఇప్పుడు బిజెపికి వ్యతిరేకంగా ఒక ప్రత్యామ్నాయాన్ని రూపొందించాలనంటే మనం కోల్పోయిన పునాధిని తిరిగి తెచ్చుకోవాల్సిన అవసరముంది. పెద్ద ఎత్తున వర్గ సమీకరణ ద్వారానే అది సాధ్యమౌతుంది. మతోన్మాదాన్ని అడ్డుకొని దానిని బలహీన పర్చేందుకు ఎవ్వరితో వెళ్లాల నేటువంటి ఎత్తుగడలు భవిష్యత్‌లో రూపొందిం చుకోవచ్చు కానీ, దానికంటే ముందు మన పునాది పెంచుకోవడం ముఖ్యం. అప్పుడే సమర్ధవంతమైన ఎత్తుగడలు అమల్జేసి బిజెపి మతోన్మాదాన్ని తిప్పికొట్టగలం.

**(థామస్ ఐజాక్ ప్రసంగానికి వ్యాసరూపం ఇచ్చినవారు బి. అమర నారాయణ)**

## 'మార్క్సిస్టు' పై మీ అభిప్రాయాలు తెలపండి!

'మార్క్సిస్టు' సైద్ధాంతిక మాసపత్రిక పైనా, పత్రికలోని నిర్దిష్ట వ్యాసాలపైనా మీ అభిప్రాయాలనూ, సూచనలనూ ఆహ్వానిస్తున్నాం. ఆయా వ్యాసాలపై మీరు చర్చించాల్సిన అంశాలున్నా, అదనపు సమాచారమున్నా క్లుప్తంగా రాసి పంపండి.


మీ లేఖలు అందాల్సిన చిరునామా!

**ఎడిటర్, 'మార్క్సిస్టు'** సైద్ధాంతిక మాసపత్రిక

ప్రజాశక్తి ప్రెస్, గవర్నరుపేట, విజయవాడ-2

ఈ మాసం ప్రత్యేకం

# వ్యవసాయ సంక్షోభానికి కారణమేమిటి?



రచయిత ప్రముఖ పాత్రికేయులు

**పి. సాయినాథ్**

గత రెండు మాసాల నుంచి వివిధ రాష్ట్రాలలో రైతుల ఆందోళనలు ఉధృతంగా జరుగు తున్నాయి. మధ్యప్రదేశ్ ప్రభుత్వం జరిపించిన పోలీసు కాల్పులలో ఆరుగురు రైతులు చనిపోయారు. జూన్ 1వ తేదీన మహారాష్ట్రలో వెయ్యిమందికి పైగా రైతులను అరెస్టు చేసి, చార్జిషీటు దాఖలు చేయకుండా మూడు నాలుగు రోజులు జైల్లో పెట్టారు. ఎమర్జెన్సీ విధించిన సమయంలో మహారాష్ట్రలో ఇదే విధంగా జరిగింది. మళ్లీ ఇప్పుడు జరిగింది.

**బ్రిటిష్‌వారి బాటలో మహారాష్ట్ర ప్రభుత్వం**

జూన్ 7వ తేదీన మేమొక వార్షికోత్సవ కార్యక్రమం నిర్వహించాం. 1943లో, అంటే 74 సంవత్సరాల క్రితం సతారా జిల్లాలోని సాంగ్లీ, సతారా, కుండల్‌లలో ఒక విప్లవ పోరాటం జరిగింది. ఆ సమయంలో విప్లవయోధుడు నానా పాటిల్ కిసాన్‌సభ అధ్యక్షునిగా ఉన్నాడు. నానా పాటిల్ 1950లో సిపిఐ పార్లమెంట్ సభ్యునిగా ఉన్నాడు. 1943లో సతారా జిల్లా స్వాతంత్ర్యాన్ని ప్రకటించుకుంది. మూడు సంవత్సరాల పాటు ఒక తాత్కాలిక ప్రభుత్వాన్ని నడిపారు. ఆ మూడు సంవత్సరాలు బ్రిటిష్‌వారు సతారా జిల్లా లోనికి అడుగు పెట్టలేకపోయారు. పోరాటం నడుపుతున్న వారు తుఫాన్ సేన అనిపేరు పెట్టుకున్నారు. జూన్ 7న ఒక బ్రిటిష్ రైలు కుండల్ వైపు వెళుతుంటే తుఫాన్ సేన ఆ రైలుపై దాడిచేసి, బ్రిటిష్ ప్రభుత్వం బాంబే ప్రెసిడెన్సీ అధికారులకు పంపుతున్న సరుకులను లూఠీచేసింది. 1943లో బెంగాల్‌లో తీవ్రమైన కరువు పరిస్థితులు నెలకొన్నాయి. దేశ వ్యాపితంగా నిత్యావసర సరుకుల ధరలు పెరుగు తున్నాయి. తీవ్రమైన దుర్భిక్ష పరిస్థితి వలన ప్రజలు ఆకలితో అల్లాడిపోతున్నారు. రహస్యంగా ప్రభుత్వాన్ని నడుపుతున్న వారు దానికి ప్రత్యామ్నాయ ప్రభుత్వమని పేరు పెట్టారు. లూఠీ చేసిన రైలులో దొరికిన డబ్బు, సరుకులను రైతులు, కార్మికులు, వ్యవసాయ కార్మికులకు పంచారు. అందులో నుండి ఒక్కపైసా కూడా వారు తీసుకోకుండా మొత్తం రైతులకు పంచేశారు. ఇప్పటికి కూడా వారిలో ఏడుగురు బ్రతికే ఉన్నారు. వాళ్లను సత్కరించటం కోసం జూన్ 7న నేనొక కార్యక్రమం ఏర్పాటు చేశాను. అందులో ప్రధాన కార్యకలాపాలు నిర్వహించిన వారందరూ కిసాన్ సభకు చెందినవారే. వారి పోరాటం పట్ల ఆనాడు బ్రిటిష్ ప్రభుత్వం ఎలా వ్యవహరించిందో జూన్ 7న మహారాష్ట్ర ప్రభుత్వం కూడా అలాగే వ్యవహరించింది. అందులో పాల్గొన్న వారిని అరెస్టు చేసి నాలుగు రోజులు జైలులో పెట్టారు. వారందరూ 90 నుండి 94 ఏళ్ళ వయసు ఉన్నవారే. ఆ తర్వాత ప్రభుత్వం దిగి వచ్చి, అందర్నీ విడుదల చేసింది. వారి డిమాండ్లను పరిష్కరిస్తామని చెప్పింది. కానీ ఆ డిమాండ్ల అమలుపై ప్రభుత్వం ఇప్పుడు వెనుకడుగు వేస్తున్నది.

**పెరుగుతున్న రైతుల ఆత్మహత్యలు**

జులై 25న మళ్లీ ఆందోళన మొదలైంది. 20 సంవత్సరాల నుంచి ఇలాగే జరుగుతున్నది. నేషనల్ క్రైమ్ రికార్డ్సు బ్యూరో లెక్కల ప్రకారం దేశంలో ఇంత వరకూ 3 లక్షల మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారని ప్రభుత్వం చెబుతున్నది. ఇది కూడా అబద్ధమే. వాస్తవంగా చనిపోయిన వారు అంతకంటే ఎక్కువే ఉన్నారు. ప్రభుత్వం చెబుతున్న లెక్కలలో చనిపోయిన మహిళా రైతులు లేరు. దళితరైతుల్ని లెక్కించ లేదు. ఆదివాసులను సక్రమంగా లెక్కించక పోవటంతో చనిపోయిన రైతులలో వారిసంఖ్య తక్కువగా ఉన్నది. ఇప్పుడు కూడా మహారాష్ట్ర సర్కారు రైతుల డిమాండ్లను గురించి ఏం చెబుతున్నది? 5 ఎకరాలకు లోపుగా భూమి ఉన్న రైతులకే రుణాలు రద్దు చేస్తామని చెప్పారు. 5 ఎకరాలు నీటి సదుపాయం ఉన్నభూమా, లేని భూమా అనేది చెప్పలేదు. పేదరైతులకు, దళిత రైతులకు, ఆదివాసి రైతులకు నీటి సదుపాయం లేని భూములు 10-15 ఎకరాలు ఉంటాయి. అందులో ఒక్క ఎకరా మాత్రమే నీటి పారుదల సదుపాయం ఉన్నభూమి ఉంటుంది. రైతులంటే లోన్లు ఇవ్వడం మినహా ఇంకొక విషయమే లేనట్లు మీడియాలో రాస్తారు. సంపాదకీయాలు రాస్తారు. రైతు సమస్యలను గురించి చాలా చెడ్డగా రాస్తారు. రైతులకు ఒక్క సమస్య కాదు కదా! చాలా సమస్యలు ఉన్నాయి. ధరల గురించి మాట్లాడండి. ఆంధ్రప్రదేశ్‌లోని కడప, కర్నూలు జిల్లాలలో రైతులు పంటల బీమా ప్రీమియం చెల్లించారు. చిన్నరైతులు బీమా పాలసీ తీసుకుంటే మూడు ఇన్‌స్టాల్‌మెంట్లు చెల్లిస్తే అప్పుడు మీ పాలసీ లైవ్ అవుతుంది. ఇది ఓల్డ్ పాలసీ. వ్యవసాయ సంక్షోభం మూలంగా చాలామంది రైతులు మొదటి ఇన్‌స్టాల్‌మెంట్ 2000 రూపాయలు, రెండో ఇన్‌స్టాల్‌మెంట్ 2000 రూపాయలు బ్యాంకులకు చెల్లించారు. మూడో ఇన్‌స్టాల్‌మెంటు చెల్లించలేకపోయారు. ఒక్క కడప, కర్నూలు జిల్లాలలోనే 300 కోట్ల రూపాయలు అలా పెండింగ్‌లో ఉన్నాయి. పార్లమెంట్‌లో వ్యవసాయశాఖ మంత్రి శరద్ పవార్‌కి చెప్పాను. ఆ పాలసీలను సజీవంగా ఉంచేలా పార్లమెంట్‌లో చట్టం చేస్తాం అని చెప్పారు. రెండు జిల్లాలోనే 300 కోట్లు ఇలా పడిఉంటే దేశం మొత్తంగా చూసుకుంటే ఎంత ఉంటుంది? రైతులు ఇచ్చిన డబ్బులు ఎన్ని కోట్లు పడిఉంటాయో చూడండి. ఎందుకంటే, రెండు ఇన్‌స్టాల్‌మెంట్ల తర్వాత వారు ఇవ్వలేదు. పాలసీ లాప్స్ అయిపోయింది. డబ్బులు వెనక్కిరావు. మూడో ఇన్‌స్టాల్‌మెంట్ ప్రభుత్వం ఇవ్వాలని నేను స్వామినాధన్ కమీషన్‌కు చెప్పాను. చేయలేదు. చేయరుకూడా. ఈ పది సంవత్సరాలలో ఇంకొక మార్పు వచ్చింది. ఎల్‌ఐసి ఎంప్లాయీస్ యూనియన్లలో అందరూ అభ్యుదయగాములే ఉన్నారు. కానీ ఇప్పుడు ప్రభుత్వ ఇన్సురెన్సు రంగంలోకి ఎందరు వెళ్తున్నారో అంత మంది ప్రైవేటు రంగంలోకీ వెళతున్నారు. బీమాను ప్రైవేటు ఇన్సురెన్సు వాళ్లకిస్తున్నారు. వాళ్ళు ఇంతవరకూ 5 శాతం క్లైమ్స్‌ను కూడా చెల్లించలేదు. తుఫాన్‌లు వస్తే కౌలు రైతులకు

> **"పది నుండి పదిహేను రోజుల వరకు పార్ల మెంటులో రైతుల సమస్యల గురించి చర్చించాలి. అందులో రెండురోజులు రైతుల కుటుంబాలు అక్కడికి వెళ్లి వాస్తవ పరిస్థితిని వివరించాలి. లాబీయిస్టులు, కార్పొరేట్లు, నిపుణు లు కాదు. రైతులే ప్రత్యక్షంగా వెళ్లి పార్లమెంటులో చెప్పాలి. ఒక పార్లమెంట్ సమావేశం దానికోసమే పెట్టండి."**

అందాల్సిన పరిహారం భూ యజమానికి వెళుతుంది. కౌలురైతులకు ఏమీరాదు. ఎందుకంటే వారి దగ్గర ఎలాంటి పట్టాలు ఉండవు. ఇంత వరకూ దీనిని పరిష్కరించలేకపోయారు. 2011లో దీనిని గురించి ఒక చట్టం కూడా వచ్చింది. ఇంతవరకూ 10–15 శాతం రుణాలకు కూడా రుణార్హత సర్టిఫికెట్లు అందించలేదు.

**తగ్గుతున్న కుటుంబ ఆదాయం**

నేషనల్ శాంపిల్ సర్వే ఆర్గనైజేషన్ ప్రభుత్వ సంస్థ. వారు 2014లో, అంటే మూడు సంవత్సరాల క్రితం రైతుల ఆదాయం గురించి చేసిన సర్వే వివరాలు ప్రచురించారు. ఈ దేశంలో ఒక రైతు కుటుంబం సగటు సంపాదన 6,426 రూపాయలు. అది కూడా సగటు. కేరళ, పంజాబ్‌లలో పదివేలు ఉంటుంది. ఛత్తీస్‌ఘడ్, బీహార్‌లలో 3000 రూపాయలు ఉంటుంది. అందులో సగటు 6,426 రూపాయలు. ఇవి ప్రభుత్వం చెబుతున్న అంకెలు. 2002 – 2003లో తెలంగాణలో ఒక్క ఎకరా పత్తికి నీటి సదుపాయం లేని భూముల్లో 2,500 నుంచి 4000 రూపాయలు వచ్చేవి. ఇప్పుడు 15,000 నుంచి 20,000 రూపాయలు వస్తున్నాయి. అప్పుడు నీటి సదుపాయం ఉన్నభూమికి ఒక్కఎకరాకు 10,000 నుంచి 12,000 రూపాయల వరకూ ఆదాయం వచ్చేది. ఇప్పుడు 40 వేల నుంచి 50 వేల వరకూ వస్తున్నది. బిటి కాటన్ పూర్తిగా విఫలమయిందన్నారు. దాని కారణంగా ఎన్ని ఆత్మహత్యలు జరిగాయి. అప్పుడు మేం ఈ విషయాలపై ప్రచారం చేస్తుంటే ఈ విత్తనాలు మార్కెట్ చేయడానికి ప్రభుత్వం మీడియా, బాలీవుడ్ నటులను ప్రచారం కోసం తీసుకువచ్చారు. సినీనటుడు నానాపటేకర్ తను తప్పు చేశానని ఇప్పుడు చెబుతున్నాడు. ఇప్పుడు ప్రభుత్వం కూడా ఒప్పుకుంది. బిటి కాటన్ విఫలమైందని చెబుతున్నారు కానీ ఇది జరగకపోయి ఉంటే ఎన్ని ఆత్మహత్యలు జరగకుండా ఆపగలిగేవారం అనేది మాత్రం ప్రభుత్వం చెప్పడం లేదు. మహారాష్ట్రలో గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం దీనిని సపోర్టు చేయగా ఇపుడు బిజెపి ప్రభుత్వం సపోర్టు చేస్తున్నది. ఈ ప్రభుత్వం ఇప్పుడు ఢిల్లీకి అధికారికంగా ఫైల్ పంపించింది.

నీటి సమస్య చాలా తీవ్రంగా ఉంది. ఆంధ్రప్రదేశ్ మాత్రమే కాదు. తమిళనాడు, కర్ణాటకలో కూడా సమస్య తీవ్రత ఎక్కువగా ఉంది. మన దేశంలో 60 శాతం నీరు మాత్రమే భూగర్భం నుంచి వస్తుంది. 46 శాతం తాగునీరు కూడా భూగర్భం నుంచి వస్తుంది. నీటి వినియోగానికి సరైన విధానం ఉండాలి. దీనిపై కిసాన్‌సభ కొన్ని సూచనలు చేయాలి.

పది నుండి పదిహేను రోజుల వరకు పార్లమెంటులో రైతుల సమస్యల గురించి చర్చించాలి. అందులో రెండురోజులు రైతుల కుటుంబాలు అక్కడికి వెళ్లి వాస్తవ పరిస్థితిని వివరించాలి. లాబీయిస్టులు, కార్పొరేట్లు, నిపుణులు కాదు. రైతులే ప్రత్యక్షంగా వెళ్లి పార్లమెంటులో చెప్పాలి. ఒక పార్లమెంట్ సమావేశం దానికోసమే పెట్టండి. ఇంకో రెండురోజులు నీటిసమస్య గురించి చర్చించండి. ఇంకొక రోజు అగ్రికల్చరల్ యూనివర్సిటీలను గురించి చర్చించండి. ఇంకో రెండురోజులు స్వామినాథన్ కమీషన్ రిపోర్టు గురించి చర్చించండి. పదిరోజులు రైతులకు ఇవ్వొచ్చా అనే ప్రశ్న రావచ్చు. రైతులు సంవత్సరాల తరబడి దేశానికి సేవ చేస్తునే ఉన్నారు. దేశ పార్లమెంటులో రైతు సమస్యలపై చర్చకోసం పదిరోజుల సమయం ఇవ్వలేరా? వ్యవసాయ విశ్వవిద్యాలయం వారు ఏం చేస్తారు? మహారాష్ట్రలో ఎవరూ ఇప్పుడు వ్యవసాయంలోకి వెళ్లడం లేదు కదా! కానీ అన్ని వ్యవసాయ కళాశాలలలో 100 శాతం సీట్లు నిండిపోతున్నాయి. వ్యవసాయ కళాశాలలకు చాలా డిమాండు ఉంది. వ్యవసాయ కళాశాలల ఫీజు చాలా తక్కువ. అక్కడ చదివిన తర్వాత మీరు ఐఎఎస్, ఐపిఎస్, బ్యాంక్ ఎగ్జామ్స్ తదితరాలన్నీ రాయొచ్చు. దానికోసం ఎక్కువ శాతం విద్యార్థులు వ్యవసాయ కళాశాలలకు వెళుతున్నారు. కాంపిటీటివ్ ఎగ్జామ్స్ గురించి వెళుతున్నారే తప్ప రైతుల గురించి కాదు. అక్కడ కట్ ఆఫ్ పాయింట్లు కూడా తక్కువ. సీటు రావటం చాలా ఈజీగా ఉందని అందరూ అక్కడికే వెళ్తున్నారు. మహారాష్ట్రలోని ఇద్దరు ముగ్గురు ఐఎఎస్ ఆఫీసర్లను చూస్తే వారంతా వ్యవసాయ కాలేజీలలో చదివినవారే. వ్యవసాయ విశ్వవిద్యాలయం అవసరం ఏమిటి? హైదరాబాద్‌లోని ఒక వ్యవసాయ విశ్వవిద్యాలయానికి ఒకవైపు ధీరూబాయి అంబానీ ఆడిటోరియమ్, మరోవైపు రాసీ విత్తన కంపెనీ వారికి చెందినవి ఉన్నాయి. వ్యవసాయ కాలేజీలను కార్పొరేట్ వాళ్లు హైజాక్ చేస్తున్నారు. వ్యవసాయం అనేది రైతుల ఆస్తి.

1978లో పంజాబ్ వ్యవసాయ విశ్వవిద్యాలయంకు వెళ్లాను. వెటర్నరీ డిపార్టుమెంట్ కారిడార్ ముందు కూర్చున్నాం. అక్కడికి ఓ పెద్దసర్దార్ తన ఎద్దును తీసుకొచ్చి దానికి బాగోలేదు. ట్రీట్‌మెంట్ చేయమని పశు విభాగాధిపతికి చెప్పాడు. వెంటనే అక్కడి వారు ట్రీట్‌మెంట్ చేశారు. కానీ ఇప్పుడు ఇలా ఎవరైనా రైతులు వ్యవసాయ విశ్వవిద్యాలయంకు వెళ్లారా? గత పది సంవత్సరాలలో వెళ్లారా? ప్రతి వ్యవసాయ కళాశాలలోనూ వ్యవసాయ పరిశోధనా కేంద్రం ఉండాలి. యాడ్స్‌లో చూపించడం కాకుండా రైతులు ప్రతి విత్తనాన్ని పరీక్ష చేసుకొనే అవకాశం ఉండాలి. అడ్వర్‌టైజ్‌మెంట్ రాసిన వారు ఎప్పుడైనా పొలాలలోకివెళ్లారా? ఏ విత్తనం వాడాలో వారికి తెలుసా? నానా పటేకర్ చెప్పిన అడ్వర్టైజ్‌మెంట్‌లో ఉన్న విత్తనాన్ని కొంటారు. ఏ ప్రయోజనం ఉండదు. కిసాన్‌సభ అన్ని శాఖలలో వ్యవసాయ పరిశోధనా కేంద్రాలను ఏర్పాటు చేసి నిపుణులను పిలవండి. విత్తనాల నాణ్యతపై రైతుల ముందే నిరూపించే విధంగా శాఖలు కృషి చేయాలి.

**మహిళా రైతుల సమస్యలపై పోరాడాలి**

మహిళా రైతుల డిమాండ్స్, సమస్యలపై పోరాడకపోతే మీరు చేసే ఈ పోరాటం శక్తివంతం కాదు. 2011లో మహారాష్ట్ర సెన్సస్‌లో హాస్యంగా అనిపించే ఒక అంశం ఉంది. అందులో మహారాష్ట్రలోని మహిళా రైతుల సంఖ్య ఎక్కువగా పెరిగింది. మహారాష్ట్రతో పాటు రాజస్థాన్, అస్సాంలలో కూడా మహిళ రైతుల సంఖ్య హఠాత్తుగా పెరిగింది. తాము రైతులుగా అయిపోయామని ఆ మహిళలకు తెలియదు. మహారాష్ట్రలో ఎకరం భూమి రిజిస్ట్రేషన్‌కు 12,000 రూపాయలు ఖర్చు అవుతుంది. రిజిస్ట్రేషన్ ఛార్జీలలో మహిళలకు

30 శాతం తగ్గింపు ఇచ్చారు. మహిళ పేరుతో పట్టా ఉంటే 30 శాతం డిస్కౌంట్. ఒకపెద్ద కుటుంబంలో 20 ఎకరాలు ఉంటే వారు మిగుల్చుకునేది 60 వేల రూపాయలు. పట్టాలలో అందరూ వారి భార్యల పేర్లు చేర్చేశారు. కానీ పట్టాలలో వారి పేర్లున్నాయని అక్కడి మహిళలకు మాత్రం తెలీదు. అందువలన అక్కడి సెన్సస్‌లో మహిళా రైతుల సంఖ్య పెరిగిపోయింది. కాని అది అధికారికంగా జరగాలని మేము చెబుతున్నాం. 1991, 2001, 2011 సంవత్సరాలలోని సెన్సస్ రిపోర్టులను చూడండి. రైతుల సంఖ్య తగ్గిపోతున్నది. 2011 సెన్సస్‌లో ఆంధ్రప్రదేశ్‌లో రైతుల సంఖ్య 13 లక్షలు తగ్గింది. వ్యవసాయ కార్మికులు 34 లక్షల మంది పెరిగారు. ఎంతమంది రైతులు వ్యవసాయ కార్మికులుగా మారారో చూడండి. మేస్త్రి, కార్పెంటర్, ఇతర కూలిపనులు చేసేవారందరూ వ్యవసాయ కార్మికులలోకి వచ్చారు. భారతదేశం మొత్తం చూస్తే 1990 నుంచి 2000 మధ్యకాలంలో 1 కోటి 50 లక్షల మంది రైతులు తగ్గారు. వాళ్లంతా వ్యవసాయ కార్మికులు, ఇతర వృత్తులలోకి వెళుతున్నారు. పెద్దసంఖ్యలో వలసలు పోతున్నారు. ఈ వలసల వలన మహిళా రైతుల పనిభారం పెరిగిపోయింది. వారు రెట్టింపు పని చేయాల్సివస్తున్నది. అంతకు ముందు పశువుల పెంపకం, పాడి చేసిన వాళ్లు ఇప్పుడు వ్యవసాయాన్ని కూడా వారే చూసుకుంటున్నారు. ఒక్కోరైతు రెండు, మూడు ఎకరాలు తీసుకొని జీవన పోరాటం చేస్తున్నారు. ఇలా ఎవరికి వారేకాకుండా సమిష్టిగా కృషి చేయటం కోసం సమీకృతం కావచ్చు.

కేరళలో ఆ విధంగా సమిష్టి కృషి కోసం ముందుకు వస్తున్నారు. కుడుంబశ్రీలో అలా ఐక్యం అయి, సమిష్టిగా వ్యవసాయం చేసుకుంటున్నారు. కుడుంబశ్రీలో 42 లక్షల మంది మహిళలు ఉన్నారు. అందులో ఐదు లక్షలమంది మహిళలు వ్యవసాయ రంగం నుండి వచ్చారు. వారి దగ్గర భూమిలేదు. వారంతా భూమిలేని మహిళలే. 15-20 మంది మహిళలు గ్రూపుగా ఏర్పడి, కొంతభూమిని తీసుకుని, దానిలో వ్యవసాయం చేసి చాలా పెద్ద విజయం సాధించారు. వారు రుణాలు పొందే స్థాయిని, మీరు రుణాలు పొందే స్థాయిని బేరీజు వేసుకోండి. మనరైతులు రోజూ బ్యాంకులకు వెళ్లి మాకు లోన్లు ఇవ్వండి అని, సబ్సిడీలు సరిగా ఇవ్వండి అనిఅడుగుతుంటారు. అక్కడ చాలా గ్రామాల్లో స్థానికంగా ఉన్న బ్యాంకు బ్రాంచిలలో కుడుంబశ్రీ నెంబర్‌వన్ డిపాజిట్.

**"కుడుంబశ్రీలో 42 లక్షల మంది మహిళలు ఉన్నారు. అందులో ఐదు లక్షలమంది మహిళలు వ్యవసాయ రంగం నుండి వచ్చారు. వారి దగ్గర భూమిలేదు. వారంతా భూమిలేని మహిళలే. 15-20 మంది మహిళలు గ్రూపుగా ఏర్పడి, కొంతభూమిని తీసుకుని, దానిలో వ్యవసాయం చేసి చాలా పెద్ద విజయం సాధించారు. వారు రుణాలు పొందే స్థాయిని, మీరు రుణాలు పొందే స్థాయిని బేరీజు వేసుకోండి."**



గిట్టుబాటు ధరలు, రుణాల రద్దు కోసం రైతాంగ పోరాటాలు

ఆ బ్యాంకు వారు కుడుంబశ్రీ వారితో సక్రమంగా వ్యవహరించకపోతే వారు వేరే బ్యాంకుకు వెళ్లొచ్చు. అలాచేస్తే ఆ బ్రాంచే దివాళా స్థితిలోకి వెళుతుంది. 10-15 మంది రైతులు ఒక గ్రూప్‌గా ఏర్పడండి. పెట్టుబడి ఖర్చులు తగ్గుతాయి. ఈ విధంగా సమిష్టి వ్యవసాయం చేసే గ్రూపులు కేరళలో 54,000 వరకూ పెరిగాయి. ఎన్ని లక్షలమంది మహిళా రైతులు ఆ గ్రూపులలో ఉన్నారో చెప్పలేము. 2003-2004లో 400 -500 సమిష్టి వ్యవసాయం చేసే గ్రూపులు ఉండేవి. వాటిలో మహిళా రైతులు 2000-4000 మంది ఉండేవాళ్లు. ఇప్పుడు 54,000 గ్రూపులలో లక్షల మంది మహిళా రైతులు ఉన్నారు. ఆహారన్యాయం(ఫుడ్‌జస్టిస్) అనేది వారి ప్రధాన సూత్రం. 20 కుటుంబాలు గ్రూపును ఏర్పాటు చేసి వ్యవసాయం చేస్తే 300 బస్తాలు వస్తాయనుకోండి. ఆ 300 బస్తాలను వారు మార్కెట్‌లో అమ్మరు. మొదట 20 కుటుంబాల ఆహార అవసరాలను తీర్చిన తర్వాత మిగిలిన ధాన్యాన్ని మార్కెట్‌లో అమ్మొచ్చు. అదే ఫుడ్‌జస్టిస్. మనదేశంలో రైతులు ఉత్పత్తి చేసిన ఆహార ధాన్యాలను రైతుల కోసం వినియోగించాలి. రైతులు తిండి లేకుండా ఉండకూడదు. ఆంధ్రప్రదేశ్‌లో వేరేలా చేసుకోవచ్చు. కానీ ఆ సమైక్య కృషిని అలవాటు చేసుకోండి. మొత్తం గ్రామీణ భారతదేశం సంక్షోభంలో ఉంది. 2012లో చేసిన ది సోషియో ఎకనామిక్ కాస్ట్ సెన్సస్‌ను 2014 లో ప్రభుత్వం విడుదల చేసింది. 75 శాతం గ్రామీణ కుటుంబాల్లో కుటుం బాన్ని పోషించే యజమాని నెలసరి ఆదాయం 5000 రూపాయలు కన్నా తక్కువగా ఉంది. కోట్లాది గ్రామీణ కుటుంబాలు ఇలా ఉంటాయి. రైతుల ఆదాయాన్ని ఐదు సంవత్సరాల్లో రెట్టింపు చేస్తానని అరుణ్‌జైట్లీ గారన్నారు. రెట్టింపు చేస్తానన్నారు. కానీ అందుకు అవసరమైన కేటాయింపులు చేయరు. అది వాస్తవంగా రైతుకు వచ్చే ఆదాయమా, లేక జాతీయాదాయమా అని మాత్రం చెప్పలేదు. వ్యవసాయం ప్రభుత్వ సర్వీస్ కదా? రైతులందరూ ఏలాంటి పన్నులు కట్టరని మీడియాలో రాసుకుంటారు. వ్యవసాయా దాయంపై ఎలాంటి పన్నులు లేవు. వ్యవసాయా దాయంపై పన్నులు ఉండాలి అని చెబుతుంటారు. దానీమీద కూడా పన్నులు ఉన్నాయి. వ్యవసాయోత్పత్తుల ధరలు విపరీతంగా తగ్గు తుంటాయి. ధర తగ్గినప్పుడు అది వ్యవసాయంపై విధిస్తున్న పన్ను కాదా?

**(సాయినాధ్ ప్రసంగానికి వ్యాసరూపమిచ్చిన వారు టి.అమల)**

# విప్లవాల సంధికాలంలో రష్యా

**కొండూరు వీరయ్య**



రచయిత వ్యవసాయ కార్మిక సంఘం వర్కింగ్ కమిటీ సభ్యులు

పురోగామి శక్తుల పయనం నేడు నిశి రాత్రిలో ఒంటరిప్రయాణంగా మారింది. విప్లవోద్యమాన్ని ఉత్తేజపరిచి యువతరాన్ని ఉర్రూతలూగించిన 1940 నాటి పరిస్థితులు నేడు లేవు. కనీసం 1970 దశకం నాటి పరిస్థితులూ కనిపించటం లేదు. మరోవైపున అంతర్జాతీయ ద్రవ్య పెట్టుబడి సంక్షోభం నుండి సంక్షోభానికి చేరేలోపు సరికొత్త జవసత్వాలను సమకూర్చుకొంటూ తన ఆధిపత్యం అప్రతిహతంగా కొనసాగించుకుంటున్నది. ఇటువంటి పరిస్థితుల్లో సమాజ మార్పును కాంక్షిస్తూ జీవితాలను ధారపోసిన వారు ఒకింత నిస్సత్తువకు లోనుకావటం సహజం. చరిత్రలో ప్రతి దేశంలోనూ ముందుకొచ్చిన వస్తూత్పత్తి విధానము పెట్టుబడిదారీ విధానానికి దారి తీయనట్లే చరిత్ర చూసిన ప్రతి పోరాటమూ, ఉద్యమమూ విప్లవం కాబోదు. అయితే ప్రతి పోరాటమూ విప్లవోద్యమాన్ని మరో మెట్టు పైకి తీసుకెళ్లే పాత్ర పోషించిందన్నది మాత్రం వాస్తవం. రష్యాలో రెండు విప్లవాలు (1905, 1917) మధ్య సంధికాలం చరిత్ర కూడా ఈ విషయాన్నే రుజువు చేస్తుంది. చట్టం పరిధిలో మార్పు కావాలని కోరుకున్న 1905 నాటి విప్లవం పాక్షికంగా విఫలమైనా రాజ్యాన్ని ధిక్కరిస్తూ సాగిన 1917 విప్లవానికి బలమైన పునాదులు వేసింది. దాదాపు దశాబ్దానికి పైగా కొనసాగిన ఈ కాలానికి సంబంధించిన కొన్ని ముఖ్య పరిణామాలను తెలుసుకుందాం.

మొదటిది మూడున్నర శతాబ్దాల తరబడి అవధుల్లేని అధికారాన్ని అనుభవించిన శాసన రహిత నిరంకుశత్వానికి శాశ్వతంగా చరమ గీతం పాడింది 1905 నాటి విప్లవం. ఇంపీరియల్ డ్యూమా (జారిష్టు రష్యాలో చట్టసభ) ఆమోదం లేకుండా ఏ చట్టమూ, ఏ ప్రభుత్వ నిర్ణయమూ, ఏ అధికారి దుస్సాహసిక చర్య ఉండదని నికొలస్ 2ఆదేశించాల్సి వచ్చింది. ఇదే అక్టోబరు ప్రణాళికగా గుర్తింపు పొందింది. ప్రజల ద్వారా ఎన్నుకోబడిన ప్రతినిధులతో (పరిమిత ఓటింగ్ హుక్కుద్వారానే అయినప్పటికీ ప్రత్యక్షంగా) డ్యూమా ఏర్పడుతుందన్న మరో కీలక నిర్ణయం జారిస్టు రష్యాను నిరంకుశత్వం నుండి ప్రాతినిధ్య పాలన దిశగా అడుగులు వేయించింది. పౌరహక్కులు. వ్యక్తిగత స్వేచ్ఛ, భావప్రకటనా స్వేచ్ఛ, యూనియన్లు, సంఘాలు పెట్టుకునే స్వేచ్ఛను కూడా చట్టబద్ధం చేస్తూ జార్ ప్రభుత్వం ఆదేశాలు జారీ చేయటం 1905 నాటి విప్లవం ప్రజలకు కల్పించిన మరో ముఖ్యమైన వెసులుబాటు. దీంతో అప్పటి వరకు అజ్ఞాతంలో పని చేస్తున్న పలు విప్లవ సంస్థల కార్యకలాపాలు బహిరంగ కార్యకలాపాలుగా మారటానికి, చట్టం పరిధికి లోబడిన ఆందోళన ప్రచార ఉద్యమాలుగా మారటానికి, తద్వారా ప్రజల విస్తృత మద్దతు సమీకరించుకోవటానికి ఈ పౌర స్వేచ్ఛ పెద్దఎత్తున అవకాశం కల్పించింది. అంతేకాదు. అప్పటి వరకు విదేశాల్లో ప్రచురితమై అజ్ఞాతంగా రష్యాలోకి దిగుమతి అవుతున్న విప్లవ సాహిత్యం, మార్క్సిస్టు రచనలు బాహాటంగా రష్యాలో ప్రజాదరణకు నోచుకోవటానికి కూడా ఈ పౌర స్వేచ్ఛ ప్రకటన పునాదులు వేసింది. అయితే ఈ రెండు పరిణామాల పర్యవసానాలను రుచి చూడటానికి జార్ ప్రభుత్వానికి ఎంతో కాలం పట్టలేదు. దాంతో ప్రజాఉద్యమాలపై తిరిగి దమనకాండ మొదలైంది.

ఇది రష్యాలో బోల్షివిజం వేళ్లూనుకుంటున్న కాలం కూడా. రష్యా సోషలిస్టు ఉద్యమంలో చోటుచేసుకున్న సంక్షోభం నుండి బోల్షివిక్ పార్టీ ఆవిర్భవించటానికి దారితీసిన నేపథ్యం ఈ రెండు విప్లవాల సంధికాలంలోనే ఉంది. 1903లో తొలిసారి ఉనికిలోకి వచ్చిన బోల్షివిక్, బోల్షివిజం అన్న భావన 1905 నాటికి సార్వత్రిక రాజకీయ పరిభాషలో అంతర్భాగంగా మారింది. ఈ కాలంలోనే బోల్షివిక్కులు, మెన్షివిక్కుల మధ్య రష్యా విముక్తి మార్గం గురించి అనుసరించాల్సిన ఎత్తుగడలు, వ్యూహం, పార్లమెంటరీ పోరాట రూపాలు, పార్లమెంటరీయేతర పోరాట రూపాలు, పార్టీ నిర్మాణ సూత్రాల పట్ల ఉన్న భిన్నాభిప్రాయాలతో పాటు విప్లవానంతర రష్యా పునర్నిర్మాణ వ్యూహం పట్ల కూడా ఉన్న భిన్నాభిప్రాయాలు దాదాపు పదేళ్ల పాటు రష్యా విప్లవోద్యమ చర్చల్లో కేంద్ర స్థానమాక్రమించాయి. ఈ చర్చలు, కార్యాచరణలోనే రష్యా విప్లవ శక్తుల గమ్యాన్ని, గమనాన్ని నిర్దేశించే లెనినిజానికి పునాదులు పడ్డాయి. నిర్దిష్ట పరిస్థితులను నిర్దిష్టంగా అధ్యయనం చేసి నిర్దిష్ట ఎత్తుగడలు (కొన్ని తాత్కాలికమైనవి, మరికొన్ని దీర్ఘకాలికమైనవి) రూపొందిస్తూ మార్క్సిజం – కార్మికవర్గం నాయకత్వంలో విప్లవం – నినాదాన్ని ఆచరణ సాధ్యం చేసింది రష్యా విప్లవ గమనం. పెట్టుబడిదారీ వ్యవస్థ వేళ్లూనుకున్న (బూర్జువా విప్లవం) తర్వాత దాన్ని కూలదోసి కార్మికవర్గం అధికారానికి (సోషలిస్టు విప్లవం) రావటమా లేక బూర్జువా విప్లవాన్ని బైపాస్ చేసి సోషలిస్టు విప్లవాన్ని జయప్రదం చేయటమా అన్నది ఈ చర్చల్లో కీలకమైనది. ఈ విషయంలో లెనిన్ తన రాజకీయ గురువు ప్లెఖనోవ్‌తో విభేదిస్తూ ప్రత్యామ్నాయాన్ని రష్యా ముందుంచుతాడు.

డ్యూమా ఎన్నికలు తంతుగానైనా ముగించాల్సిన అవసరాన్ని ముందుకు తెచ్చింది 1905 నాటి విప్లవం. తమ అధికారానికి పొంచి ఉన్న ముప్పును గుర్తెరిగిన జార్ డ్యూమాను కోరల్లేని పాముగా మార్చటానికి అవసరమైన అన్ని ప్రయత్నాలూ చేశాడు. ఈ క్రమంలో ప్రజాగ్రహాన్ని, డిమాండ్లను నమోదు చేసుకునే క్లర్క్ స్థాయికి డ్యూమాను కుదించివేశారు. అదేసమయంలో జార్ చక్రవర్తికి వర్గమిత్రులుగా ఉన్న వారే డ్యూమాకు ఎన్నికయ్యేలా వీలైనన్ని చర్యలు తీసుకున్నారు. దీనికి అనుగుణంగానే పట్టణాల్లోని కులీనవర్గంతో పాటు గ్రామీణ ప్రాంతాల్లోని ధనిక రైతాంగం, భూస్వాములకు ఓటింగ్ హక్కును పరిమితం చేసింది. జార్ వ్యతిరేక

సామాజిక శక్తుల సంకీర్ణం విశిష్టను అర్థం చేసుకోవటానికి తొలిడ్యూమా ఎన్నికల్లో ప్రభుత్వం అనుసరించిన ప్రాతినిధ్య విధానాన్ని తెలుసుకోవాలి. మొత్తం నాటి రష్యాను నాలుగు ఆర్థిక తరగతులు, భూస్వాములు, రైతాంగం, కార్మికులు, రాజ్యవ్యవస్థలో వేళ్లానుకున్న కొద్దిమంది నాల్గో తరగతిగా పరిగణించబడ్డారు. భూస్వామ్య వర్గం నుండి ఒక పార్లమెంట్ సభ్యుడిని ఎన్నుకోవటానికి రెండు వేల మంది ఓటు వేస్తే సరిపోతుంది. రైతాంగానికి ప్రాతినిధ్యం వహించే ఒక సభ్యుడు ఎన్నిక కావాలంటే ముప్పైవేలమందికి ప్రాతినిధ్యం వహించాలి. అదేవిధంగా 90 వేలమంది కార్మికులకు ప్రాతినిధ్యం వహించేందుకు ఒక సభ్యుడు. ఈ నిష్పత్తి పరిశీలించినపుడు చట్టసభల్లో దోపిడీ వర్గాల ఆధిపత్యాన్ని గ్యారంటీచేసే పద్ధతిలోనే ప్రాతినిధ్య వ్యవస్థ నిర్దేశితమైంది. డ్యూమా సభ్యులు జార్ ఆదేశాలకు భిన్నంగా నడుచుకోకుండా ఉండేలా చూసేందుకు బ్లాక్ హండ్రడ్స్ అనే ప్రైవేటు సైన్యం కూడ సిద్ధంగా వించబడింది. శాసన వ్యవస్థగా డ్యూమా పట్ల ప్రజల్లో దురభిప్రాయం కలిగించటం ఈ ప్రైవేటు సైన్యాలకు నిర్దేశించబడిన కర్తవ్యం. దాంతో డ్యూమాను సమర్థించే వారంతా కానిస్టిట్యూషనల్ డెమొక్రాట్లుగానూ, వ్యతిరేకించేవారు సోషల్ డెమొక్రాట్లుగానూ గుర్తింపు పొందారు. డ్యూమాను పోరాటాల వేదికగా ఉపయోగించుకోవటం అన్న అంశంపై రష్యన్ సోషల్ డెమోక్రటిక్ పార్టీలో పెద్దఎత్తున అంతరంగిక పోరాటానికి తెరతీసిన పరిణామాలను ఈ నేపథ్యంలో చూడటం ఈ తరానికి పార్లమెంటరీ పోరాటాల ప్రాసంగికత పట్ల మరింత స్పష్టమైన అవగానకు ఉపయోగపడుతుంది. 1906లో ఎన్నికైన తొలి డ్యూమాలో 185 మంది కానిస్టిట్యూషనల్ డెమొక్రాట్లకు (కాడెట్లు) ఎన్నికయ్యారు. 1905 గ్రామీణ రైతాంగ ఉద్యమాలకు ప్రతినిధులుగా 111 మంది రైతాంగ ప్రతినిధులు కూడా డ్యూమాకు ఎన్నికయ్యారు. రష్యా వివిధ జాతుల సమూహం. అటువంటి రష్యాలో కొన్ని జాతులకు స్వయం ప్రతిపత్తి కావాలని డిమాండ్ చేసే స్వతంత్రతావాదులు 63 మంది కూడా తొలి డ్యూమాలో సరిహద్దు రాష్ట్రాలకు ప్రాతినిధ్యం వహించారు. కేవలం 28 మంది మాత్రమే జార్ వందిమాగధులు డ్యూమాకు ఎన్నిక కాగలిగారు.

❝ వ్యవసాయ సంస్కరణల ముసాయిదాను చర్చకు పెట్టిన కొద్ది రోజుల్లోనే జార్ చక్రవర్తి డ్యూమాను రద్దు చేస్తూ ఆదేశాలు జారీ చేశాడు. 1905 రైతాంగ ఉద్యమాల ప్రజాతంత్ర స్ఫూర్తికి తలొగ్గి తెరమీదకు వచ్చిన డ్యూమా కేవలం సంవత్సరం తిరక్కుండానే రద్దైంది. జూలై 9న పార్లమెంట్‌కు హాజరవటానికి వచ్చిన రెండు వందలమందికి పైగా సభ్యులకు మూసిన తలుపులు స్వాగతం పలికాయి.❞




1905 రష్యా విప్లవంలో ప్రజలు

ఈ విధంగా జార్ ఆశించినదానికంటే భిన్నమైన డ్యూమా ఎన్నికవటంతో డ్యూమా అధికారాలపై వేటు వేస్తూ అనేక నిర్ణయాలు తీసుకున్నాడు జార్ చక్రవర్తి నికొలస్ 2. డ్యూమా రాజకీయ పలుకుబడిని మసకబార్చటం కోసం ఇంపీరియల్ కౌన్సిల్‌ను (ఎగువసభ) తెరమీదకు వచ్చింది. ఇందులో సగంమంది జార్ ద్వారా ప్రత్యక్షంగా నామినేట్ చేయబడితే మిగిలిన సగం మంది జెమిస్టోవ్‌లు, విశ్వవిద్యాలయాలు, మతాధిపతులు, కులీనవర్గాలకు ప్రాతినిధ్యం వహించే వారిగా సభ పొందిక నిర్ణయించబడింది. అంటే విప్లవోద్యమాలతో ఉవ్వెత్తున ఎగసిపడుతున్న రష్యాలో ఒకవేళ డ్యూమా పూర్తిగా ఉద్యమకారులతో నిండిపోయినా సంపన్న వర్గాల ప్రయోజనాలు కాపాడే విధంగా వారికి మాత్రమే ప్రాతినిధ్యం వహించేలా ఎగువసభ పొందిక నిర్ధారితమైంది. డ్యూమా సమావేశాలు మొదలు కావటానికి మూడు రోజులు ముందుగా జార్ తన మంత్రి వర్గాన్ని మరింత మితవాదులతో నింపేశాడు. అత్యంత నిరంకుశుడుగా పేరుపడ్డ సరటోవ్ గవర్నర్ స్టోలిపిన్ దేశ ఆంతరంగిక శాఖ మంత్రిగా నియమితులైతే దేశంలోనే అతి పెద్ద భూస్వామిగా ఉన్న స్టిన్షిస్కీ వ్యవసాయశాఖ మంత్రిగా నియమితులయ్యాడు. 1905 విప్లవంలో జైలుపాలైన వేలాదిమంది క్షమాభిక్ష డ్యూమా తొలి డిమాండ్‌గా మారింది. తొలి సమావేశాన్ని ఉద్దేశించి మాట్లాడిన జార్ చక్రవర్తికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంలో కాడెట్లు బూర్జువా ప్రజాతంత్ర విప్లవ కార్యక్రమాన్ని ప్రతిపాదించారు. అందులో ఒక్కటి కూడా జార్ అంగీకరించకపోవటం ప్రజల్లో జార్ పట్ల మరింత వ్యతిరేకత పెరగటానికి దారితీసింది.

వ్యవసాయ సంస్కరణల ముసాయిదాను చర్చకు పెట్టిన కొద్ది రోజుల్లోనే జార్ చక్రవర్తి డ్యూమాను రద్దు చేస్తూ ఆదేశాలు జారీ చేశాడు. 1905 రైతాంగ ఉద్యమాల ప్రజాతంత్ర స్ఫూర్తికి తలొగ్గి తెరమీదకు వచ్చిన డ్యూమా కేవలం సంవత్సరం తిరక్కుండానే రద్దైంది. జూలై 9న పార్లమెంట్‌కు హాజరవటానికి వచ్చిన రెండు వందలమందికి పైగా సభ్యులకు మూసిన తలుపులు స్వాగతం పలికాయి. దాంతో వీరంతా తమ హక్కులు కాపాడే ఉద్యమంలో భాగస్వాములు కావాలంటూ ప్రజలకు పిలుపు నిచ్చారు. ఈ పిలుపుతో పాటు పార్లమెంట్ రద్దుకు, సహాయ నిరాకరణగా పన్నులు చెల్లించరాదని, సైనిక భర్తీని తిరస్కరించాలని, చక్రవర్తి,

> **"అయితే ఈ సంస్కరణల ఉద్దేశ్యం, లక్ష్యం భూమిలేని రైతాంగానికి భూములు పంచటం కాదు. గ్రామీణ ప్రాంతంలో జార్ ప్రభుత్వానికి శాశ్వతంగా మద్ద తుదారులైన ఒక ఆస్థిపరవర్గాన్ని తయారు చేయటమే. దఫదఫాలుగా జారీ చేసిన ఆరు ఆదేశాలనూ కలిపి స్టోలి పిన్ సంస్కరణలు అని పిలుస్తున్నారు."**

రాజ్య అవసరాలకు సేకరించే విదేశీ అప్పులను వ్యతిరేకించాలని, మరికొన్ని ప్రజాకర్షక నినాదాలను కాడెట్లు ముందుకు తెచ్చారు. దీనికి స్పందనగా సోషల్ డెమొక్రాట్లు, సోషల్ రివల్యూషనరీలు సాధారణ సహాయ నిరాక రణతో జార్ దిగి రాడని, సాయుధ తిరుగు బాటుకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. తద్వారా కాడెట్ల కంటే రైతాంగం, కార్మికవర్గానికి ప్రాతినిధ్యం వహించే సోషలిస్టులు జార్ ప్రభుత్వాన్ని అంతం చేయటంలో మెరుగైన వ్యూహాన్ని కలిగి ఉన్నారన్న విషయం ప్రజల దృష్టికి రావటానికి ఈ సందర్భం ఉపయోగ పడింది. డ్యూమా ప్రతిపాదించిన వ్యవసాయక సంస్కరణలకు భిన్నంగా జార్ ప్రభుత్వం వ్యవసాయ సంస్కరణలు ప్రతిపాదించింది. తొమ్మిది కోట్ల మంది రష్యా రైతాంగానికి భూమిపై ప్రైవేటు హక్కులు దఖలు పర్చే స్టోలిపిన్ సంస్కరణలు నాటి సమకాలీన ప్రపం చంలో అతి పెద్ద సంస్కరణగా చెప్పుకోవచ్చు.

అక్టోబరు ప్రణాళికలో చట్టాలు చేసే అధికారాన్ని కూడా జార్‌కు కట్టబెట్టే వెసులు బాటు ఉన్నట్లు స్టోలిపిన్ వక్రీకరిస్తూ వ్యాఖ్యా నించారు. ఈ వెసులుబాటును ఉపయో గించుకుని డ్యూమా రద్దైన తర్వాత ఈ వ్యవ సాయ సంస్కరణల ఆదేశాలను జారీ చేశాడు. వ్యవసాయక సమస్యను పరిష్కరిం చాలన్న నినాదంతోనే తొలి డ్యూమాకు, జార్ ప్రభుత్వానికి వైరుధ్యం పెరిగి 1906 జూలైలో డ్యూమాను రద్దు చేసిన సంగతి ముందే ప్రస్తావించు కున్నాము. ప్రైవేటు ఆస్తి హక్కు ఉదార వాద ప్రజాస్వామిక వ్యవస్థకు పునాది. ప్రజాస్వామిక దేశాల చరిత్రను పరిశీలిస్తే ప్రైవేటు ఆస్తి హక్కు దఖలు పర్చటం, దశల వారీగా ప్రయోగా త్మకంగా జరుగుతూ వచ్చిన ప్రాతినిధ్య ప్రజా స్వామ్యం జంట పరిణామాలుగా మనకు కనిపిస్తాయి. అప్పటి వరకు మార్కెటేతర ఆర్థిక సంబంధాలపై ఆధారపడి సాగుతున్న గ్రామీణ రష్యన్ సమాజాన్ని స్టోలిపిన్ సంస్కరణలు మార్కెట్ నిర్దేశిత ఆర్థిక సంబంధా లవైపు నెట్టే ప్రయత్నంగా నిర్ధారించవచ్చు. అయితే ఈ సంస్కరణల దశ, దిశ, ఉద్దేశ్యం గురించి డ్యూమాకు అనుమానాలు, ఆందోళనలు ఉండటంతో జార్ వ్యతిరేక శక్తుల సంఖ్యాబలం కలిగిన రెండో డ్యూమా వీటికి ఆమోద ముద్ర వేయలేదు. ఉదారవాద ప్రజాస్వామ్యం విజయ వంతం కావాలంటే శాసనవ్యవస్థ కార్యనిర్వాహక వ్యవస్థల మధ్య ఉండాల్సిన కనీస సహకారం, సమన్వయం, ఇచ్చి పుచ్చుకునే ధోరణి కూడా నాడు కరువవటం గమనించాల్సిన విషయం. ఈ పరిస్థితి సాధారణంగా చట్టం నిర్దేశిత జీవితానికి అలవాటు పడిన సాధారణ ప్రజల్లో సైతం ప్రభుత్వం పట్ల అసంతృప్తి పెరగటానికి దారితీసింది.

1861 బానిస విముక్తి ప్రకటనలో భాగంగా అమలు జరిగిన భూ సంస్కరణల్లో రైతాంగానికి ఇచ్చిన భూమిపై కమ్యూన్‌కు ( గ్రామ సమాజానికి) హక్కులు దఖలు పడ్డాయే తప్ప రైతుకు కాదు. ఈ నేపథ్యంలో జార్ ప్రభుత్వం 1905నవంబరు 3వ తేది మొదలు దశల వారీగా భూసంస్కరణలకు సంబంధించిన ఆదేశాల ద్వారా రైతులు సాగు చేసే భూమిపై అనుభవ హక్కులతో పాటు యాజమాన్య హక్కులు కూడా పొందవచ్చని, కావాలనుకుంటే కమ్యూన్ నుండి విడిపోయే హక్కు కూడా ఇచ్చింది. ఆహారపు కొరత, సాగు భూమి కొరత, వ్యవసాయానికి పెట్టుబడుల కొరత, రిడెంప్షన్ చెల్లింపుల భారం వంటి గ్రామీణ జీవనానికి సంబంధించిన దైనందిన అంశాలు 1905 నాటి రైతాంగ తిరుగుబాట్లకు ప్రధాన కారణాలుగా ఉన్నాయి. రిడెంప్షన్ చెల్లింపులు కారణంగా కమ్యూన్ పరిధిలో సాగులో సంపాదించింది మొత్తం ఈ రుసుములకే ధారపోయాల్సి రావంతో రోజు గడవటం కష్టమైన గ్రామీణ ప్రజలు పెద్దఎత్తున వలస పోవాల్సిన పరిస్థితి వచ్చింది. మిర్ ( రష్యా గ్రామీణ స్వయం పోషక ఆర్థిక వ్యవస్థకు కేంద్రం) స్థాయిలో కమ్యూన్ తరహా భూ సంస్కరణల వైఫల్యం 1905 నాటి రైతాంగ తిరుగుబాట్లుకు దారితీసింది. ఈ నేపథ్యంలో రైతాంగానికి వ్యక్తిగతంగా భూములు పంచటం ద్వారా, భూములపై రైతులకు వ్యక్తిగత హక్కులు దఖలు పర్చటం ద్వారా రైతాంగాన్ని శాంతింపచేసే క్రమంలో ముందుకు తెచ్చిన సంస్కరణలే స్టోలిపిన్ సంస్కరణలుగా చరిత్రలో గుర్తింపు పొందాయి. అయితే ఈ సంస్కరణల ఉద్దేశ్యం, లక్ష్యం భూమిలేని రైతాంగానికి భూములు పంచటం కాదు. గ్రామీణ ప్రాంతం లో జార్ ప్రభుత్వానికి శాశ్వతంగా మద్దతుదారు లైన ఒక ఆస్థిపరవర్గాన్ని తయారు చేయటమే. దఫదఫాలుగా జారీ చేసిన ఆరు ఆదేశాలనూ కలిపి స్టోలిపిన్ సంస్కరణలు అని పిలుస్తున్నారు. ఈ సంస్కరణల సారాంశం : 1861 నాటి సంస్కరణల పర్యవసానంగా రైతులపై పేరుకున్న అప్పులు (రిడెంప్షన్ రుణాలు) రద్దు, వివిధ కమ్యూన్లలో ముక్కలు చెక్కలుగా ఉన్న భూములను సమీకృతం చేసేందుకు భూ సమీకరణ సంఘం నియామకం, కమ్యూన్ల అధికారాల కుదింపు (గతంలో ఒక కమ్యూన్ నుండి కుటుంబం విడిపోయి వేరేచోట స్థిరపడాలనుకున్నపుడు సదరు కుటుంబం కమ్యూన్ ప్రభుత్వం నుండి పాస్‌పోర్టు పొందాలి. కమ్యూన్ పరిధిలో భూములపై సాగు హక్కులు కేటాయించే అధికారం కూడా కమ్యూన్‌దే. ఇటువంటి అధికారాలు కుదింపు) సాగు భూమిపై హక్కులు దఖలు పర్చటం వంటి కీలక అంశాలు ఉన్నాయి. 1905లో స్టోలిపిన్ జారీ చేసిన ఆదేశాలకు 1910లో గానీ డ్యూమా ఆమోదం పలకలేదు. అయితే ఈ సంస్కరణలు ప్రజలు ఆశించినంత స్థాయిలో సఫలం కాలేదు. కమ్యూన్ వదిలి వెళ్లిన రైతులు వివిధ కారణాల వల్ల దివాళా తీసిన రైతులు భూ బ్యాంకు రుణాలు చెల్లించలేక తిరిగి కమ్యూన్లలో వేతన కార్మికులుగా మారిపోయారు. గణనీయమైన భూమిపై ప్రైవేటు యాజమాన్యం దఖలు పర్చినా అనుకున్నంత స్థాయిలో వ్యవసాయం ఆధునీకరణ చెందకపోవటంతో స్వంత సేద్యం లాభసాటి కానిదిగా మారింది. దాదాపు దశాబ్ద కాలం తర్వాత 1916లో సేకరించిన లెక్కల ప్రకారం కేవలం 10 శాతం రైతాంగానికి మాత్రమే ఈ రకంగా భూమిపై హక్కులు దఖలు పడ్డాయి. మిగిలిన రైతాంగం, గ్రామీణ పేదలు 1905 రైతాంగ విప్లవం నాటికి ఏ దుస్థితిలో ఉన్నారో అదే దుస్థితిలో కొనసాగారు.

❝ మరోవైపున 1905 విప్లవం స్ఫూర్తి నేపథ్యంలో గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయక సహకార సంఘాలు పెద్దఎత్తున విస్తరించాయి. 1905 నాటికి నాలుగున్నర వేలుగా ఉన్న ఈ సహకార సంఘాలు 1911 నాటికి ఐదురెట్లు పెరిగాయి. అదేవిధంగా అక్షరాస్యత స్థాయి కూడా చెప్పుకోదగ్గ స్థాయిలో విస్తరించింది. ❞

ఒకవైపున గ్రామీణ ప్రాంతంలో ఆస్తిపర వర్గాలను తయారు చేయటానికి దారితీసే భూసంస్కరణలకు ఆదేశిస్తూనే మరోవైపున డ్యూమా రద్దు తర్వాత కాలంలో జార్ ప్రభుత్వం దేశంలోని విప్లవ శక్తులు, ప్రతిఘటనా శక్తులన్నింటిపైనా పెద్దఎత్తున అణచివేతకు పాల్పడింది. విప్లవకారులతో పాటు సాధారణ బూర్జువా ప్రజాతంత్ర వాదులకు కూడా శిక్ష విధించి సైబీరియాకు ప్రవాసం పంపింది. సమరశీల కార్మిక సంఘాలను విచ్ఛిన్నం చేయటానికి పారిశ్రామిక వాడలను వేగులతో నింపింది. ఎటువంటి విచారణ లేకుండా అనుమానితులను శిక్షించటానికి వీలుగా బహిరంగ న్యాయస్థానాలను ఏర్పాటు చేసింది. తొలి డ్యూమా ఎన్నికల్లో జార్ ప్రతినిధులకు వ్యతిరేకంగా ఓటు వేసిన లక్షలాది మంది ఓటు హక్కు రద్దు చేయబడింది. తద్వారా కనీసం బూర్జువా ప్రజాతంత్రవాదులు కూడా పార్లమెంట్‌కు ఎన్నుకయ్యే అవకాశం లేకుండా గ్యారంటీ చేసుకుంది. దేశవ్యాప్తంగా నిర్బంధాన్ని ప్రయోగించిన తర్వాత 1907 ఫిబ్రవరిలో రెండో డ్యూమాకు ఎన్నికలు జరిగాయి. ఈ సందర్భంగా సాగు చేస్తున్న రైతాంగ ప్రతినిధులకు బదులుగా సాగు చేయని రైతాంగ ప్రతినిధులను (ప్రధానంగా పరాన్న భుక్కులై పట్టణ ప్రాంతాల్లో నివశిస్తున్న భూస్వాములను) చట్టసభకు ఎన్నుకునేలా ఎన్నికల విధి విధానాలనే సవరించింది జార్ ప్రభుత్వం.

ఇంతస్థాయిలో నిర్బంధాన్ని చవిచూసిన తర్వాత కూడా 455 మంది సభ్యులున్న డ్యూమాలో 120 మంది (మూడోవంతు) సోషల్ డెమొక్రాట్లు, సోషలిస్టు రివల్యూషనరీ పార్టీల ప్రతినిధులు, మరో 90 మంది రైతాంగ ప్రతినిధులు, 117 మంది కాడెట్లు ఎన్నికయ్యారు. మిగిలిన వారు అత్యంత మితవాదులైన జార్ ప్రతినిధులు. రెండో డ్యూమాకు ఎన్నికైన ప్రతినిధులనుద్దేశించి మాట్లాడుతూ జార్ అనుంగు శిష్యుడు స్టోలిపిన్ జార్ ఆదేశాలను ఏ రూపంలోనూ తిరస్కరించే అధికారం పార్లమెంట్‌కు లేదని స్పష్టం చేశాడు. 1907 జూన్ 1వ తేదీన స్టోలిపిన్ సోషల్ డెమొక్రాట్లు జార్ చక్రవర్తిని గద్దె దించటానికి కుట్ర పన్నారని ఆరోపిస్తూ వారందరి సభ్యత్వాన్ని రద్దు చేయాలని ప్రతిపాదించాడు. దీనిపై చర్చ ముగిసే లోపే చక్రవర్తి రెండో డ్యూమాను సైతం జూన్ మూడో తేదీన రద్దు చేశాడు. మొదటి డ్యూమా తొమ్మిదినెల్ల పాటు ఉనికిలో ఉంటే రెండో డ్యూమా ఉనికి ఐదునెల్లకే పరిమితం అయ్యింది. తర్వాతి కాలంలో డ్యూమా సభ్యుల్లో కార్మిక, కర్షక ప్రతినిధుల సంఖ్యను తగ్గిస్తూ బూర్జువా, భూస్వాముల ప్రతినిధులను పెంచుతూ ఆదేశాలు జారీ చేశాడు. ఈ విధంగా కసరత్తు చేసిన తర్వాత 1907 సెప్టెంబరులో జరిగిన ఎన్నికల్లో అత్యంత మితవాదుల ఆధిపత్యం కలిగిన మూడో డ్యూమా జీవం పోసుకుంది. ఈ మూడో డ్యూమాలోనే స్టోలిపిన్ తన సంస్కరణలు అమలు జరపటానికి కావల్సిన సంఖ్యాబలాన్ని సమకూర్చుకున్నాడు. మూడో డ్యూమా నాటికి 1905 నాటి ప్రజాతంత్ర విప్లవ విజయాలనూ, 1905 అక్టోబరు ప్రణాళికను పూర్తి స్థాయిలో అటకెక్కించింది జార్ ప్రభుత్వం. నేటి సంఘపరివార్ శక్తుల తరహాలో నాడు బ్లాక్ హండ్రెడ్స్ స్వైరవిహారం పెచ్చరిల్లినా వారిని దండించే న్యాయస్థానంగానీ, అధికారి కానీ కరువయ్యాడు. జార్ నికొలస్ 2 వికృత నిరంకుశత్వం బరితెగించిన సంవత్సరంగా 1907 ఆధునిక రష్యా చరిత్రలో మిగిలిపోతుంది.



**1905 విప్లవ ఫలితంగా జార్ ఏర్పాటు చేసిన డ్యూమా**

రష్యా విప్లవోద్యమంలో 1907-1914 మధ్య కాలం చీకటి కాలంగా నమోదైంది. ఈ ఏడేళ్లలో ప్రత్యేకించి తెలుసుకోవాల్సిన పరిణామాలు జరిగాయి. చీకటి రాజ్యంలో ఆత్మహత్యలు పెద్దఎత్తున పెరిగాయి. 1905-08 మధ్య కాలంలో సెయింట్ పీటర్స్‌బర్గ్‌లో ఆత్మహత్యల రేటు 400 శాతం పెరిగితే మాస్కోలో 800 శాతం పెరిగాయి. మరోవైపున 1905 విప్లవం స్ఫూర్తి నేపథ్యంలో గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయక సహకార సంఘాలు పెద్దఎత్తున విస్తరించాయి. 1905 నాటికి నాలుగున్నర వేలుగా ఉన్న ఈ సహకార సంఘాలు 1911 నాటికి ఐదురెట్లు పెరిగాయి. అదేవిధంగా అక్షరాస్యత స్థాయి కూడా చెప్పుకోదగ్గ స్థాయిలో విస్తరించింది. దాంతో పాటే ఏదో ఒక రూపంలో పత్రికా పఠనం చేసేవారు 1909 నాటికి పాతికశాతం ఉన్నారంటే విప్లవాల సంధికాలంలో రష్యాలో సామాజిక చైతన్యం ఏ స్థాయిలో ఉందో అర్థం చేసుకోవచ్చు. మూడో డ్యూమాలో ప్రగతిశీల శక్తులకు ప్రాతినిధ్యం తక్కువ కావటంతో ఈ శక్తులు పార్లమెంట్‌ను బయట జరిగే ఉద్యమాల ప్రతిధ్వనికి వేదికగా మార్చుకున్నాయి. 1905 విప్లవం ఆశించిన లక్ష్యాలు సాధించలేక పోవటంతో ఐదేళ్ల పాటు స్తబ్దుగా ఉన్న గ్రామీణ రష్యా తిరిగి ఉద్యమపథంలోకి అడుగుపెట్టింది. 1910-12లో దేశవ్యాప్తంగా సమ్మెలు సాధారణ లక్షణంగా మారాయి. 1913 జనవరి

"ఈ ధోరణి రాజకీయ కార్యాచరణలో చిన్న, సన్నకారు రైతాంగం, గ్రామీణ పేదలు ప్రధానంగా కమ్యూన్ (తర్వాతి కాలంలో రూపాంతరం చెందిన సోవియట్‌లు)ను తమ ఐక్య సంఘటనకు వేదికగా మార్చుకున్నారు. ఈ క్రమంలోనే స్టోలిపిన్ సంస్కరణల నేపథ్యం లో గ్రామీణ పేదల ఆర్థిక ప్రయోజనాలు కాపా డే ఏకైక సాధనంగా కమ్యూన్ రూపాంతరం చెందింది."

9న రక్తసిక్త ఆదివారం (1905 విప్లవంలో కీలకఘట్టం) సంస్మరణ సందర్భంగా దేశవ్యాప్త నిరసన ప్రదర్శనలు చోటు చేసుకున్నాయి. ఒక్క పీటర్స్‌బర్గ్‌లోనే 55వేల మంది కార్మికులు వీధుల్లోకి వచ్చారు. అదే సంవత్సరం మేడే అన్ని పారిశ్రామికవాడల్లో విప్లవ భావజాల వ్యాప్తికి వేదికగా మారింది. కార్మిక సంఘాలు పెట్టుకునే హక్కు, ఎనిమిది గంటల పనిదినం ప్రధాన డిమాండ్లుగా కార్మికవర్గం సమీకరించబడింది.

ఈ కాలంలో మరోవైపున స్టోలిపిన్ సంస్కరణల్లో ప్రధానంగా రిడెంప్షన్ రుసుము రద్దు చేయటం వల్ల గ్రామీణ పేదల కొనుగోలు శక్తి 13 శాతం పెరిగిందని తాజా అధ్యయనాలు వెల్లడిస్తున్నాయి. 1905-1914 మధ్య కాలంలో దాదాపు యాభై లక్షల మంది రైతాంగం తూర్పు రాష్ట్రాలకు, సైబీరియాకు వలస వెళ్లి స్వంతభూమి యజమానులయారు. నాల్గోవంతు సాగుభూమి ప్రైవేటు వ్యక్తుల హస్తగతం అయ్యింది. భూ బ్యాంకు ద్వారా వచ్చే రుణాలను ఆధారం చేసుకుని సహకార వ్యవసాయం పెద్దఎత్తున విస్తరించింది. ఈ క్రమంలోనే స్టోలిపిన్ సంస్కరణలు గ్రామీణ ప్రాంతాల్లో వైరుధ్యాలను మరింత పెంచాయి. రష్యన్ల సామాజిక, ఆర్థిక జీవితంపై కమ్యూన్ ప్రభావాన్ని పరిమితం చేయాలని భావించి నప్పటికీ ఈ సంస్కరణల అమల్లో జాప్యం, కాలక్రమంలో చట్టం స్ఫూర్తికి భిన్నంగా దిగువ స్థాయిలో కొనసాగిన చర్యల కారణంగా మొదటి ప్రపంచ యుద్ధం మొదలయ్యే నాటికి ఇంకా 80 శాతం మంది రష్యన్లపై కమ్యూన్ పట్టు కొనసాగింది. భూమిపై వారసత్వపు హక్కు పొందిన కొద్దిమంది కూడా వివిధ దైనందిన అవసరాల రీత్యా కమ్యూన్‌తో కలిసి నడవాల్సిన పరిస్థితి ఉన్నది. మరోవైపున ఎక్కడో దూరంగా రాజ్యాంగయంత్రపు రక్షణ కవచం పరిధిలో కనిపించే తరహా కులీన వర్గం స్టోలిపిన్ సంస్కరణల కారణంగా ఇప్పుడు గ్రామీణ ప్రాంతాల్లో ప్రజల కళ్ల ముందు కనిపించటం ప్రారంభమైంది. ఈ క్రమంలో గ్రామీణ వైరుధ్యాలు మరింత విస్తృతమయ్యాయి. ఈ కాలంలోనే భూ బ్యాంకు ద్వారా వచ్చిన రుణాలను ఉపయోగించుకుని ఈ సరికొత్త వర్గం తన కమతాల విస్తీర్ణాన్ని మరింతగా పెంచుకో గలిగింది. సాగు సౌలభ్యం కోసం గట్లపక్కన ఉన్న పొలాలను కౌలుకు తీసుకోవటం ద్వారా కూడా ఈ కాలంలో దూర దూరంగా, ముక్కలు ముక్కలుగా ఉన్న సాగు కమతాన్ని ఒకే చోటికి చేర్చటానికి ప్రయత్నాలు జరిగాయి. దాంతో కళ్ల ముందు ఎదుగుతున్న నయా భూస్వాము లకు, కమ్యూన్‌లోని మిగిలిన వారికి మధ్య ఉన్న ఆర్థిక అంతరాలు రాజకీయ వైరుధ్యంగా మారటానికి, స్టోలిపిన్ సంస్కరణ లకు వ్యతిరేకంగా కమ్యూన్ వాసులు ఉద్యమించటానికి కావల్సిన భూమిక కూడా ఈ కాలంలోనే సిద్ధం అయ్యింది. స్టోలిపిన్ సంస్కరణలు స్వంత భూమి కేంద్రీకరణతో పాటు సాగు భూమి కేంద్రీకరణకు కూడా తెరతీశాయి. అయితే 18, 19వ శతాబ్దాల్లో కనిపించిన ఫ్యూడల్ లక్షణాలు కలిగిన భూ కేంద్రీకరణకు భిన్నంగా 20వ శతాబ్దం తొలి దశాబ్దాల్లో స్టోలిపిన్ సంస్కరణలు రష్యాలో పెట్టుబడిదారీ రైతాంగాన్ని, భూస్వాములు ఉద్భవించటానికి కావల్సిన భూమికను సిద్ధం చేశాయి.

ఈ తరహా భూ కేటాయింపులు, భూ బదలాయింపుల వల్ల తాము వినియోగించుకోవటానికి వీలైన భూములను వినియోగించుకునే అవకాశం లేకుండా పోయిందన్న అభిప్రాయం, ఆందోళన కమ్యూన్‌లోని మెజారిటీ భాగస్వాములకు ఏర్పడింది. భవిష్యత్తులో భూ పంపకానికి వీలైన భూములను కూడా తాజా మార్కెటీకరణ విధానాల వల్ల కోల్పోయే ప్రమాదం ఉందని, రైతాంగపు భూదాహం తీరే అవకాశాలు సన్నగిల్లుతున్నాయన్న ఉమ్మడి అభిప్రాయం దేశవ్యాప్తంగా గ్రామీణ పేదల్లో నెలకొన్నది. దాంతో స్టోలిపిన్ భూ సంస్కరణల అమలును అనుకూలించే వారంతా కమ్యూన్ వ్యతిరేకులుగా మారారు. ఈ ధోరణి రాజకీయ కార్యాచరణలో చిన్న, సన్నకారు రైతాంగం, గ్రామీణ పేదలు ప్రధానంగా కమ్యూన్ (తర్వాతి కాలంలో రూపాంతరం చెందిన సోవియట్‌లు)ను తమ ఐక్య సంఘటనకు వేదికగా మార్చుకున్నారు. ఈ క్రమంలోనే స్టోలిపిన్ సంస్కరణల నేపథ్యం లో గ్రామీణ పేదల ఆర్థిక ప్రయోజనాలు కాపా డే ఏకైక సాధనంగా కమ్యూన్ రూపాంతరం చెందింది. ఈ సంస్కరణల కారణంగా పడావుగా ఉన్న ప్రైవేట యాజమాన్యపు భూములను స్వాధీనం చేసుకోవటం చట్టరీత్యా నేరంగా మారింది. దాంతో యూరప్ ప్రాంతంలోని రష్యాలో 1907 మొదలు 1914 వరకు ఏడేళ్లలో కోటి 90 లక్షల ఎకరాల భూమిని రైతులు కొనుగోలు చేయటమో, కౌళ్లకు తీసుకోవటమో జరిగింది. అయితే ఈ కొనుగోళ్లకు అయిన ఖర్చును సమకూర్చుకునేంత స్థాయిలో సేద్యపు మిగులు లేకపోవటంతో రైతాంగం పెద్దఎత్తున

## 'మార్క్సిస్టు'కు మీ సందేహాలు రాయండి!

'మార్క్సిస్టు' సైద్ధాంతిక మాసపత్రికలో సిపిఐ(ఎం) పొలిట్‌బ్యూరో సభ్యులు బివి రాఘవులు ప్రతినెలా పాఠకుల సందేహాలకు సమాధానాలిస్తున్న సంగతి మీకు తెలుసు. ప్రస్తుత అంతర్జాతీయ, జాతీయ, రాష్ట్ర రాజకీయ పరిణామాలపై మీ సందేహాలను నివృత్తి చేసుకు నేందుకు ప్రశ్నలను రాసి పంపండి! ప్రతినెలా 20వ తేదీలోపు మీ ప్రశ్నలు మాకు చేరితే తదుపరి సంచికలో రాఘవులు సమాధానాలు లభిస్తాయి. మీ ప్రశ్నలు అందాల్సిన చిరునామా!

**ఎడిటర్,** 'మార్క్సిస్టు' సైద్ధాంతిక మాసపత్రిక, ప్రజాశక్తిప్రెస్, గవర్నరుపేట, విజయవాడ-2

అప్పుల పాలయ్యారు. ఏది ఏమైనా 1914 నాటికి నలభై శాతం భూమి ఈ విధంగా రైతాంగం చేతుల్లోకి వచ్చింది.

ఇంత విస్తృత స్థాయిలో భూములు వ్యక్తిగత సేద్యం పరిధిలోకి వచ్చినప్పటికీ అదే సమయంలో ముంచుకొచ్చిన మొదటి ప్రపంచ యుద్ధం కారణంగా వ్యవసాయానికి అవసరమైన వేతన కార్మికులు అందుబాటులో లేకుండా పోయారు. జాతీయోన్మాద స్ఫూర్తితో సాగిన ఈ యుద్ధంలో రష్యాలో కాస్తో కూస్తో శరీర దారుఢ్యం కలిగిన వారినందరినీ మాతృభూమి పరిరక్షణ పేరుతో సైన్యంలోకి తీసుకోవటంతో గ్రామీణ ప్రాంతాల్లో పురుష శ్రామికులు కరువయ్యారు. 1914–1917 మధ్య కాలంలో గ్రామీణ ప్రాంతాల నుండి కనీసం 40 లక్షల మందిని (గ్రామాల్లో పని చేయగలిగిన వారిలో కనీసం యాభై శాతం మంది) సైన్యంలో భర్తీ చేశారు. యుద్ధావసరాల కోసం పట్టణాల్లో జరిగే పారిశ్రామికోత్పత్తిలో పాల్గొనే కార్మికులకు గ్రామీణ కార్మికుల కంటే ఎక్కువ వేతనాలు ఉండటంతో గణనీయమైన సంఖ్యలో పారిశ్రామిక కార్మికులుగా పట్టణ ప్రాంతాలకు వలస వెళ్లారు. దీంతో స్వంత కమతం మీద పని చేసుకునే రైతాంగంతో పాటు స్టోలిపిన్ సంస్కరణల కారణంగా తలెత్తిన నూతన తరహా భూస్వాములు, విస్తృత కమతాలు సేద్యం చేసే ధనిక రైతులకు కూడా వేతన కార్మికుల కరువు వ్యవసాయం దివాళా తీయటానికి ప్రధాన కారణంగా మారింది. యుద్ధంలో బందీలుగా దొరికిన కొద్దిమందిని సమీప వ్యవసాయ క్షేత్రాల్లో కట్టుబానిసలుగా ఉపయోగించినప్పటికీ వేతన కార్మికుల కొరత పూడ్చటం ప్రభుత్వ విధానాల పరిధిలో లేని అంశంగా మారింది. వ్యవసాయంలో శ్రామికుల కొరత తీర్చటానికి యాంత్రికీకరణ వైపు కొంత మొగ్గినా దేశవ్యాపిత వ్యవసాయక అవసరాలు తీర్చేంత స్థాయిలో వర్క్‌షాపులు లేకపోవటం కూడా వ్యవసాయాన్ని కుంగ దీసిన అంశాల్లో ఒకటిగా మారింది. దేశంలో ఉన్న అన్ని రకాల వర్క్‌షాపులను యుద్ధోత్పత్తుల తయారీకే వినియోగించటం దీనికి కారణం. ఈ పరిస్థితుల్లో సేద్యం అసాధ్యం కావటంతో భూస్వాములు, ధనిక రైతులు తమ పొలాలు కౌలుకు ఇవ్వటం ద్వారా కనీస లాభం గ్యారంటీ చేసుకునేందుకు ప్రయత్నించారు. ఎక్కువ మంది స్వంత దారులు కౌలుకివ్వటానికి మొగ్గు చూపటంతో యుద్ధం ప్రారంభమైనపుడు 15 రూబుళ్లుగా ఉన్న ఎకరం కౌలు 1916 నాటికి నాలుగున్నర రూబుళ్లకు పడిపోయింది.


“ఈ పరిస్థితుల్లో సేద్యం అసాధ్యం కావటంతో భూస్వాములు, ధనిక రైతులు తమ పొలాలు కౌలుకు ఇవ్వటం ద్వారా కనీస లాభం గ్యారంటీ చేసుకునేందుకు ప్రయత్నించారు. ఎక్కువ మంది స్వంత దారులు కౌలుకివ్వటానికి మొగ్గు చూపటంతో యుద్ధం ప్రారంభమైనపుడు 15 రూబుళ్లుగా ఉన్న ఎకరం కౌలు 1916 నాటికి నాలుగున్నర రూబుళ్లకు పడిపోయింది.”

1917లో జార్ ప్రభుత్వం పతనం నాటికి దాదాపు 70 శాతం భూమి కౌలు సేద్యంలో ఉందంటే పరిస్థితి తీవ్రతను అర్థం చేసుకోవచ్చు. విత్తిన భూమి 1914–1917 మధ్య కాలంలో దాదాపు పది శాతం కుదించుకుపోయింది. ఈ తగ్గుదల ప్రధానంగా భూస్వామి, ధనిక రైతాంగ తరగతులకు చెందిన భూముల్లో ఎక్కువగా కనిపించటం గమనించదగ్గ విషయం. యుద్ధ సమయంలో అరక దున్న టానికి కావల్సిన పశు సంపద కూడా దాదాపుగా 40 శాతం తగ్గిపోయింది. ఈ క్రమం లోనే గ్రామీణ ప్రాంతాల్లో మహిళలు వ్యవసా యక పనుల్లో కీలక పాత్ర పోషించ టానికి కావల్సిన భూమిక సిద్ధమైంది. తద్వారా కమ్యూన్ వ్యవహారాల్లో సైతం మహిళా ప్రాతినిధ్యం, జోక్యం విస్తృతమైంది.

యుద్ధానికి సైన్యాన్ని పంపిన కుటుంబాలకు ప్రభుత్వం ఇచ్చే అలవెన్సులు, అంతర్జాతీయంగా పెరిగిన ధాన్యం ధరలు, వ్యవసాయేతర ఆదాయం, యుద్ధావసరాల కోసం రైతాంగం నుండి సమీకరించిన గుర్రాలకు వచ్చే బాడుగ, మధ్య నిషేధం వంటి అనేక పర్యవసానాల నేపథ్యంలో గ్రామీణ పేదల్లో దిగువమెట్లపై ఉన్న కుటుంబాలు కొంత మెరుగైన ఆదాయాన్ని సమకూర్చుకోగలిగాయి. అయితే ఇది శాశ్వత లక్షణం కాదు. యుద్ధం కొనాసాగే కొద్దీ స్వంత కమతం సేద్యం కూడా దివాళా స్థాయికి చేరుకోసాగింది. కాలం చెల్లిన వ్యవసాయక పనిముట్లు బాగుచేసుకోవటానికి అవసరమైనంత మేరకైనా ఇనుము, ఇతర ఖనిజ వనరులు అందుబాటులో లేకపోవటంతో వాటితో పని చేసి దిగుబడి సాధించటం అసాధ్యమైన విషయంగా మారింది. పశుసంపద కూడా తరిగిపోవటంతో ఆ నాటి వ్యవసాయానికి కీలకమైన సేంద్రియ ఎరువు కొరత కూడా తలెత్తింది. ఈ పరిణామాలన్నీ వెరసి యుద్ధం తొలినాళ్లల్లో సాధించిన మిగులు కాస్తా తర్వాతి కాలంలో ఆవిరైంది. సైన్యానికి అవసరమైన ఆహార ధాన్యాలు సమకూర్చటానికి గాను 1916లో లెవీ ధాన్యం ధరలు నియంత్రించటంతో రైతాంగానికి ఉన్న ఏకైక ఆదాయ వనరుపై వేటు పడింది. కానీ వ్యవసాయానికి అవసరమైన ముడి సరుకులు, ఉత్పాదకాల ధరల ను, వినియోగ వస్తువుల ధరలను నియంత్రించక పోవటంతో గ్రామీణ పేదల పరిస్థితి పెనం మీద నుండి పొయ్యిలో పడ్డట్లుగా మారింది.

ఈ పరిస్థితులు రైతాంగంలో ఆందోళన పెరగటానికి కారణమయ్యాయి. సాగు చేయని రైతాంగానికి చెందిన భూములు కౌలుకు చేస్తున్న రైతాంగం తమకు సహజసిద్ధంగా హక్కుభుక్తం కావల్సిన భూమికి కూడా కౌలు చెల్లించాల్సి వస్తోందని రైతాంగం ఆగ్రహంతో ఉన్నది. భూమిని ఉత్పాదక ప్రయోజనం కోసం వినియోగించటానికి సిద్ధం గాని పరాన్నభుక్కులైన యజమానులకు భూమిపై హక్కు దఖలు పర్చటానికి ప్రభుత్వం ప్రయత్నం చేయటం కూడా గ్రామీణ ప్రాంతంలోని భూమి లేని పేదలకు భరింపరానిదిగా మారింది. ఈ పరిస్థితుల్లో భూమిని దక్కించుకోవటం ఒక్కటే తమ వర్తమాన సమస్యలకు శాశ్వత పరిష్కారమని భూమి లేని గ్రామీణ పేదలు భావించారు. ఈ విధంగా రష్యా మొదటి ప్రపంచ యుద్ధపు హోరులో తలమునకలై ఉన్న సమయానికి రెండు దృశ్యాలు ప్రధానంగా గ్రామీణ పేదల ముందుకు వచ్చాయి. ఒకటి, తాము ఎదుర్కొంటున్న సమస్యలకు శాశ్వత పరిష్కారం కావాలంటే సాధ్యమైనంత ఎక్కువ భూమిని దక్కించుకోవాలి అన్న భావం జాతీయ భావంగా మారింది. మరోవైపున లక్షలాది ఎకరాలపై హక్కులు స్వంతం చేసుకున్న నయా భూస్వామ్య వర్గం సేద్యం చేయటానికి ముందుకు రాకపోవటం కూడా ఈ భావనను మరింత పెంచి పోషిం చింది. ఈ నేపథ్యంలో 1917 తొలి మాస్లాల్లో రైతాంగంలో ఆందోళనలు తీవ్రం అయ్యాయి. ❊

# భారత జాతీయత : ఆర్ఎస్ఎస్



రచయిత ప్రముఖ చరిత్రకారుడు

**ఇర్ఫాన్ హబీబ్**

**భా**రతదేశం అనే భావన ఇప్పుడు పెరుగుతున్నందువలన ఈ భావన ఎలా వచ్చింది, ఎలా పెరిగింది భారత దేశం ఒక దేశం ఎలా అయ్యింది, ఈ రోజు దేశం ఎదుర్కొంటున్న ఆపదలు ఏమిటి అన్న విషయాలను నేను చర్చిస్తాను . మనం చరిత్రలోనే ఇప్పుడు అత్యంత విషాదకర క్షణాలలో కాలం గడుపుతున్నాము. హేతువాదులు, విజ్ఞాన శాస్త్రంలో నమ్మకమున్న వారైన దబోల్కర్, పన్సారే, కుల్బుర్గిలు ఈ దేశంలో హత్య గావించబడ్డారు. ఆవును రక్షించే పేరుతో మొహమ్మద్ అక్లాక్ హత్య గావించి బడ్డాడు. అంటే మన దేశం బురదలోనికి ఈడవ బడు తున్నది. ఇప్పుడు మనం 'దేశం 'అంటే ఏమిటి, దానిని ఎలా రక్షించుకోవాలి అనేవిషయాన్నీ చర్చించే సమయం వచ్చింది. బీజేపీ దాని మిత్రబృందం, ఆర్ఎస్ఎస్ గురువులు భారతదేశం ఇప్పటిది కాదని, రుగ్వేద కాలం నాటిదని చెప్పేందుకు ఇష్టపడతారు. అయితే నిజానికి రుగ్వేదకాలంలో కాదుకదా ఆ తరువాతి మూడు వేదాల కాలంలో గానీ, ఆ తరువాతి బ్రాహ్మణ కాలంలోగాని ఇంకా చెప్పాలంటే ఉపనిషత్తుల కాలంలోగాని 'భారతదేశం' అన్న మాట వాడబడలేదు. రుగ్వేదంలో ఏ రకమయిన భూభౌతిక పరిధు లను పేర్కొనలేదు. కేవలం నదులు తీరాలను మాత్రమే పేర్కొన్నారు. సప్తసైన్ధవః అంటే కూడా (ఏడు నదులు). ఇప్పుడున్న పంజాబ్ అని అర్ధం కాదు. కేవలం సింధునది ప్రాంతంలోని ఏడు నదులని అర్ధం. వేదాలు గానం చేసిన స్థలం పంజాబ్, ఆఫ్ఘనిస్తాన్‌లోని కొంత ప్రాంతానికి పరిమిత మయింది: కొంతమంది సంచార తెగలు అక్కడ నివాసం ఉండేవారు. అంటే అప్పుడు ఒక 'దేశం' అన్న భావన కాదు కదా ప్రాంతం అన్న భావనే లేదు .

సంస్కృతి పెరుగుతున్న కొద్దీ రాజకీయ పరిధులు ఏర్పడ్డాయి. మన దేశం పేరు మొదటి సారి ప్రాకృతంలో "సోల మహా జానపద" (పదహారు గొప్ప రాష్ట్రాలు) అని క్రీ.పూ 500 లో పేర్కొనబడింది. సోల అనేది ప్రాకృతపదం. ఈ పదమే హిందీ లోను ఉర్దూలోను ఉందని గుర్తించండి. ఈ మహా జానపదాలు కాంబోజ అంటే కాబుల్ నుండి తూర్పు బీహార్‌లోని అంగ వరకు, కేవలం ఉత్తర భారత దేశానికే పరిమితమై ఉండేవి. అప్పటికింకా భారత దేశం మనం ఈ రోజు అనుకుంటున్న రూపంలో లేదు. కొన్ని ధర్మ శాస్త్రాలలో ఆర్యా వర్తం, 'తెలివిగలవారి భూమి' అనే పదం వాడకం మొదలయింది. మనుస్మృతి ఆర్యావర్తాన్ని హిమాలయాల నుండి వింధ్యవరకు అని నిర్ధారించింది. అప్పుడు కూడా భారతదేశంలోని పెద్దభాగాన్నే గాని భారతదేశమంతటికి ఆ పదం ఉద్దేశించలేదు. మౌర్య సామ్రాజ్యం లోనే మొదటి సారిగా మొత్తం భారతదేశం ఒక దేశంగా గుర్తించబడింది. చరిత్ర విద్యార్ధులు మౌర్య సామ్రాజ్య చక్రవర్తి అశోకుడు తన శాసనాలలో, కాంద హార్ అంటే ఉత్తరం లోని కాబుల్ నుండి కర్నాటక ఆంధ్ర ప్రదేశ్ వరకు విస్తరించి ఉండేదని చదివి ఉంటారు. అవన్నీ ప్రాకృతంలోను, గ్రీక్ లోను, అరబిక్ లోను ఉన్నాయి. అంటే ఇటువంటి రాజకీయ ఐక్యతతో భారత దేశం అనే భావన వచ్చింది, అశోకుడు తన చిన్న శిలాశాసనం –1, జంబూ ద్వీపం అని మొదటి సారిగా, అంటే జామ పండ్లు దొరికే భూమిగా దీనిని చెప్పుకున్నాడు. కళింగ రాజ్యాన్ని పాలించిన ఖారవేలుడు క్రీ.పూ ఒకటవ శతాబ్దంలో ఒరిస్సాలోని హాతిగుంఫాలో ప్రాకృతంలో ఒక శిలాశాసనంపై భారత అనే పదాన్ని వాడాడు. భారత్ అన్న మాట వాడినది మొదటి సారిగా అప్పుడే. ఖారవేలుడు భారత్‌అనే పదాన్ని భారత దేశం అంతటికి అన్వయించి వాడాడు.క్రమంగా భారత దేశం అనే భావనదేశం మొత్తానికీ వర్తిస్తూ అభివృద్ధి చెందింది. సాంస్కృతిక ఐక్యత పెరిగింది. బౌద్ధం, జైనం, బ్రాహ్మణత్వం దేశం అంతా వ్యాపించాయి. ప్రాకృతం మాట్లాడడం, ప్రాకృత సాహిత్యం దేశం అంతటా వాడుకలోకి వచ్చింది. ప్రాకృతందేశ భాష అయింది ఆ విధంగాపై విషయాలు ప్రజల దృష్టిలో మనలను ఒకటి చేసింది.

విదేశీయులు సాంస్కృతికంగా మనం వేరే దేశస్తులమని గుర్తించారు. దేశస్తులకన్నా విదేశీయులు, ఉదాహరణకి భారతీయులకు పెర్షియన్లకు ఉన్న బేధాన్ని గుర్తిస్తారు. ఎందుకంటే పంజాబ్‌కి వెళ్ళినా దక్షిణానికి వెళ్లినా ప్రాకృతం సాహిత్య భాష, సంస్కృతం మత భాష. అందువలన ఇరానియన్లు మొదటిగా మనకు 'హిందూ' అనే పేరు పెట్టారు. పర్షియాలో హిందూ అంటే సింధు. అంటే సింధు నది ప్రాంతీయులు. సింధు నదికి తూర్పున ఉన్నది హిందూగా ప్రాచీన పెర్షియన్లు పిలవడం ప్రారంభించారు. అదే హిందూ నుండి ఇండియా వచ్చింది. గ్రీకులకు 'హ' పలకదు కాబట్టి వారు ఇందుగా పిలవడం మొదలుపెట్టారు. హిందూ కూడా అలాగే వచ్చింది. ఆ తరువాత హిందూస్థాన్ అనే పెర్షియన్ పేరు వచ్చింది. సంస్కృతంలో హిందూస్థాన్ అనే పదం లేదని గుర్తించండి. సంస్కృతంలో స్థానం అంటే ఒక 'ప్రత్యేక ప్రదేశం'. పర్షియాలో స్థానం అంటే భూభాగ ఎల్లలు. అందుకే క్సేఇస్థాన్, గుర్జిస్థాన్, హిందూ స్థాన్ వగైరాలు ఉన్నాయి . హిందూస్థాన్ అనే పేరు సాసానిద్ శిలా ఫలకంలో క్రీ.శ. నాలుగవ శతాబ్దంలో ఉంది.

అందువలన, హిందూపదం భారత దేశంలో పుట్టినది కాదు. హిందుత్వ గురించి మాట్లాడేవారు, ప్రతి విదేశీ విషయాన్నీ తిరస్కరించేవారు వారి పేరు' 'హిందూ'నే ఇరాన్‌లో పుట్టిందని మరిచిపోకూడదు. సంస్కృతంలో అది పద్నాల్గవ శతాబ్దం ముందు కనిపిం చదు. మొదటి సారిగా విజయనగర సామ్రాజ్యంలో విజయనగర చక్రవర్తులు తమను తాము హిందూరాయ సురత్రాన, ' హిందూ రేస్ పై సుల్తానులు' అని ప్రకటించుకున్నారు. వారి కింది వారిని హిందూ రేస్ గాను, వారిని వారు సుల్తానులుగాను చెప్పుకున్నారు. మనదేశం

పేరుకు తగ్గట్టుగానే వైవిధ్య భరిత మయినది. పైన చెప్పినట్టే హిందూ అన్న పదం ప్రాచీన ఇరానియన్‌ల నుండి వచ్చినది. ఆ తరువాత ఇరానీయన్లు అరబ్బు ముస్లింలు వాడగా సంస్కృతంలోకి 14 వ శతాబ్దంలో చేరింది. ఇదంతా నేను చెప్పడానికి కారణం ఫెర్రీ ఆండర్సన్ తన 'ది ఇండియన్ ఐడియాలజీ' అనే పుస్తకంలో భారత దేశానికీ ఈ పేరు ఆధునిక యూరోపియన్లు పెట్టారని చెప్పడం తప్పుతోవ పట్టించే ప్రకటన అని తెలియచెప్పేందుకే. తప్పుదోవ పట్టించేదని ఎందుకంటున్నానంటే దీనిలో ఒక ఆసక్తి కరమయిన మరో అంశం ఉంది. క్రీస్తు పూర్వం కూడా ప్రాచీన కాలంలో భారత దేశం అనే భావన ఉండిన మాట వాస్తవమే. అయితే భారత దేశాన్ని ప్రేమించడం అనే భావన ఎప్పుడు ఏర్పడ్డది, అదే 'దేశభక్తి? ప్రాచీన భారత దేశమంతటిలోను మొత్తం సంస్కృత పద్యాలలో ఎక్కడా ఒక్క పద్యంకూడా భారత దేశాన్ని ప్రేమించామనే పద్యం లేక పోవడం ఆశ్చర్యాన్ని కలిగిస్తుంది.

మొట్టమొదటి సారిగా భారతదేశాన్ని పొగడడం, భారత దేశాన్ని ప్రేమించడం, దేశభక్తి అమిర్ ఖుశ్రూ 1318 లో రాసిన సుదీర్ఘ గేయం 'నూహ్ సిపిహిర్'లో కనిపిస్తుంది. మనం ఈ వారసత్వాన్ని పోగొట్టుకుంటున్నామని నాకు విచారంగా ఉన్నది. భారత దేశాన్ని ఖుశ్రూ ఎలా పొగిడారు? మొదటిగా దాని వాతావర ణాన్ని, దాని సహజసిద్ధమయిన అందాలను, ఇక్కడి జంతువులను, మహిళలను వారి అందా లను, వారి విశ్వసనీయతను, ఆ తరువాత బ్రాహ్మ లను, వారి పాండిత్యాన్ని మెచ్చుకున్నారు. తరువాత సంస్క ృతాన్ని పొగిడారు. భారత్ దేశం అంటే హిందువులే కాదు ముస్లింలూ కూడా. పెర్షియన్ మాట్లాడేవారు, టర్కిష్ మాట్లాడేవారు భారత దేశం అంతాఉన్నారు. కాశ్మీర్ నుండి మాబారి, అంటే తమిళం వరకు ఉన్న అన్ని భాషలను గురించి గొప్పగా చెప్పారు. ఒక్క ఉత్తర భారతదేశం లోనే కాదు దక్షణ భారత దేశంలో కూడా ఈ భాషలన్నీ మాట్లాడే వారు. అవన్నీ గ్రంధస్తం చేయబడ్డాయి. వాటిని ఆయన హిందవి అన్నారు. వీటితో పాటు సంస్కృతం కూడా ఉందని అది శాస్త్ర, పాండిత్య భాష అని రాసారు. ఖురాన్ గనక అరబిక్‌లో లేకపోయి నట్లయితే అయన అరబిక్ బదులుగా సంస్క ృ తాన్ని ఇష్టపడేవారు. భారతదేశం ప్రపంచానికి ఎన్నోఇచ్చిందని పంచతంత్ర కథలు, చెస్ ఆట, దశాంశ సంఖ్యలు, ప్రపంచ వ్యాప్తంగా ఆరబ్ అంకెలుగా గుర్తించబడినవి భారత దేశానివని రాసారు. అయన పై మూడు విషయాలనూ సరిగ్గానే చెప్పారు. ఆర్యభట్టు సిద్ధాంత పరంగా నాల్గవ శతాబ్దంలో దశాంశ సంఖ్యామానాన్ని ఉపయోగించడాన్ని ప్రతిపా దించారు. మరెంతో మంది చరిత్రకారులు, రచయితలు, కవులు భారత దేశాన్ని పొగిడారు . కానీ ఇంత వివరంగా కాదు. ఇంత ఆరా ధనతో కాదు. ఇంత అద్భుతమయిన భాషలో కాదు. 1350లో కవి ఇసామి భారత దేశాన్ని పొగుడుతూ ఒక పద్యం అంకితమిచ్చారు. అందు లో "అందమయిన ఈ పూదోటకే అసూయ పుట్టే స్వర్గ ధామం హిందూస్తాన్ అనే అద్భుత మయిన ఈ భారత దేశం' అని రాసారు. అలాం టి దేశభక్తి గీతాలెన్నోరాయడం ప్రారంభమైంది.

ఇంకా వివరాలలోకి నేను వెళ్ళను. ఎందుకంటే అవన్నీ పెర్షియన్‌లో ఉన్నాయి. ఇప్పుడు భారతదేశంలో పెర్షియన్ ఒక మృత బాష. మొగలుల కాలంలో దేశభక్తి మరింత గట్టిగా నొక్కిచెప్పబడింది. ముఖ్యంగా అక్బర్, అబుల్ ఫజల్ కాలంలో. వారు భారత దేశంలో అనేక మతాలవారు ఉన్నారు కాబట్టి ఇదొక ప్రత్యేక దేశం. ఇక్కడ మత సహనం అత్యంత ప్రధానం– సుల్హ్–ఇ –కూల్, అంటే ఒకే గొడుకు కింద ఉండడం, అంటే సంపూర్ణ శాంతి అని వారనేవారు. రాజు దేవునిలాగా అందరిని వివక్షత లేకుండా సమానంగా చూడాలని వాదించేవారు. ఇలా అన్న వారు ఒక్క అక్బర్, అబుల్ ఫజల్ మాత్రమే కాదు. ఔరంగజేబు కూడా. (యువ రాజుగా ఉన్నప్పుడు –1658) రాజపుత్రుల మద్దత్తు గెలవడానికి ఇలానే భావించారు. దేవుడు వాన కురిపించేటప్పుడో, వెలుగును ఇచ్చేటప్పుడో హిందువుకు ముస్లింకు తేడా చూపడుకదా అని అనేవారు. దేవుడు తేడా చూపనప్పుడు రాజు ఎలాచూపుతాడు అని ప్రశ్నించేవారు. అందువలన భారత దేశం ఒక లౌకిక రాజ్యంగా లేదు గాని ఒక సహన శీల రాజ్యంగా ఉండేది. ఇది భారత దేశ పరిస్థితులకి అనువుగా ఉండేది. అలాగే జహంగీర్ తురన్‌లో సున్నీలను, ఇరాన్‌లో షియాలనే సహిస్తారు గానీ భారత దేశంలో అన్ని మతాలవారు సహనంతో ఉంటారు అనేవారు. అందువలన మొగలుల అనుభవంలో ఒక కొత్త రాజకీయ పురోగమనం సాధించడం జరిగింది. 'ది ఇన్‌ఫ్లూయెన్స్ అఫ్ ఇస్లాం ఆన్ ఇండియన్ కల్చర్' అనే పుస్తకంలో డాక్టర్ తారాచంద్ ఢిల్లీ సుల్తానేట్, మొగల్ సామ్రాజ్యం భారత దేశంలోని అన్ని భాగాలను కలిపి ఒక పెద్ద "జాతీయ సంఘటన"ను తయారు చేసిందని అభిప్రాయం పడ్డారు.

ఈనాటి భారతదేశం రాజకీయ మూలాలు 1857 సిపాయిల తిరుగుబాటులో బలంగా ఉన్నాయి. 1857 సిపాయిల తిరుగుబాటు బెంగాల్ సైన్యంతో ప్రారంభమైం దని మీకు తెలిసే ఉంటుంది. 1. 30 లక్షల్లో ఒక లక్ష మంది సిపాయిలు, ఆనాడు ప్రపంచం లోనే అదే అతి పెద్ద సైన్యం, తిరుగుబాటు చేసారు. అందులో అత్యధికులు బ్రాహ్మణులే. వా రేమన్నారు? "మనం ఢిల్లీ కి వెళ్లి బహదూష జాఫర్‌ను చక్రవర్తిగా చేద్దాం" అని. ఉర్దూ తెలిసిన వారు ఆనాటి ఢిల్లీ ఉర్దూ ఆఖ్బార్ చదవండి. అప్పటి తిరుగుబాటుదారుల పెద్ద పత్రిక అది . అయిదు నెలలు వారి పెద్ద ప్రచార సాధనం అదే. దాని ద్వారానే వారు ఒకరితో ఒకరు సంప్రదించుకునే వారు. దానిలో వారు మాట్లాడుకున్నది హిందూస్తాన్ గురించే. అందులో వారు సా'ది, అయిజ–ఏ – యాక్– ఢీగారాండ్ లో,' వారందరు మానవ అవయవాల భాగాలు, ఒకదానికి దెబ్బతగిలితే మిగిలిన వాటికి నొప్పి ఫుడుతుంది' అని ఉటంకించే వారు. అందువలననే హిందువులు ముస్లింలు కలిసి తిరగబడాలని తిరుగుబాటు దార్లు పిలుపు నిచ్చారు. ఇంగ్లీష్ వారికి వ్యతిరేకంగా హిందూ ముస్లిం లు కలవకకూడదని వహాబీలు అన్నం దుకు, వహాబీలకు వ్యతిరేకంగా ఢిల్లీలోని ఉ ర్దూ ఆఖ్బార్ ఒక బహిరంగ ప్రకటన ఇచ్చింది. నిజానికి వహాబీలు 1857 తిరుగుబాటుకు మద్దతునివ్వలేదు! వారు ఈద్–యూజ్ – జుహా లోని జామా మసీదును ఆక్రమించి ఆవును

**"ఇక్కడ మత సహనం అత్యంత ప్రధానం- సుల్హ్-ఇ -కూల్, అంటే ఒకే గొడుకు కింద ఉండడం, అంటే సంపూర్ణ శాంతి అని వారనేవారు. రాజు దేవునిలాగా అందరిని వివక్షత లేకుండా సమానంగా చూడాలని వాదించేవారు. ఇలా అన్న వారు ఒక్క అక్బర్, అబుల్ ఫజల్ మాత్రమే కాదు."**

**“దాదాభాయ్ నౌరోజీ తన పుస్తకం, పావర్టీ అండ్ అన్ బ్రిటిష్ రూల్ ఇన్ ఇండియాలో 1874 నుండి 1901 మధ్య బ్రిటిష్ వారు భారత దేశాన్ని ఎలా దోచుకున్నారో వివరించారు. బ్రిటిష్ వారు పన్నుల దోపిడీ, స్వేచ్ఛా వ్యాపారం అంటూ మన పరిశ్రమలను మూసివేయడం ద్వారా భారత దేశాన్ని ఎలా పేద దేశంగా మారుస్తూన్నారో వివరించారు.”**

చంపమని డిమాండ్ చేసారు. బాక్ట్ ఖాన్, అప్పటి తిరుగుబాటుదారుల నాయకుడు వారిని తరిమివేసి వారు గనక వారి డిమాండ్ పై పట్టుపడితే వారిని అణచివేస్తానని హెచ్చరించాడు. దీని వలన మనం అర్థం చేసుకోవలసినది ఏమిటంటే తిరుగుబాటు చేసిన వారందరు భారతదేశం కోసం నిలబడ్డారు.

జైలులో, సిపాయి తిరుగుబాటులో ప్రాణాలను అర్పించిన వారి జ్ఞాపకార్థం బహదూర్ షా జాఫర్ రాసిన ఒక గేయాన్ని నేను మీకు ఉటంకిస్తాను. “ఓ జాఫర్ , భారతదేశం ఉన్నంత కాలం, ఈ రాలిపోయిన పువ్వు వెలుగులను విరజిమ్ముతూనే ఉంటుంది.” అంటే 1857 నాటికే భారత దేశం ఒక రాజకీయ స్వతంత్ర దేశం అనే భావన ఏర్పడింది. అంత మాత్రమే సరిపోతుందా? 1857 తిరుగుబాటు విఫలమవడానికి కారణం ఆనాడు అది దేశంలో అత్యధిక భాగంలో తన ప్రభావం చూపక పోవడమే. బెంగాల్ సైన్యం తిరగబడింది. కానీ బొంబాయి మద్రాస్ సైన్యం తిరగబడలేదు. 1858 లో తిరుగుబాటు దారులు మహారాణి ప్రకటనకు బదులుగా దేశ ప్రజలందరి తరపున మాట్లాడుతూ బ్రిటిష్ వారు భారతీయ రాజులపట్ల వ్యవహరించిన తీరు, మైసూర్ టిప్పు సుల్తాన్ మొదలుకొని పంజాబ్ దిలీప్ సింగ్ వరకు, ప్రజలకు గుర్తు చేసింది. తిరుగుబాటుదార్లు దేశస్తులందరి తరపున ఉన్నప్పటికీ భారత దేశాన్ని ఒక ‘దేశం’ నుండి ఒక ‘జాతి’గా మారేందుకు నిజానికి మరేదో కావలసి ఉండింది. ఇందుకు రెండు మార్పులు అవసరమని నేను అనుకుం టున్నాను. మొదటిది స్వతంత్ర భారత దేశం స్వాతంత్ర్యానంతరం విభిన్నంగా ఉంటుందన్న గుర్తింపు. ఇది బ్రిటిష్ పాలన కన్నా మెరుగుగా ఉంటుందన్న నమ్మకం. రాజా రామ్ మోహన్ రాయ్ గాని , సైయద్ అహ్మద్ ఖాన్ గాని బ్రిటిష్ పరిపాలనను సమర్థించారంటే అందుకు కారణం భారత దేశానికి బ్రిటిష్ పరిపాలనే ఉత్తమమని నమ్మడం. ఇక్కడే దాదాభాయ్ నౌరోజి, రమేష్ చంద్రదత్, జస్టిస్ రానాడే వంటి వారు ప్రముఖమయిన పాత్ర పోషించారు. వారు బ్రిటిష్ భారతదేశాన్ని ఎలా దోచుకుంటున్నదో వివరించారు. దాదాభాయ్ నౌరోజీ తన పుస్తకం, పావర్టీ అండ్ అన్ బ్రిటిష్ రూల్ ఇన్ ఇండియాలో 1874 నుండి 1901 మధ్య బ్రిటిష్ వారు భారత దేశాన్ని ఎలా దోచుకున్నారో వివరించారు. బ్రిటిష్ వారు పన్నుల దోపిడీ, స్వేచ్ఛా వ్యాపారం అంటూ మన పరిశ్రమలను మూసివేయడం ద్వారా భారత దేశాన్ని ఎలా పేద దేశంగా మారుస్తూన్నారో వివరించారు. దాదాభాయ్ తన మతమయిన పార్సీవారికి పరిమిత మవలేదు. హిందూ, ముస్లిం, బెంగాలీ, పంజాబీ అందరు భారతీయుల తరపున మాట్లాడారు. రమేష్ దత్ లాంటి రచయితలూ అంతే. వారిలో కించిత్ కూడా మతతత్వ ఛాయలు లేవు. వారు మాట్లాడింది భారతీయుల తరపున. వారు పేదవారి తరపున, రైతుల తరపున, నిరుద్యోగుల తరపున, నేతగాళ్ల తరపున, మాట్లాడారు. అయితే వారు ఇంగ్లీష్ భాషనే వాడుతున్నందువలన విషయం పరిమితమయిన ప్రజలలోకి వెళ్ళింది. అందువలన ఎక్కువమంది ప్రజలలోకి తీసుకుని వెళ్లేందుకే సామజిక ఉద్యమాలను చేపట్టారు. రామ్మోహన్ రాయ్ బహుభాషా కోవిదుడు. అయనకు పెర్షియన్, అరబ్బి, సంస్కృతం, ఇంగ్లీష్, ఫ్రెంచ్, హీబ్రు వచ్చినందువలన ఆయా భాషలలో తన గళం వినిపించారు. తన మొదటి పుస్తకం పెర్షియన్ (తాహతు ‘ల మూవా హిద్దిన్) లో రచించారు. 1828లోనే అయన ‘భారతీయులు దేశభక్తులుగా ఉండలేరు ఎందుకంటే వారు వివిధ కులాలుగా విభజించబడి ఉన్నారు’ అన్నారు. కులాల వైరాలు కొనసాగుతుంటే దేశభక్తి ఎలా పుడుతుంది? అందువలన సామాజిక ఉద్యమాలు, కేశవ్ చంద్ర సేన్ ప్రారంభిచిన లాంటివి ముఖ్యమని చెప్పారు. ఈ రోజు ఆయనను అందరూ దాదాపు మరిచిపోయారు. కానీ 18 - 20 సంవత్సరాల యువకుడు కులనిర్మూలన జరగాలని, కులాంతర వివాహాలు జరగాలని, మహిళలకు మగవారితో సమానంగా హక్కులు ఉండాలని, ఆధునిక విద్య మహిళలకు అందుబాటులో ఉండాలని రోజులలో ఆలోచించడం ఎంత గొప్ప విషయం. ఆయన గొడ్డు మాంసాన్ని కూడా తినే కొందరు సభ్యులతో కూడిన బ్రహ్మ సమాజాన్ని స్థాపించడం భారతీయలలో మితవాదాన్ని వ్యతిరేకించేవారు ఉన్నారన్న వాస్తవాన్ని మనకు తెలియచేస్తుంది.

అయితే ఇదొక చిన్న విషయమే. అసలైన విషయం ఏమిటంటే అయన సామాజిక సంస్కరణలు సాధ్యమేనని రుజువు చేశారు. ప్రతిచోటా ఈ డిమాండ్లు చేయడం మొదల యింది - అంటరానితనం నిర్మూలన, మహిళ లకు సమాన హక్కులు, ఆధునిక విద్య. 1870లోకేశవ్ చంద్ర సేన్ ద్వారా ఈ సామజిక సంస్కరణలు పెరుగుతుండడంతో కుల విభజన తగ్గుముఖం పట్టడం, మతతత్వం వెనకపట్టు పట్టడం వలన భారత దేశం స్వతంత్రం పొందుతుందని భావించారు. జాతీయోద్య మంలో పాల్గొన్న మొదటి తరం వారుగాని, దేశం కోసం ప్రాణాలను అర్పించిన త్యాగధనులలో ఈ మితవాద భావనల జాడ కుడా లేదు.

వివరాలలోకి నేను లోతుగా వెళ్ళను. కేవలం గదర్ ఉద్యమాన్ని మాత్రమే ప్రస్తావిస్తాను. ఎందుకంటే మహారాష్ట్రలో హింస తరువాత, బెంగాల్‌లో సైనికుల తిరుగుబాటు తరువాత గదర్ ఉద్యమ కారులే అత్యధిక సంఖ్యలో స్వాతంత్రం కోసం తమ ప్రాణాలను పణంగా పెట్టారు. గదర్ ఉద్యమం పంజాబ్‌లో ముఖ్యంగా కెనడాలోని, అమెరికాలోని పంజాబీలలో 1913-1915 మధ్య ప్రారంభమయింది. హిందువులు, ముస్లింలు, సిక్కులు ఇందులో పాల్గొన్నా ఈ ఉద్యమంలో ఎక్కువమంది సిక్కులే ఉన్నారు. అయితే అతి పెద్ద తిరుగుబాటు గదర్ ప్రాభవంతో సింగపూర్‌లోని ముస్లింల 5 వ సైనిక రెజిమెంట్ చేసినదే. సింగపూర్‌లో ఈ ఉద్యమంలో పాల్గొన్న వారిలో 45 మందిని ప్రభుత్వం ప్రజలందరి ముందు బహిరంగంగా కాల్చి చంపి తిరుగుబాటును అణచి వేసింది. కానీ మరణాన్ని ధైర్యంగా ఎదుర్కొన్న వారి తీరు... బహిరంగంగా ఉరి తీసిన ప్రచార ప్రయోజనం బిటిష్ ప్రభుత్వానికి దక్కనీయకుండా చేసింది. 1857 తరువాత ఇదే అతిపెద్ద తిరుగుబాటు. 1914-15 లలో పంజాబ్ లో హిందువులు ముస్లింలు సిక్కులు కలిసి 50 మందికిపైనే ఉరితీయ బడ్డారు. గదర్ వీరులు నమోదు చేసిన అనుభవాలను చదువుతుంటే హృదయం ద్రవిస్తుంది. ప్రజలలో అతి కొద్ది

మందే వారికి మద్దతు ఇచ్చేవారు. వారు ఆశ్రయం తీసుకున్న ప్రజలే వారి ఉనికిని పోలీసులకు తెలియ చెప్పేవారు. వారు ఏరకం గాను గుర్తింపబడ కుండానే మృతువు ఒడిలోకి జారుకోవలసి వచ్చేది. ఎందుకంటే భారత దేశం లో స్వతంత్ర ఉద్యమం ఇంకా శైశవ దశలోనే ఉంది. భారత్ దేశం ఒక దేశం అన్న అభి ప్రాయం కేవలం కొద్దిమందికే ఉంది.

మహాత్మాగాంధీ ప్రజాసమూహాన్ని జాతీయ ఉద్యమంలోకి తెచ్చిన ఏకైక వ్యక్తి అని ఏ విధమయిన సంశయాలు లేకుండా ఇక్కడే మనం నిర్ద్వంధంగా అంగీకరించాలి. భారత దేశాన్ని ఒక దేశంగా తీర్చిదిద్దిన వ్యక్తి. 1913కు ముందు దక్షిణాఫ్రికాలో అవమానం పొందినందుకు జైలుకు వెళ్లేందుకు దేశంలో 200మంది, మహిళలు పురుషులు సిద్ధపడిన సందర్భం మొత్తం భారత చరిత్రలో అంతకుముందు ఉందా? దక్షిణ ఆఫ్రికాలోని 2000 మంది భారత గని కార్మికులు ట్రాన్సవాల్‌లో ప్రదర్శన నిర్వహించారు. భారత్‌దేశంలో ఇటువంటి ఘటన ఎప్పుడయినా జరిగిందా? దీనికి కారణం ఎవరు? ఎం.కే. గాంధీ. దక్షిణ ఆఫ్రికాలో ఆందోళన వలన 1915 లో భారత్ దేశానికి వచ్చారు. 1917లో బీహార్‌లోని చంపారన్ రైతుల సత్యాగ్రహం చేసారు. మొదటిసారిగా భారత రైతులు ఒక రాజకీయ ఆందోళనలో పాల్గొన్నారు. గాంధీ 'రైతులను చూస్తే నాకు దేవుడిని చూసినట్టు అనిపించిందన్నారు'. జాతీయోద్యమం బలపడాలంటే అందులో రైతులు పేద ప్రజలు పాల్గొనాలని గాంధీజీ గ్రహించారు. అందువలనే 1919లో ఏప్రిల్ సత్యాగ్రహం, ఆ తరువాత ఖిలాఫత్, 1920లో సహాయనిరారణ ఉద్యమం చేసారు. గాంధీకి ముందు సామాన్యుడు ఎక్కడా గుర్తింపులో లేడు. గాంధీ అతనిని చరిత్రలోకి ఎక్కించాడు. సామాన్య ప్రజలందరూ ఉద్యమాలలో ఎక్కువగా పాల్గొంటున్నకొద్దీ భారత దేశం ఒక 'జాతి'గా అవతరించింది. అత్యధిక ప్రజలు స్వతంత్రం కావాలని, తమను తామే పరిపా లించులోవాలని అనుకోనిదే దేశం లేదు. సామాన్య ప్రజలు ఎందుకు ఉద్యమంలో పాల్గొంటారు. ఇక్కడే నెహ్రూ పాత్ర ఉంది. 1920లో అయన పేద ప్రజలకు కావలిసినవి స్పష్టంగా తమ లక్ష్యాలుగా ప్రకటించారు. గాంధీ, నెహ్రూ మాత్రమే జాతీయోద్యమం చేసారని నేను అనడం లేదు కానీ వారిద్దరూ ఎంతో ముఖ్యమయిన పాత్ర పోషించారని చెప్పదలచుకున్నాను.

గాంధీజీ సామాన్యుడికి ఏమివ్వ దలుచుకున్నారు? ఇదితెలుసుకోవాలంటే మనం

"గాంధీకి ముందు సామాన్యుడు ఎక్కడా గుర్తింపులో లేడు. గాంధీ అతనిని చరిత్రలోకి ఎక్కించాడు. సామాన్య ప్రజలందరూ ఉద్యమాలలో ఎక్కువగా పాల్గొంటున్నకొద్దీ భారత దేశం ఒక 'జాతి'గా అవతరించింది. అత్యధిక ప్రజలు స్వతంత్రం కావాలని, తమను తామే పరిపాలించుకోవాలని అనుకోనిదే దేశం లేదు. సామాన్య ప్రజలు ఎందుకు ఉద్యమంలో పాల్గొంటారు. ఇక్కడే నెహ్రూ పాత్ర ఉంది."



బ్రిటీష్ వ్యతిరేక పోరాటంలో అన్ని మతాలు, కులాల ప్రజలు ఐక్యంగా పాల్గొన్నారు

గాంధీగారి పుస్తకం హింద్ స్వరాజ్‌లో (1909) చూడాలి. గాంధీ 1909 భారత కౌన్సిల్‌ను, ముస్లింలకు కొన్ని రాయితీలు ఇవ్వడాన్ని సమర్ధించడంపట్ల ముస్లింలు కృతజ్ఞతతో ఉండాలి. మన అన్నదమ్ములకు మేలు జరిగితే మనం సంతోషించాలి గాని బాధపడడం ఎందుకని అన్నారు. భారత దేశ గతం అంటే అది హిందువులది ముస్లింలది కూడా. భారతదేశం హిందూ రాజుల కాలంలోనూ, బాద్షాల పరిపాలనా కాలంలోనూ పండితుల మౌల్వీల సలహాలతో బ్రిటిష్ వారి పాలనా కంటే బాగుండేది. ఈ అభిప్రాయంతో నేను ఏకీభవించను. 1915లో ఆఫ్రికా నుండి వచ్చిన దగ్గరినుండి అస్పృశ్యతను వ్యతిరేకించినా ఆయన కులవిధానాన్ని గర్హించలేదు. అయితే హింద్ స్వరాజ్‌లో దీనిని విమర్శించలేదు. ఇవన్నీ వ్యక్తిగత ప్రయత్నాలకు వదిలివేయాలని, తన నిర్మాణాత్మక కార్యక్రమాల ద్వారా జరగాలి గాని ప్రభుత్వం వలన కాదని అయన అభిప్రాయం. రైతులు జమిందారుల ద్వారా, భూస్వాముల ద్వారా లాభపడాలి. వారే రైతుల ధర్మ కర్తలుగా ఉండాలి. పరిశ్రమలలో యజ మానులు కార్మికుల ధర్మకర్తలుగా ఉండి వారికీ సహాయం చేయాలి. ఈ ఆలోచనలేవీ సామాన్యులను జాతీయోద్యమంలోనికి ఆకర్షించలేవు. ఇక్కడే నెహ్రూ, వామపక్షాల పాత్రఉన్నది.

1928 నుండి కూడా నెహ్రూ స్వరాజ్యాన్ని డిమాండ్ చేసారు. స్వతంత్ర భారతదేశంలో రైతుకు భూమి, శ్రామికులకు భద్రత, మహిళలకు పురుషులతో సమానత్వం, అందరికి ఓటు హక్కుతో ప్రజాస్వామ్యం ఉండాలన్నారు. నెహ్రూ నాయకత్వంలో కాంగ్రెస్ 1931లో కరాచీ తీర్మానాలలో ప్రవేశపెట్టిన ఈ డిమాండ్లలో రాజ్యం, మతం యెడల తటస్తంగా ఉండాలని, మహిళలకు పురుషులతో సమానహక్కులు ఉండాలని, రైతులకు భూమి, అప్పులనుండి నుండి విముక్తి ఉండాలని, రాజ్యం అధీనంలో మౌలిక పరిశ్రమలు ఉండాలని, వడ్డీవ్యాపారుల చెరనుండి సామాన్యులను బయట పడేయాలని వగైరా ఎన్నో ప్రతిపాదానాలను చేసారు. ఇది మీరు ఒక సారి తప్పక చదవాల్సి ఉంది. కరాచీ తీర్మానం లేకుండా, అందులో ఈ ప్రతిపాదనలు లేకుండా ప్రజలు భారీ ఎత్తున 1930, 1940 లలో స్వాతంత్రోద్యమంలో పాల్గొనే వారని నేను అనుకోను. శాసనోల్లంఘన ఉద్యమంలో రైతులు వేలాదిగా పాల్గొని జైలుకు వెళ్లి తమ ఆస్తులు కోల్పోయారు. బ్రిటిష్ వారి కాలంలో జైలుకు వెళ్లడం అంటే ఈ రోజు జైలుకు వెళ్లినట్టు కాదని గమనించాలి. మీరు మీ ఆస్తిని పోగొట్టుకుంటారు, అంతా పోగొట్టుకుంటారు, ఉద్యోగం దొరకదు.అయినా 1930లలోని శాసనోలంఘన ఉద్యమంలో వేలాదిమంది పాల్గొన్నారు. 1920 నాటి శాసనోల్లంఘన ఉద్యమం కన్నా ఇందులో

> **❝ అండమాన్స్‌లో సావర్కర్ బ్రిటిష్ వారికి ముందెప్పుడూ బ్రిటిష్ ప్రభుత్వాన్ని వ్యతిరేకించనని క్షమాపణ ఉత్తరాన్నిచ్చి తన దేశభక్తి గతాన్నంతటిని కడిగేసుకున్నారు. ఆయనెప్పుడూ బ్రిటిష్ వారిని వ్యతిరేకించలేదు. కేవలం ముస్లింలనుమాత్రమే వ్యతిరేకించారు. రెండుదేశాల సిద్ధాంతాన్ని మొహమ్మద్ అలీ జిన్నాకు పూర్వమే ప్రతిపాదించారు.❞**

ఎక్కువమంది పేదలు పాల్గొన్నారు. అదే దీని ప్రత్యేకత. ఉద్యమం ఈ రూపు తీసుకోవడం వలన బ్రిటిష్ వారికి పరిపాలనకొనసాగించడం కష్టమైంది. కరాచీ నుండి ప్రతిరోజూ, స్వాతంత్ర్యానికి ముందు నుండి వెలువడుతున్న డాన్ అనే ముస్లిం లీగ్ పత్రికలోని ఒక అంశాన్ని మీముందుచుతాను. అందులో ఒక వ్యాసంలో దాని రచయితా మనకి పాకిస్తాన్లో ఉదయమం నిర్మించడం కష్టం. ఎందుకంటే మనకు ఒక జాతిగా వీరమరణం పొందిన నాయకుడే లేడు అని రాసారు. ఎందుకంటే అది ఎన్నడూ బ్రిటిష్ ప్రభుత్వాన్ని వ్యతిరేకించ లేదు. అదే ప్పుడూ తోటి హిందువులని వ్యతిరేకించింది. ఆనాడు అక్కడ జైలుకు వెళ్లినవారు ఎవరంటే ఖుదాయ్ కద్మట్గార్స్, పంజాబు కాంగ్రెసువారు లేదా సింధీ జాతీయులు. కానీ పాకిస్తాన్ నాయకులు కాదు. అయితే ఆ సమస్య ఒక్క పాకిస్తాన్ దే కాదు. ఈ రోజు భారత దేశాన్ని పాలిస్తున్నవారిదీ అదే సమస్య. హిందూ మహాసభ రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘంది ఒకే రకమయిన మానసిక రుగ్మత. 1925లో ఆర్ఎస్ఎస్ స్థాపించబడింది. 22 ఏళ్లు వారేంచేసారు? ఎందుకు జాతీయోద్యమంలో పాల్గొని జైలుకు వెళ్ళలేదు? అంత దేశభక్తులైతే బ్రిటిష్ వారికీ వ్యతిరేకంగా మీరు ఏమీ ఎందు కు చేయలేదు? హిందూమహాసభను కూడా ఇదేప్రశ్న అడగండి. అండమాన్స్‌లో సావర్కర్ బ్రిటిష్ వారికి ముందెప్పుడూ బ్రిటిష్ ప్రభుత్వాన్ని వ్యతిరేకించనని క్షమాపణ ఉత్తరాన్నిచ్చి తన దేశభక్తి గతాన్నంతటిని కడిగేసుకున్నారు. ఆయనెప్పుడూబ్రిటిష్ వారిని వ్యతిరేకించలేదు. కేవలం ముస్లింలను మాత్రమే వ్యతిరేకించారు. రెండుదేశాల సిదాంతాన్ని మొహమ్మద్ అలీ జిన్నాకు పూర్వమే ప్రతిపాదించారు. ఆర్ఎస్ఎస్ ఇప్పుడు ఏమి చేస్తున్నది? భగత్ సింగ్ లాంటి నాయకులను వెదుక్కుంటున్నది. తాను చనిపోయే ముందురోజు నేనెందుకు నాస్తికుడను ఐయ్యాను అని రాసిన భగత్ సింగ్‌కి, కాంగ్రెస్‌లో ఎవరి కయినా తాను మద్దతునిస్తే అది నెహ్రూకు అన్న భగత్ సింగ్‌కి ఆర్ఎస్ఎస్‌కి ఏమిటి సంబంధం? హిందూ మతతత్వం జాతీయోద్యమంను వ్యతిరేకించిన మారే ఉద్యమం కంటే హీనమయినది అని వ్రాసిన మనిషి వీరికి నాయకుడు ఎలా అయ్యాడు?

వల్లభ భాయి ఎప్పుడూ తాను గాంధీ అనుచరుడినని చెప్పుకునే వారు! మరో నాయకుడు సుభాష్ చంద్రబోస్ – ఆయనెప్పుడయినా హిందూ రాష్ట్రం గురించి మాట్లాడారా? ఆయన ఇక్బాల్ రచించిన 'సారె జహ సె అచ్ఛా హిందూస్తాన్ హమారా'ను భారత జాతీయ సైన్యం జాతీయ గీతాన్ని చేసారు. ఉర్దూని, హిందీని అజాద్ హింద్ ఫౌజ్ జాతీయ భాషను చేసారు. అజాద్ హింద్ ఫౌజ్ పేరు చూడండి! ఆయన జై హింద్ అన్నారు గాని జై హిందూ రాష్ట్ర అనలేదు. ఆర్ఎస్ఎస్ ఎప్పుడూ జైహింద్ అని గాని ఇంక్విలాబ్ జిందాబాద్ అని గాని అనదు. భగత్ సింగ్ ఎప్పుడూ వాడే నినాదమే ఇంక్విలాబ్ జిందాబాద్. 1947 కు ముందు ఎన్నో కాంగ్రెస్ సభలకు నేను హాజరయ్యాను. సభలు ఎప్పుడూ ఇంక్విలాబ్ జిందాబాద్ అనే నినాదంతో భగత్ సింగ్‌కి నివాళలర్పిస్తూ ప్రారంభం అయ్యేవి. అందువలన కాంగ్రెస్ భగత్సింగ్‌ను మరిచిపోయిందనో సుభాష్ చంద్రబోస్ ఆర్ఎస్ఎస్‌ను పొగిడారనో పత్రికల వాళ్ళ అనడం సుద్ద తప్పు. సుభాష్ చంద్రబోస్ ఆత్మ కథలను నిష్కపటంగా వ్రాసిన వారెవ్వరూ ఆయనకి ఆర్ఎస్ఎస్‌తో సంబంధాలు ఉన్నాయనలేదు. ఆర్ఎస్ఎస్ నాయకుడు శ్యాంప్రసాద్ ముఖర్జీ గాని దీన్ దయాల్ ఉపాధ్యాయ గాని బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా ఏమి చేయలేదు. అటువంటప్పుడు దీన్ దయాల్ ఉపాధ్యాయ చిత్రాన్ని నెహ్రూ మ్యూజియంలో ఎందుకు పెడుతున్నట్టు? జాతీయోద్యమంలో ఆయనేం చేసారు? జాతీయోద్యమ సమయంలో ఆయనెక్కడ ఉన్నారు? ఎక్కడా లేరు. శ్యాంప్రసాద్ ముఖర్జీ ముస్లిం లీగ్ తోపాటు క్విట్ ఇండియా ఉద్యమ కాలంలో బెంగాల్‌లో మంత్రిగా ఉన్నారు (1942). ఆయన మంత్రిగానే కొనసాగారు. ఆయనెప్పుడూ బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా ఒక్క మాట కూడా అన లేదు. కేవలం ముస్లింలకు వ్యతిరేకంగానే మాట్లాడారు.

అందువలన హిందుత్వ శక్తులకు జాతీయోద్యమంలో ఒక్క నాయకుడూ లేడు. వారి సిదాంతాలు నమ్మకాలూ జాతీయోద్యమానికి వ్యతిరేకం. జాతీయోద్యమకాలంలో ఎవరయినా "హిందీ, హిందూ, హిందూస్తాన్" అని అన్నారా? ఎవ్వరూ అనలేదు. ఒక్క హిందూ మహాసభే జాతీయోద్యమ కాలంలో హిందూ రాజ్ అమర్ రహే అనే నినాదాన్నిచ్చింది. ఆర్ఎస్ఎస్ తప్ప వేరేవారు ఎవరూ ఆ మాట అనలేదు. అంటే అప్పుడు బ్రిటిష్ పరిపాలనకు వ్యతిరేకంగా ఒక్క మాటకూడా అనని వారు ఇప్పుడు బ్రిటిష్ పరిపాలనను వ్యతిరేకించినట్టు చెప్పుకుంటున్నారు. నిజానికి వారు హిందువులను ముస్లింలను జాతీయోద్యమ కాలంలో విడదీసే ప్రయత్నం ద్వారా వారు జాతీయో ద్యమాన్ని విచ్ఛిన్నం చేసే ప్రయత్నం చేశారు. నీరు గార్చే ప్రయత్నం చేశారు. ఎప్పుడూ మతతత్వాన్ని ముందుకు తెచ్చారు.

ఆర్ఎస్ఎస్ మారలేదు. వారు అలాగే ఉన్నారు. అఖ్లాఖ్ (గొడ్డు మాంసం ఉన్నదని హిందూత్వ వాదులచేత హత్యచేయబడిన వ్యక్తి) గురించి ప్రధాన మంత్రి ఒక్క ప్రకటన కూడా ఎందుకు చేయలేదని చాలామంది అంటున్నారు. వారి విధానమే అటువంటిది అయినప్పుడు ఒక ఊహాత్మక ప్రకటన వాళ్లు చేసి ఏమి పయోజనం అని నాకు అనిపిస్తుంది. దాద్రి గురించి అయన మౌనంగా ఉండడమే మంచిది కదా!

ఇప్పుడిక రెండు విషయాల గురించి చర్చిద్దాం. ఒకటి లౌకిక భారత దేశం కోసం పోరాటం. రెండు సంపన్న భారత్ దేశం కోసం పోరాటం. భారత ప్రజలకు సంబంధించినంత వరకు ఇవి రెండు విషయాలు. 1947లో అలీఘర్ ముస్లిం విశ్వవిద్యాలయంలో ఏమి జరిగిందో మీకు వివరిస్తాను. అబ్దుల్ కలాం ఆజాద్ అక్కడినుండి వెళుతున్నప్పుడు మేము అతనిని అవమానించాము. అప్పుడు మాపరిస్థితి ఏమిటి? నెహ్రూ కుమాన్ రెజిమెంట్ ను అలీగఢ్ ముస్లిం విశ్వవిద్యాలయాన్ని రక్షించేందుకు పంపించారు. ఇప్పుడు హర్యానాగా పిలవబడుతున్న ప్రాంతం అంతా మండిపోవడం మొదలయింది. అంతటిని ఏ రెజిమెంట్ కాపాడగలదు. తప్పుల్‌లో ముస్లిమ్స్ ఊచకోత కోయబడ్డారు. ఎక్కడెక్కడి నుంచో ముస్లింల శవాలు మృత దేహాలను భద్రపరిచే స్థలానికి చేరుకుంటు

న్నాయి. విశ్వవిద్యాలయం అగ్ని కీలలలో ఉంటే దానిని రక్షించేందుకు కుమాన్ రెజిమెంట్ సర్వ ప్రయత్నాలు చేస్తున్నది. విశ్వవిద్యాలయంలో చెలరేగిన మంటలు రాత్రిపూట దూరం నుండి కనిపించేవి. ఎప్పుడయినా దుండగులు మీద పడవచ్చు. ఒకే ఒక్కడు ఆ సమయంలో విశ్వవిద్యాలయాన్ని కాపాడేందుకు, ఉత్తరప్రదేశ్‌లోని ముస్లింలను కాపాడేందుకుముందుకొచ్చాడు. అతనే మహాత్మాగాంధీ. జామ మస్జీద్‌లోని ముస్లిం వలస శిబిరాలకు వెళితే అక్కడ అయన అవమానించి బడ్డారు. హిందువుల వలస శిబిరాలలోను ఆయనకు అవమానాలే ఎదురయ్యాయి. పానిపట్‌కి వెళ్లి అక్కడా ముస్లింలను ఆదుకునే ప్రయత్నం చేసారు. 1948 జనవరి 13వ తేదీ నిరాహార దీక్షకు కూచున్నారు. అయన డిమాండ్లు ఏమిటి? ముస్లింలను రక్షించాలి. ముస్లిం వ్యతిరేక మూకకు నాయకత్వం వహిస్తున్న వారు ఇంకెప్పుడు అలా చేయమని సంతకం చేయాలి. ఆ పట్టికలో హిందూ మహాసభ, ఆర్ఎస్ఎస్ కు సంబంధించిన వారి పేర్లున్నాయి. పాకిస్తాన్ నుండి వలస వచ్చిన వారి కోసం ముస్లింలను పాకిస్తాన్‌కి వెళ్ళమని అడగకుండా ముస్లింలను వారి ఇళ్లకు వెళ్లనివ్వాలి. ఇదే ఆయన మొదటి డిమాండ్. ఆనాటి పరిస్థితులలో ఇదెంత పెద్ద డిమాండో మీరు అర్థం చేసుకోవచ్చు. రెండో డిమాండ్ రూ. 55 కోట్లు. ఆనాడది పెద్దమొత్తమే, పాకిస్తాన్కి చెల్లించాలని. ఎందుకంటే పాకిస్తాన్ అధికారులకు నెల జీతాలు చెల్లించబడలేదు. భారత దేశం ఇస్తానని ఒప్పుకున్న మొత్తాన్ని ఇవ్వలేదు. ఒక వ్యక్తి తన దేశ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఇంకోదేశం కోసం నిలబడడం మీరెప్పుడయినా ఊహించగలరా? అలా ప్రశ్నించిన వారికి ఆయన ఇచ్చిన సమాధానం నేనెంత హిందువునో అంతే ముస్లింని కూడా అని. నేను రెండు దేశాలకు చెందిన వాడిని అని. గాంధీ జనవరి 13, 1948 లో నిరాహారదీక్ష ప్రారంభించగానే, గాంధీ మురాదాబాద్ అన్న నినాదాలు మిన్ను ముట్టాయి. గాంధీజీ ప్రార్థన స్థలానికి అలాంటి ఒక ప్రదర్శన బయలు దేరింది. మూడోరోజు ఎర్రకోట ఎదురుగా పది వేల మందిని సంబోధిస్తూ ఒక బహిరంగ సభ జరిగింది. దానిలో మాట్లాడినది పటేల్ గాని రాజాజీ గాని కాదు. జవహర్ లాల్ నెహ్రూ మాట్లాడారు. ఆయనకే అంతటి జన సమూహాన్ని ఎదుర్కొనే సాహసం ఉంది. మరో రెండు రోజులలో ఢిల్లీలో లక్షలమంది అలీగఢ్ నుంచి, మీరట్ నుంచి, ముజఫర్ నగర్ నుంచి వచ్చిన రైతులు – వారిలో ఈ మధ్య జరిగిన అల్లర్లలో పాల్గొన్న

**“ అందువలన మనం అర్థం చేసుకోవలసినది ఏమిటంటే దేశాన్ని ఈ ప్రజలు నిర్మించారు. స్వర్గం నుండి ఊడి పడలేదు. స్వతంత్రం వచ్చిన తరువాత 1955-56లో హిందూ కోడ్ బిల్ ప్రవేశపెట్టబడింది. అంతకు ముందు హిందూ మహిళలకు వారసత్వ హక్కులు లేవు. ఇప్పుడవి సంక్రమించాయి. అంటే ధర్మ శాస్త్రాలను తిరుగుబాటుతో తోసివేయలేదు. ”**



అజాద్ హింద్ ఫౌజ్‌కు నాయకత్వం వహిస్తున్న సుభాష్‌చంద్రబోస్, కెప్టెన్ లక్ష్మీ సెహగల్

వారి తండ్రులు, తాతలు ఉండిఉండ వచ్చు – సఫాయి కార్మికులు, గుర్రపు బండి వాళ్ళు, పారిశ్రామిక కార్మికులున్నారు. వారే ఆర్ఎస్ఎస్, హిందూ మహాసభ నాయకులను చుట్టుముట్టి గాంధీ సంతకం పెట్టమన్న చోట పెట్టమని బలవంతం చేసారు. గాంధీ నిరాహార దీక్షను ముగించి, పాకిస్తాన్‌కి రూ. 55 కోట్లు ఇచ్చిన వెంటనే గొడవలు సద్దు మణిగాయి.

అందువలన మనం అర్థం చేసుకోవలసినది ఏమిటంటే దేశాన్ని ఈ ప్రజలు నిర్మించారు. స్వర్గం నుండి ఊడి పడలేదు. స్వతంత్రం వచ్చిన తరువాత 1955–56లో హిందూ కోడ్ బిల్ ప్రవేశపెట్టబడింది. అంతకు ముందు హిందూ మహిళలకు వారసత్వ హక్కులు లేవు. ఇప్పుడవి సంక్రమించాయి. అంటే ధర్మ శాస్త్రాలను తిరుగుబాటుతో తోసివేయలేదు. ఎన్నికల ద్వారా తోసివేయడం జరిగింది. ఎన్నికలలో కాంగ్రెస్, కమ్యూనిస్టులు సమాన హక్కులకోసం నిలబడితే జనసంఘ్, రామ రాజ్య పరిషత్‌కి చెందిన వారు ధర్మ శాస్త్రాలకు మద్దతు తెలిపాలన్నారు. ఇంకా అనుకూల సామాజిక సంప్రదా యాలయిన వరకట్నం లాంటివి కొనసాగుతున్నా 80శాతం భారతీయులు సమానులుగా గుర్తించ బడ్డారు. వీటితోపాటు వ్యవసాయ సంస్కరణలు వచ్చాయి. భారతదేశ వ్యాప్తంగా లక్షలాది రైతు లకు భూమి దక్కింది. 1960లో భూ పరిమితి చట్టాలు తేబడ్డాయి. భారత ప్రభుత్వ సంస్థలు స్థాపించబడ్డాయి.

1950, 1960లలో ఎన్ని బలహీనతలున్నప్పటికీ భారత దేశానికీ ఒక పునాది ఏర్పాటు చేయడం జరిగింది. విద్యా సంస్థలు ప్రభుత్వ సహకారంతోనే మన గలవు. అందుకు అలీగఢ్ ముస్లిం విశ్వవిద్యాలయం ఒక ఉదాహరణ. 1947లో 900 వందలమందితో ఉన్న విశ్వ విద్యాలయం ఇప్పుడు 28000 వేలకు మించిన సామర్థ్యం కలిగి ఉంది. ఇది జాతి ఇచ్చిన బహుమానం. అయితే పేదలు ఏం పొందారంటే పెద్దగా ఏమి లేదనే చెప్పాలి. ఉత్స పట్నాయక్ గారి రిపబ్లిక్ అఫ్ హంగర్ పుస్తకాన్ని చదవండి. మీరు 1989 వరకు ప్రతి మనిషి తీసుకునే క్యాలోరీలు పెరుగుతూ వస్తే, ఆఖరికి కరువు రోజుల్లో కూడా, (ఇది భారత ఆహార సంస్థ వలెనే సాధ్యపడింది ) 1991 తరువాత తగ్గడం మొదలయింది. 2003కి మళ్ళీ బ్రిటిష్ పాలనా కాలం స్థాయికి చేరింది. మోడీ అండ్ కో పెట్టుబడి దేశంలోకి వచ్చి పడుతున్నాదని చెబున్నారంటే, లేదా మంగోలియా లాంటి దేశాలకు వెళ్ళి కోట్లాది డాలర్లు ఇస్తున్నారంటే అది పెట్టుబడి దారులకు మద్దత్తు ఇస్తున్నట్టే.

ముస్లిం లీగ్‌కు లాగానే ఆర్ఎస్ఎస్‌కి ఏ రకమయిన ఆర్థిక అభివృద్ధి కార్యక్రమం లేదు.

(మిగతా 34వ పేజీలో)

# భారత్ - చైనా సరిహద్దు సమస్య



రచయిత ప్రముఖ పాత్రికేయులు

**ప్రేమ్ శంకర్ ఝా**

**(రచయిత సీనియర్ జర్నలిస్టు. ఫైనాన్షియల్ వరల్డ్ పత్రిక మేనేజింగ్ ఎడిటర్, తెహల్కా, వైర్ పత్రికల్లో కాలమిస్టు. అనేక పుస్తకాలు రాశారు. వాటిలో "ఘర్జిస్తున్న డ్రాగన్, దాక్కున్న పులి : చైనా భారత్‌లు పశ్చిమ దేశాలను అధిగమించగలవా" అన్న పుస్తకం ఒకటి.)**

ప్రధాని నరేంద్ర మోడీ భూటాన్ మీద ఒత్తిడి తగ్గించి, చైనా చేస్తున్న న్యాయపరమైన వాదనల మీద దృష్టి పెడితే చైనా–భారత్ సరిహద్దు వివాదాన్ని త్వరగానే పరిష్కరించగలుగుతారు.

చరిత్ర ఒక్కోసారి ఆశ్చర్యకరమైన ఖచ్చితత్వంతో పునరావృతం అయ్యే ప్రమాదం ఏర్పడుతుంది. 1962లో చైనా చేతిలో భారత్ ఘోరంగా ఓడిపోయిన పరిస్థితులు మరోసారి పునరావృతం గావించబడుతున్నాయి. ఎలాగొ చూడండి: హిమాలయాల్లోని వివాదాస్పద సరిహద్దులో భారత్ చైనా సైన్యాలు మరోసారి ఎదురుబదురుగా నిలబడి ఘర్షణ పడుతున్నారు. మరోసారి మన ప్రధాన మంత్రి ఒకరు ఉత్తరాదిన డ్రాగన్‌కు వ్యతిరేకంగా ఒకదాని తరువాత ఒకటిగా కవ్వింపు చర్యలకు పాల్పడుతున్నారు. అది అగ్ని జ్వాలలు కక్కి, మన మీద ఏదో ఒక సమయంలో నిప్పుల వర్షం కురిపిస్తే చూడాలని ఉబలాటపడుతున్నారు.

మనం మరోసారి యుద్ధానికి తయారుగా లేని సైన్యంతో సతమతమవుతున్నాం. కానీ ఇద్దరు సీనియర్లను పక్కన బెట్టి రాజకీయ కారణాలతో ప్రమోట్ చేయబడిన సైన్యాధిపతి మాత్రం మన సైన్యం సామర్థ్యాన్ని ఆకాశానికెత్తుతున్నారు. ఇద్దరు సీనియర్ సైన్యాధికారులను పక్కన బెట్టడానికి మన ప్రధాని చెప్పిన కారణం వారిద్దరూ సైన్యం క్రమశిక్షణను ఉల్లంఘించి తను చెప్పినట్లు వినరు. గత యుద్ధం ధోలా పోస్ట్ ట్రైజంక్షన్ వద్ద జరిగితే ఇప్పుడు మనం సిక్కిం, భూటాన్, చైనా ట్రైజెంక్షన్ వద్ద ఎదురు బదురు నిలబడ్డాం.

**పథకంతో కూడిన యుద్ధం మళ్లీ జరగబోతోందా?**

జవహర్‌లాల్ నెహ్రూ స్థానంలో నరేంద్ర మోడీ ఉన్నారు. ధోలా పోస్ట్ స్థానంలో ఇప్పుడు దోక్లాంగ్ ఉంది. బిఎం కౌల్ స్థానంలో ఇప్పుడు బిపిన్ రావత్ ఉన్నారు. జనరల్ తిమ్మయ్య స్థానంలో జనరల్ ప్రవీణ్ భక్షి, ఖింజమానె స్థానంలో గిప్మోచి ఉన్నారు. పాత్రలు అవే. వేషధారులు మాత్రమే మారారు. అయితే ఇందులో చివరిలో ఒక్క విషయం మాత్రం తేడా పడింది. 1962 అక్టోబర్‌లో చైనా వారిని థగ్లా పర్వతసానువు నుండి వెనక్కు నెట్టేయమని నెహ్రూ భారత సైన్యాన్ని ఆదేశించారు. కాని ఇప్పుడు మాత్రం 'టిబెట్ ప్రవాస ప్రభుత్వ'ం అని చెప్పుకుంటున్న దాని అధ్యక్షుడు లోబ్‌సాంగ్ సాంగే లడక్‌లోని పాంగ్ గాంగ్ సరస్సు వద్ద టిబెట్ జాతీయ జెండాకు వందనం చేశాడు. ఇలా చేయమని సాంగేకు ఢిల్లీలోని మోడీ ప్రభుత్వం చెప్పిందో లేదో తెలియదు కానీ చైనాకు మాత్రం ఇది తీవ్రమైన కవ్వింపు చర్యే. దీని పర్యవసానాలు డోక్లామ్ పీఠభూమిలో మాత్రమే కాదు భారత్‌లోని లడఖ్‌లో కూడా ఉంటాయి.

అంటే మరో యుద్ధం తప్పదా? భారత దేశం మరో వెయ్యి మంది జవాన్లను బలిదానమొందించాలా? మన మరింత భూభాగాన్నీ, చైనాతో మన సంబంధాలనూ మరో 25 ఏళ్ల పాటు తీవ్రమైన ప్రతిష్టంభనలో పడేయాలా? అవసరం లేదు. సమర్థించుకోలేని పరిస్థితినుండి గౌరవంగా బయటపడడం ఎలాగో తెలిసిన వాడే తెలివైన నాయకుడు. ఈ పనిచేయడమే కాకుండా ఈ పరిస్థితిని తన దేశానికి అనుకూలంగా మలుచుకునేవాడు గొప్ప రాజనీతిజ్ఞుడు. దురదృష్టకరమైన విషయమేమంటే నరేంద్ర మోడీ తన మూడేళ్ల పాలనలో విజ్ఞతచూపలేదు, రాజనీతిజ్ఞత చూపలేదు. కానీ చైనీయులు భారత్‌తో యుద్ధం కోరుకోవడం లేదు. అందువల్ల పరిస్థితి చక్కదిద్దడానికి ఇంకా కొంచెం సమయంఉంది.

చైనీయులు రోడ్డు మార్గం నిర్మించడానికి డోక్లామ్ పీఠభూమిని ఇప్పుడు ఎందుకు ఎన్నుకున్నారు అనేది మోడీ వేసుకోవలసిన మొదటి ప్రశ్న. భారత దేశాన్ని తప్పటడుగు వేయించడానికి చైనా చేసిన కవ్వింపు చర్య ఇది అని అనేక మంది వ్యాఖ్యాతలు చెబుతున్నారు. కానీ ఇంకోటి కూడా కావచ్చు. చైనా ప్రాథమిక పరిశ్రమలు ఆర్డర్లు లేక అల్లాడుతున్నాయి. దాని సైన్యం దగ్గరేమో ఖర్చుచేయడానికి విపరీతంగా నిధులున్నాయి. కొత్త కాంట్రాక్టులకోసం తపిస్తున్న చైనాలోని అతి శక్తివంతమైన నిర్మాణ కంపెనీ ఈ రోడ్డు నిర్మాణ ప్రతిపాదనలను టిబెట్ సైనిక కమాండ్ ముందుంచింది.

ఈ రోడ్డు సైనికావసరాల కోసం ఉపయోగించడానికి కాకపోవచ్చు. ఈ రోడ్డు వల్ల "చికెన్ నెక్" ప్రాంతానికి ప్రమాదం వస్తుందని అంటున్నారు. కానీ ఇప్పటికే మనం 'నాథూ లా' ద్వారా చైనాతో వాణిజ్యం నెరుపుతున్నామన్న విషయం మరిచి పోకూడదు. చైనాలో ఏ నిర్ణయమైనా పార్టీ కేంద్ర కమిటీ లేక పొలిట్ బ్యూరోలో జరుగుతుందని చైనా పరిశీలకులు చాలా మంది చెబుతారు. కాని అది నిజం కాదు. ఉదాహరణకు త్రీ గోర్జెస్ ప్రాజెక్టు కేంద్ర ప్రాజెక్టు కాదు. ఆ దేశ మాజీ ప్రధాన మంత్రి లి పెంగ్ కుటుంబానికి చెందిన ప్రయివేటు కంపెనీ మెదడునుండి వచ్చిన ప్రాజెక్టు అది. అదే త్రీ గోర్జెస్ డ్యామ్ కంపెనీ నేడు అరుణాచల్ ప్రదేశ్ ఉత్తర ప్రాంతంలో బ్రహ్మపుత్రా నదిపై 40,000 మెగావాట్ల జలవిద్యుత్ కేంద్రం కడతామని ప్రతిపాదించింది. ఈ ప్రదేశంలో బ్రహ్మపుత్ర కొద్ది కిలోమీటర్ల ప్రాంతంలో 3,000 మీటర్ల కిందికి పడిపోతుంది.

**వరుస తప్పిదాలు**

అందువల్ల చైనా రోడ్డు ప్రాజెక్టు వెనుక ఎవరున్నారు, దీన్నుండి చైనా ఏమి ఆశిస్తోంది

అన్న ప్రశ్నలకు సంబంధించి మన ప్రభుత్వం మరింత తెలుసుకోవాలి. నాథూ లా గుండా వాణిజ్యం జరుగుతోంది అన్న విషయం అలా ఉంచితే, హిమాలయాల్లో ఒక్క కీలకమైన వంతెన కింద బాంబుగానీ, మందుగుండుగానీ పెట్టి పేల్చేస్తే సవంత్సరాల తరబడి రాకపోకలు బంద యిపోతాయి. అందువల్ల డోక్లామ్ గుండా ట్యాంకులను 'చికెన్ నెక్' వైపు తీసుకురావడానికే చైనా ఈ రోడ్డు నిర్మిస్తోందని మోడీ సలహా దారులు తొందరపడి నిర్ధారణలు చేయ నక్కరలేదు.

అయితే, గత రెండేళ్లుగా భారత్ చైనా సంబంధాలు క్షీణిస్తున్న నేపథ్యంలో దురు ద్దేశంతోనే చైనా ఈ పనిచేసిందనుకుంటే ఎందుకు చేసుంటుంది? ఒక వైపు మోడీని తీవ్రమైన తప్పుచేసేట్లు కవ్వించడం, మరోవైపు భూటాన్ భారత్ సంబంధాలపై ఒత్తిడి పెంచి దక్షిణ ఆసియాలో దాన్ని ఒంటరి చేయడం దాని ఉద్దేశ్యం అయి వుండొచ్చు.

> “ఈ విషయంలో భూటాన్ ప్రభుత్వం ఇప్పటికీ పెదవి విప్పట్లేదంటే భారత్ తీసుకున్న తొందరపాటు నిర్ణయాన్ని భూటాన్ కూడా పూర్తిగా ఆమోదించడం లేదన్నమాట. భూటాన్ వార్తా పత్రికలు డోక్లా ప్రతిష్టంభన గురించి ఎటువంటి వ్యాఖ్యానం లేకుండా ఉన్నది ఉన్నట్లు రాస్తున్నాయి.”

నోట్ల రద్దు విషయంలో చేసినట్లే మోడీ ఈ ఉచ్చులో ఆనందంగా పడిపోయాడు. భూటాన్ ఒక స్వతంత్ర దేశం. సైన్యం సహాయం కావాలని భూటాన్ నుండి మనకు ఎటువంటి బహిరంగ విజ్ఞప్తి లేదు. అటువంటప్పుడు మన సైన్యాలను చైనా భూభాగంలోకి పంపి అక్కడ రోడ్డు నిర్మించేవారితో ఘర్షణ పడడం చట్ట సమ్మతం కాదు. పోనీ భారత్‌కు భూటాన్‌తో సన్నిహిత సంబంధాలున్నాయనుకుందాం, అలాగే దానితో సైనిక ఒప్పందం కూడా ఉందనుకుందాం, అలాంటి సమయంలో కూడా చైనీయులను తొలగించే పనిని భారతీయ సైనికులకు అప్పగించాల్సింది భూటాన్. అంతేగానీ భూటాన్ తరపున భారత్ చేయకూడదు. భూటాన్ ప్రభుత్వం అటువంటి విజ్ఞప్తి చేసినట్లు కనీస వినికిడి కూడా లేదు.

ఈ విషయంలో భూటాన్ ప్రభుత్వం ఇప్పటికీ పెదవి విప్పట్లేదంటే భారత్ తీసుకున్న తొందరపాటు నిర్ణయాన్ని భూటాన్ కూడా పూర్తిగా ఆమోదించడం లేదన్నమాట. భూటాన్ వార్తా పత్రికలు డోక్లా ప్రతిష్టంభన గురించి ఎటువంటి వ్యాఖ్యానం లేకుండా ఉన్నది ఉన్నట్లు రాస్తున్నాయి. చైనాకూ భూటాన్‌కూ మధ్య ఉన్న నాలుగు సరిహద్దు సమస్యల్లో డోక్లామ్ ఒకటని భూటాన్ ప్రభుత్వ పత్రిక అయిన 'క్యూన్సెల్' రాసింది. దానర్థం ఈ నాలుగు సమస్యలూ మీరు పరిష్కరించలేరు, వాటిని భూటాన్‌కు వది లేయండి అని భారత్ ప్రభుత్వానికి చెప్పడమే అనుకోవాలా?

దానర్థం అదే అయితే దానికి కారణం కనుక్కోవడం కష్టం కాదు. రెండు పెద్ద దేశాల మధ్య ఇరుక్కుపోయి ఉన్న భూటాన్ స్వతంత్రత నిలబడాలంటే అది రెండు దేశాలతోనూ మంచి సంబంధాలు కొనసాగించాలి. భూటాన్ నుండి ఎటువంటి విజ్ఞప్తి రాకుండా భారత్ సైన్యాలను దానికి సహాయంగా పంపడం ద్వారా మోడీ భూటాన్‌ను గొప్ప ఇరకాటంలో పెట్టేశారు. కరవ మంటే కప్పకు కోపం, వద్దంటే పాముకు కోపం

# చర్చలు తప్ప మరో మార్గం లేదు..!

## భారత్–చైనా ప్రతిష్టంభనపై పీపుల్స్ డెమోక్రసి వ్యాఖ్య

డోక్లాం పీఠభూమి వద్ద భారత్–చైనా మధ్య కొనసాగుతున్న ప్రతిష్టంభన పరిష్కారానికి ఉభయ దేశాల మధ్య చర్చలు తప్ప మరో మార్గం లేదని సిపిఎం అధికార పత్రిక పీపుల్స్ డెమోక్రసీ (పి.డి) స్పష్టం చేసింది. ఇరుదేశాల మధ్య ఈ ప్రతిష్టంభన ప్రారంభమై అప్పుడే నెల రోజులు గడిచిపోయాయని పి.డి తన తాజా సంచిక సంపాదకీయంలో గుర్తు చేసింది. గతంలో అప్పుడప్పుడూ ఇరుదేశాల మధ్య సరిహద్దు విభేదాలు కొనసాగినప్పటికీ ప్రస్తుత సమస్య కొంత తీవ్రత సంతరించుకుంది. ఇరుదేశాల మధ్య ద్వైపాక్షిక సంబంధాల క్షీణతే ఇందుకు ప్రధాన కారణంగా చెప్పుకోవచ్చు. గతంలో అన్ని సందర్భాలలోనూ ఇరుపక్షాలు 'హద్దు' (వాస్తవాధీనరేఖ) దాటారంటూ పరస్పరం ఆరోపించుకునేవి. అయితే ప్రస్తుత వివాదం మాత్రం ఇందుకు భిన్నమైనది. ఈ వివాదంతో భారత్–చైనాల మధ్య సరిహద్దు ప్రాంతానికి ఏ మాత్రం సంబంధం లేదు. ప్రస్తుత వివాదానికి కారణమైన డోక్లాం పీఠభూమి సమస్య చైనా–భూటాన్‌కు సంబంధించినది. దాదాపు 269 చ.కి.మీ విస్తీర్ణం కలిగిన ఈ ప్రాంతం టిబెట్‌కు పక్కనే వుంది. 1890లో ఆంగ్లేయులకు, చైనాకు మధ్య కుదిరిన ఒప్పందం ప్రకారం డొక్లాం ప్రాంతం టిబెట్ పక్కన వుంది. అయితే భూటాన్‌కు ఇందులో సంబంధం లేనప్పటికీ ఆ దేశం ఈ ప్రాంతం తమ భూభాగమేనని ప్రకటిస్తోంది. భారత్–చైనా–భూటాన్‌ల మధ్య ట్రైజంక్షన్‌గా ఏర్పడిన చుంబివాలీ ప్రాంతానికి దిగువన వుండటంతో డోక్లాం వ్యూహాత్మకంగా ప్రాధాన్యతను సంతరించుకుంది. ఈ నేపథ్యంలో ఇటీవల భారత సైన్యం డోక్లాం ప్రాంతానికి వెళ్లి అక్కడ నిర్మిస్తున్న రోడ్డు పనులను నిలిపివేయాలని చైనా నిర్మాణ బృందాన్ని కోరింది. అయితే భారత సైన్యం తమ భూభాగంలోకి చొచ్చుకు వచ్చిందని చైనా వాదిస్తుండగా, తాము భూటాన్ సైన్యం ఫిర్యాదు మేరకు స్పందించామని భారత సైన్యం స్పష్టం చేస్తోంది. ఈ సమస్యలో భూటాన్ భాగస్వామిగా వున్న విషయం తెలిసిందే. వాస్తవానికి భారత్ –చైనా తమ మధ్య తలెత్తుతున్న సరిహద్దు వివాదాలను పరిష్కరించుకునేందుకు ఒక ప్రత్యేక

> **"నోట్ల రద్దు విషయంలో చేసినట్లే మోడీ ఈ ఉచ్చులో ఆనందంగా పడిపోయాడు. భూటాన్ ఒక స్వతంత్ర దేశం. సైన్యం సహాయం కావాలని భూటాన్ నుండి మనకు ఎటువంటి బహిరంగ విజ్ఞప్తి లేదు. అటువంటప్పుడు మన సైన్యాలను చైనా భూభాగంలోకి పంపి అక్కడ రోడ్డు నిర్మించే వారితో ఘర్షణ పడడం చట్ట సమ్మతం కాదు."**

అన్నట్లు పరిస్థితిలోకి భూటాన్‌ను నెట్టే శారు. దీన్నివల్ల చివరకు నష్టపోయేది భారత దేశమే.

**'చట్టబద్ధం'గా నాదంటున్న చైనా**

ప్రస్తుత వివాదంలో ముఖ్యమైన విషయం ఏమంటే చైనా తను మామూలుగా వ్యవహరిం చేదానికి భిన్నంగా ఈ సారి డోక్లామ్ పీఠభూమి మీద తనకున్న చట్టబద్ధమైన హక్కును నిరూపిం చేందుకు చాలా దూరం వెళుతోంది. దీనికోసం అది 1890లో భారత్‌లోని బ్రిటిష్ వైస్‌రాయ్ లార్డ్ లాండ్స్‌డౌన్‌కూ చైనాకు చెందిన టిబెట్ లోని ఇంపీరియల్ అసోసియేట్ రెసిడెంట్‌కూ మధ్య కుదిరిన ఒప్పందాన్ని గురించి చెబుతోంది. ఈ ఒప్పందంలోని ఒకటవ అధికరణం ఇలా చెబుతోంది:

"నీటి ప్రవాహం ఒకవైపు సిక్కింలోని తీస్తా నది, దాని ఉపనదుల్లోకీ, మరోవైపు టిబెట్ లోని మోచు నదిలోకి టిబెట్ ఉత్తరాన ఉన్న ఇతర నదుల్లోకీ ప్రవహించేట్లు విభజించే పర్వత శ్రేణుల శిఖరాలే సిక్కింనూ, టిబెట్‌నూ విభజించే సరిహద్దు. ఈ రేఖ భూటాన్‌లోని గిప్‌మోచి పర్వతం దగ్గర ప్రారంభమై పైన చెప్పినట్లు నీటి ప్రవాహాన్ని విభజిస్తూ నేపాల్ వరకు ప్రయాణిస్తుంది."

1890 ఒప్పందం సిక్కిం, టిబెట్‌ల మధ్య ఇంకా చెప్పాలంటే బ్రిటిష్ ఇండియా, చైనాల మధ్య సరిహద్దును స్థిరపరిచింది. కానీ అదే సమయంలో టిబెట్, భూటాన్‌ల మధ్య సరి హద్దును తిరిగి రాసింది. తీస్తా, మోచు నదుల మధ్య వాటర్ షెడ్ భూటాన్ వాస్తవ సరిహద్దుకు దక్షిణం వైపు నుండి వెళుతుంది. అప్పుడు డోక్లామ్ పీఠభూమి భూటాన్ సరి హద్దుకు అవల ఉత్తరంగా ఉండిపోతోంది. ఈ ప్రాంతంలో పశువులు మేపే వారి నుండి 1960 వరకు భూటాన్ ప్రభుత్వం 'పశువులకాపర్ల' పన్ను వసూలు చేసేదని చైనా పన్ను రసీదులు చూపిస్తూ ఆ ప్రాంతంపై తమ హక్కును ఉద్ఘాటిస్తున్నారు. కానీ భూటాన్ చైనాలు ఈ వివాదాన్ని పక్కన పెట్టేయాలని 2002లో ఒప్పందం కుదుర్చు కున్నాయి. భూటాన్‌లో భారత్‌ను దోషిగా చూపిం చడానికి చైనా ఈ వివాదాన్ని ఉపయోగించు కుంటోంది.

ఈ రోజు మోడీ గతంలో ఎన్నడూ చేయని పని చేయాల్సిన స్థితిలోకి నెట్టబడ్డారు. అదేమంటే ఎంత పరోక్షంగానైనా ఆయన తను తప్పు చేశానని ఒప్పుకుని, డోక్లామ్ పీఠభూమి నుండి భారత సైన్యాన్ని వెనక్కు తీసుకుని ఒక అడుగు వెనక్కు వేయాలి. ఆయన ఆ పని చేయకపోతే డోక్లామ్ నుండి భారత సైన్యాన్ని వెనక్కు నెట్టేయ డానికి బలప్రయోగం చేయాల్సి ఉంటుందని చైనా స్పష్టం చేసింది. ఇందులో ఇంకా తీవ్రమైన విషయం ఏమంటే ఈ ఘర్షణలు భూటాన్ గడ్డ మీద, దాని నాయకులు, ప్రజల అభ్యంతరాల మధ్య జరుగుతున్నాయి.

ప్రస్తుత పరిస్థితి యుద్ధానికి దారితీస్తుందా అని అడిగితే చాలా మంది భారత విశ్లేషకులు 'దారితీయదు' అని చెబుతున్నారు. ఇది మన ఆశ. 1962 యుద్ధానికి ముందు కూడా ఇలాగే జరిగింది. భారత్‌ను ఇటువంటి పరిస్థితిలోకి నెట్టిన తరువాత దాన్ని అవకాశంగా తీసుకుని చైనా ఆసియాలో తన ఏకైక ప్రత్యర్థిగా ఉన్న భారత్‌ను మరోసారి దెబ్బతీయకపోతే అది తెలివి తక్కువదవుతుంది.

చైనా భారత్‌కు శ్రీముఖం ఇవ్వడం మిన హా మిగతా అన్ని రకాల హెచ్చరికలూ చేస్తోంది. జులై 4న 'గ్లోబల్ టైమ్స్' పత్రిక ఈ కింది హెచ్చరిక చేసింది: "భారత దేశ అసభ్యకర చర్యల ఫలితాలు ఆ దేశ ప్రాథమిక ప్రయోజ నాలను దెబ్బతీస్తాయన్న విషయాన్ని గుర్తించి వెంటనే తన దళాలను ఉపసంహరించుకోవాలి. ఈ సమస్యను పరిష్కరించే విషయమై దౌత్య, సైనికాధికారులకు పూర్తి అధికారాలు ఇవ్వాలి. ఈ సమస్యపై ఉన్నత స్థాయి ఐక్యత ప్రదర్శిం చాలని చైనా ప్రజలను కోరుతున్నాం.... ఈ సారి మనం భారత ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్పాలి."

---

యంత్రాంగాన్ని ఏర్పాటు చేసుకున్నాయి. 1993లో ఇరుదేశాలూ సరిహద్దు శాంతి ఒప్పందంపై సంతకాలు చేశాయి. ఈ ఒప్పందం ప్రకారం ఇరుదేశాలు యధాతథ స్థితిని గౌరవిస్తూ తమమధ్య తలెత్తే విభేదాలను శాంతియుత చర్చల ద్వారా పరిష్కరించుకోవాలి. ఇందుకు ఇరుదేశాలు తమ ప్రత్యేక ప్రతినిధులతో చర్చా వేదికను ఏర్పాటు చేసుకున్నాయి. సరిహద్దు సమస్య చర్చలు సుదీర్ఘ సమయం తీసుకునే అవకాశం వున్నందున, ఇతర రంగాలలో పరస్పరం సహకరించుకుంటూ సంబంధాలను కొనసాగించాలని ఇరుదేశాలూ నిర్ణయించుకున్నాయి. ఈ వ్యూహాత్మక వైఖరి సత్ఫలితాలనే ఇచ్చింది. ఇరుదేశాల మధ్య ద్వైపాక్షిక వాణిజ్యం ప్రస్తుతం 7 వేల కోట్ల డాలర్ల స్థాయికి చేరుకుంది. ఇటీవలి కాలంలో ఇరుదేశాల మధ్య అనేక అంశాలలో విభేదాలు పెరుగుతున్న నేపథ్యంలో ప్రస్తుత వివాదం అధిక ప్రాధాన్యతను సంతరించుకుంది. మన దేశంలో మోడీ ప్రభుత్వం అధికారం చేపట్టిన తరువాత ఇటువంటి విభేదాలు వేగంగా పెరిగాయి. భారత్ అమెరికాతో వ్యూహాత్మక భాగస్వామ్య ఒప్పందం కుదుర్చుకోవటమే ఈ పరిస్థితి ఏర్పడటానికి ప్రధాన కారణమని చెప్పవచ్చు. చైనా ప్రభావాన్ని అడ్డుకునే లక్ష్యంతో ఆసియా పసిఫిక్, హిందూ మహాసముద్ర ప్రాంతాలలో అమెరికా అనుసరిస్తున్న వ్యూహాలలో భారత్ భాగస్వామిగా మారింది. దక్షిణ చైనా సముద్ర వివాదంలో సైతం భారత్ బాహాటంగానే అమెరికాను సమర్థిస్తోంది. చైనా ఇటీవల ప్రారంభించిన బెల్ట్ అండ్ రోడ్ ప్రాజెక్టును భారత్ వ్యతిరేకిస్తోంది. ఇక దేశీయంగా చూసుకుంటే మోడీ ప్రభుత్వం దలైలామాకు, ప్రవాస టిబెట్ ప్రభుత్వానికి అగ్ర ప్రాధాన్యతనిస్తోంది. దలైలామా ఇటీవల ఒక కేంద్ర మంత్రితో కలిసి అరుణాచల ప్రదేశ్‌లో పర్యటించటం, లడక్‌లో టిబెట్ ప్రవాస ప్రభుత్వ పతాకాన్ని ఆవిష్కరించటం వంటి అంశాలు చైనాకు ఆగ్రహం కలిగించాయి. అణు సరఫరాదారుల గ్రూప్‌లో ప్రాధాన్యతా ప్రాతిపదికన సభ్యత్వాన్ని ఆశిస్తున్న భారత్ తన లక్ష్యసాధనకు చైనా అడ్డుతగులుతోందని భావిస్తోంది. అంతేకాక మసూద్ అజర్ పేరును ఐరాస ఉగ్రవాద జాబితాలో చేర్చటాన్ని కూడా చైనా అంగీకరించటం లేదు. ఇరుదేశాల మధ్య ఇప్పటి వరకూ కొనసాగుతున్న విశ్వాసం, పరస్పర నమ్మకం బీటలు వారటానికి

అదే రోజు భారత్‌లో చైనా రాయబారి లువో ఝౌహుయి పత్రికల వారితో మాట్లాడుతూ యుద్ధం రావచ్చన్న సంకేతాలు ఇచ్చారు. ఒక విలేకరి అడిగిన ప్రశ్నకు సమాధాన మిస్తూ ఆయన: "మొట్టమొదటి ప్రాధాన్యత ఏమంటే భారత సైన్యం బేషరతుగా సరిహద్దుకు ఆవల భారత భూభాగంలోకి ఉపసంహరించుకోవాలి. చైనా భారత్‌ల మధ్య ఎటువంటి అర్థవంతమైన చర్చలు జరగాలన్నా అది మొదటి షరతు" అని పేర్కొన్నారు. ఒక రోజు తరువాత కాస్త భాష తీవ్రత తగ్గినాగానీ అంతే కఠినమైన సంపాదకీయాన్ని అధికార చైనా వార్తా సంస్థ సిన్హువా రాసింది. డోక్లామ్‌లో ఘర్షణ మరింత తీవ్రం కాకుండా ఉండాలంటే అతి తన సైన్యాన్ని సరిహద్దుకు ఆవల భారత్ భూభాగంలోకి ఉపసంహరిం చుకోవాలి అని అది పేర్కొంది.

> "ఈ రోజున డోక్లామ్ పీఠభూమి వద్ద భారత్ తీసుకున్న చర్య వల్ల ఏర్పడిన గందర గోళం నుండి వెనక్కు తగ్గినా మోడీకి ఒక మంచి అవకాశం మాత్రం లభిస్తుంది. అదేమంటే భారత్ చర్య వల్ల హిమాలయాల్లో సరిహద్దుల నిర్ణయానికి వాటర్ షెడ్ సూత్రాన్ని చైనా అంగీకరించాల్సి వస్తుంది."

### బయట పడే మార్గముంది

యుద్ధం చేయడమో లేక తప్పునంగీకరించడమో మినహా భారత్ ముందో ఇంకో మార్గం లేదా? దీనికి సమాధానం ఉంది అనే చెప్పాలి. ఆ మార్గాన్ని కూడా చైనా వాళ్లే తెరిచి ఉంచారు. 1890లో బ్రిటిష్ వారితో కుదుర్చుకున్న ఒప్పందం ఆధారంగా అనుమతి వ్వకూడదు. రెండోది, వాటర్ షెడ్ సూత్రం ఆధారంగా సరిహద్దులు నిర్ణయించుకోవాలి. యుద్ధం ప్రారంభమైన కొద్ది రోజుల తరువాత 1962లో పీపుల్స్ డైలీలో సంతకం లేకుండా రాసిన ఒక సంపాదకీయంలో చైనా నాయక త్వం మొదటి సూత్రాన్ని పరోక్షంగా ప్రస్తా వించింది.

వాటర్ షెడ్ సూత్రాన్ని ఆమోదించిన చైనా మయన్మార్, ఇతర దేశాలతో ఇదే సూత్రం గా ఆధారంగా సరిహద్దులు నిర్ణయిం చుకుంది. కానీ వాటర్ షెడ్ సూత్రం ఆధారంగా మెక్ మోహన్ లైన్‌కు ఒక సవరణ చేస్తూ భారత దేశం దానికి ఇచ్చిన తాజాపరిచిన మ్యాప్‌ను మాత్రం అది ఆమోదించలేదు. అన్ని చోట్లా వాటర్ షెడ్ సూత్రాన్ని అనుసరించిన మెక్ మోహన్ పని తొందరలో భూటాన్, టిబెట్, భారత్ ట్రై జంక్షన్‌ను మాత్రం వాటర్ షెడ్ ప్రకారం ఉండాల్సిన దానికన్నా 6 కిలోమీటర్ల దక్షిణాన చూపించారని భారత సర్వేయర్లు గుర్తించారు. ఈ విషయంలోనే 1962 యుద్ధం ప్రమాదవశాత్తూ జరిగిందని ప్రస్తుతం మనం దరికీ లభిస్తున్న హెండర్సన్-బ్రూక్స్ నివేదిక తెలుపుతోంది. మన సైనిక జనరల్ ప్రధాన కార్యాలయం ఈశాన్య సరిహద్దు ప్రాంతంలో ఫార్వర్డ్ సైనిక పోస్టులను నెలకొల్పాలని మన సైనికులకు ఆదేశాలిచ్చిన సమయంలో ఈ కొత్త ట్రై జంక్షన్‌ను చైనావాళ్లు తిరస్కరించాన్న విషయం వారికి చెప్పడంలో విఫలమయ్యారు. ఫలితంగా థోలా పోస్టు నెలకొల్పిన కెప్టెన్ మహేష్ ప్రసాద్ అది ట్రై జంక్షన్ వద్ద ఉందని భావించి నెలకొల్పాడు. దాంతో 600 మంది చైనా సైనికులు పోస్టును చుట్టుముట్టారు, వారి నుండి థోలా పోస్టును సైనికబల ప్రయోగంతో విముక్తి చేయడాన్ని చేసిన ప్రయత్నం భారత్-చైనా యుద్ధానికి దారితీసింది.

ఈ రోజున డోక్లామ్ పీఠభూమి వద్ద భారత్ తీసుకున్న చర్య వల్ల ఏర్పడిన గందర గోళం నుండి వెనక్కు తగ్గినా మోడీకి ఒక మంచి అవకాశం మాత్రం లభిస్తుంది. అదేమంటే భారత్ చర్య వల్ల హిమాలయాల్లో సరిహద్దుల నిర్ణయానికి వాటర్ షెడ్ సూత్రాన్ని చైనా అంగీకరించాల్సి వస్తుంది. దాంతో ఆయన ఒక అడుగు ముందుకు వేసి, పాత సరిహద్దు తగాదాల ప్రస్తావన లేకుండా మొత్తం హిమాలయాల పర్యంతం సరిహద్దు సమస్యకు ఒక సమగ్ర పరిష్కారాన్ని సూచించవచ్చు. దీని వల్ల లడఖ్‌లో కొన్ని చిన్న చిన్న సవరణలు చేయాల్సి రావచ్చు. ఈ సవరణల వల్ల పాకిస్థాన్, చైనాలు కొద్దిగా లాభపడవచ్చు, కానీ దీని వల్ల అరుణాచల్ ప్రదేశ్ సరిహద్దుల్లో నిత్యం బాధిస్తున్న సరిహద్దు సమస్యలకు భారత్ కోరుకున్న రీతిలో పరిష్కారం లభిస్తుంది. సరైన ప్రణాళిక, కార్యాచరణతో ముందు కెళితే ఇటువంటి మార్పుల వల్ల అందరూ విజయం సాధిస్తారు. ❋

కారణమైన పరిస్థితులే ప్రస్తుతం డోక్లాం ప్రాంతంలో కొనసాగుతున్న ఉద్రిక్త పరిస్థితులకు కూడా కారణాలవుతు న్నాయి. సరిహద్దు వివాదం పరిష్కారానికి ద్వైపాక్షిక చర్చల ప్రక్రియ తప్ప మరో మార్గాంతరం లేదన్న విషయాన్ని మోడీ సర్కారు గ్రహించాల్సిన అవసరం వుంది. అనేక సమస్యల చర్చల ద్వారా పరిష్కారమైన విషయం చరిత్ర మనకు చెబుతున్న పాఠం. ఈ వివాదంలో ప్రధాన భాగస్వామి భూటాన్ అన్న విషయాన్ని కూడా కేంద్రం దృష్టిలో వుంచుకోవాలి. భూటాన్ భారత్ 'సంరక్షిత ప్రాంతం' కాదు. సవరణలకు లోనైన 1949 నాటి మైత్రీ ఒప్పందంలో భూటాన్ తన విదేశాంగ విధానంపైన, ఆయుధాల దిగుమతి కోసం భారత్ మార్గదర్శకత్వం తీసుకోవాలన్న అంశాన్ని తొలగించారు. ప్రస్తుత ఒప్పందం ప్రకారం భారత్ భూటాన్‌లో తమ జాతీయ ప్రయోజనాలకు సంబంధించిన అంశాలలో సన్నిహితంగా సహకరించుకోవటమే ప్రధానాంశం. చైనాతో తన సరిహద్దు వివాదాలకు సంబంధించి భూటాన్ 1984 నుండి ఆ దేశంతో చర్చలు కొనసాగిస్తున్నదన్న అంశాన్ని భారత్ గమనించాల్సిన అవసరం వుంది. డోక్లాం పీఠభూమి, ఇతర వివాదాస్పద ప్రాంతాలకు సంబంధించి చైనాతో జరిగే చర్చల్లో భారత్ కీలక పాత్ర పోషించవచ్చు. భూటాన్ వైఖరిని భారత్ గట్టిగా సమర్థిం చవచ్చు కూడా.. భారత్ చైనాలు తమ మధ్య తలెత్తే విభేదాలను వివాదాలుగా మార్చుకోరాదంటూ భారత విదేశాంగశాఖ కార్యదర్శి ఎస్ జైశంకర్ ఇటీవల సింగపూర్‌లో చేసిన వ్యాఖ్యలు ఈ సందర్భంగా ప్రస్తావనార్హం. ఈ విభేదాలను ఎలా పరిష్కరించుకుంటారన్నది మన పరిపక్వతకు ఒక పరీక్ష వంటిదని ఆయన వ్యాఖ్యానించారు. మోడీ సర్కారు ఇప్పటికైనా ఈ వైఖరిపై దృష్టిపెట్టి అమలు చేస్తే మంచిది. ఇరుదేశాల మధ్య ఆందోళనకు కారణమవుతున్న వ్యూహాత్మక సమస్యలపై ఇరుదేశాలు తాజా చర్చలు ప్రారంభించటం అవసరం. ఆసియాలో పొరుగుదేశాల మధ్య మెరుగైన సంబంధాలలో అవాంఛిత జోక్యానికి కారణమవుతున్న ఇతర అంశాలను ఎంత మాత్రం అనుమతించరాదని పీపుల్స్ డెమోక్రసీ తన సంపాదకీయంలో స్పష్టం చేసింది. ❋

**మతోన్మాదం**

# మోడీ కాలంలో మనుస్మృతి

**జియా ఉస్సలామ్**



రచయిత పాత్రికేయులు

★ **2/2013 :** ఈ ప్రపంచంలో పురుషులను లైంగికంగా వశపర్చుకోవడం మహిళల స్వభావం. ఆ కారణంతో తెలివైనవారు మహిళల సమూహములో రక్షణ లేకుండా ఉండరు.

★ **3/17 :** ఒక శూద్ర మహిళను వివాహమాడిన ఒక బ్రాహ్మణుడు, తన యొక్క, తన కుటుంబం యొక్క పరువు తీసిన వాడవుతాడు. అతడు నైతికంగా దిగజారినట్లు అర్థం చేసుకోవాలి. తాను బ్రాహ్మణుడన్న హెూదా కోల్పోతాడు. అతని పిల్లలు కూడ శూద్రులుగా పరిగణించబడతారు.

★ **13/18 :** స్థిరమైన ఆచార, వ్యవహారాలు నిర్వహించే సమయంలో అలాంటి వ్యక్తి చేసే సమర్పణలను దేవుడు గానీ లేదా చనిపోయిన వ్యక్తి యొక్క ఆత్మగాని అంగీకరించదు; అతనితో భోజనం చేయడానికి బంధుమిత్రులందరూ తిరస్కరిస్తారు మరియు మరణించిన తరువాత అతడు నరకానికి వెళ్ళవలసి ఉంటుంది.

★ **3/240 :** శార్థకర్మలానంతరం బ్రాహ్మణునికి భోజనం వడ్డించడాన్ని ఒక ఛండాలుడు, ఒక పంది, ఒక కోడిపుంజు మరియు ఋతుకాలంలో ఉన్న ఒక మహిళ చూడకూడదు.

– మనువుచే రచించబడిన 2690 పద్యాలతో వున్న పురాతన ధర్మశాస్త్రంగా చెప్పబడుతున్న మనుస్మృతిలోని ఆజ్ఞలు. యివి బ్రహ్మ చెప్పిన మాటలుగా చెప్పబడుతున్నాయి.

వీటిలోని కఠినమైన చట్టాలు కొన్ని రానున్న కాలంలో ప్రజల దృష్టికి రాకపోవచ్చు, కానీ కొన్ని యితర తక్కువ వివాదాస్పద అంశాలు, ఆర్.ఎస్.ఎస్. అనుబంధ సంస్థ 'సంస్కార్ భారతి' కి ఒకవేళ్ళ మార్గం వుంటే, నిస్సందేహంగా ప్రజలకు చేరతాయి. సమాజంలోని అణగారిన వర్గాలకు వ్యతిరేకంగా వున్న వివక్ష, లింగ సమానత్వం లాంటి ఆధునిక భావాలను దృష్టిలో వుంచుకొని, మనుస్మృతిలో దళితులను, మహిళలను కించపరిచే విధంగా వున్న అంశాలను తీసివేసి 'మనుస్మృతి'ని బయటకు తీసుకు వచ్చే ప్రయత్నం ఈ సంస్థ చేస్తున్నది. మనుస్మృతి దళితులకు, మహిళలకు వ్యతిరేకంగా వుందన్న భావనను మార్చడానికి, ఈ సంస్థ కేంద్ర సాంస్కృతిక మంత్రిత్వ శాఖ యొక్క సమన్వయంతో సెమినార్లు, ఉత్సవాలు మరియు ఉపన్యాసాలు నిర్వహించడానికి ప్రయత్నం చేస్తుంది. అందరినీ సంతృప్తిపరిచే పుస్తకాన్ని బయటకు తెచ్చే ప్రయత్నం జరుగుతున్నది. 'మనుస్మృతి' అనేది కుల నిర్మాణ ఆధిపత్యాన్ని, దాని ఆచారాలను ఒక చట్రంలో బిగించే విధానాలను పునరుద్ఘాటించే ఒక సమాజం యొక్క నియమ నిబంధనలను తెలియజేసే 200 బి.సి. నాటి ధర్మ శాస్త్రం. వర్ణాశ్రమ ధర్మానికి మూలం ఈ మనుధర్మశాస్త్రమే. మానవ జీవితంలోని నాలుగు దశల రూపంలో వున్న ఈ వర్ణాశ్రమ ధర్మం కొరకే మనుస్మృతి అనేక రీతులలో వుంటూ వచ్చింది. ఒక్కొక్క రీతి వ్రాయబడడానికి వందల సంవత్సరాల అంతరము ఏర్పడింది. ఆ రకంగా యిది అనేక వ్యాఖ్యానాలకు, విమర్శలకు తావిచ్చే విషయంగా తయారైంది. ఆర్.ఎస్.ఎస్. అనుచరుడైన డా॥ సూరకాంత్ బాలిచే రచించబడిన 'భారత్ గాథ' అనే పుస్తకమే 'మనుస్మృతి' ని వృద్ధి చేయాలన్న ప్రతిపాదనకు మూలం. మనుస్మృతి అనేది జ్ఞాపకాల నుండి వచ్చిన రచన కాబట్టి అది వ్యాఖ్యానాలకు, వైవిధ్యాలకు అందుబాటులో వుంచబడింది అని బాలి పేర్కొన్నాడు.

కానీ ఈ పుస్తకం వృద్ధి చేయాలన్న ప్రయత్నం తప్పుదోవ పట్టింది. మనుస్మృతి ఒక వ్యక్తి యొక్క రచన కాదని కొంతమంది విద్యాధికులు పేర్కొన్నారు. హిందూ పురాణాలలో 14 గురు మనువులున్నారని, వారిలో ఏ ఒక్కరూ సామాజిక శాసనాల గ్రంథాన్ని ఏర్పరిచే సాహిత్య పరాక్రమాన్ని ప్రదర్శించలేదు. కొందరు తమకు రక్షణగా దయానంద సరస్వతి నుదహరించినారు. వారు కూడ కొన్ని భాగాలను తీసివేసి సమర్పించబడనున్న పుస్తకం గురించి ఆశ్చర్యం వ్యక్తపరుస్తున్నారు. వారిలో అలహాబాదు యూనివర్సిటీకి చెందిన పూర్వ ఆచార్యుడు ఆర్.కె.సింగ్ వున్నాడు. ఆయన మహిళల రక్షణకు సంబంధించిన ఆలోచన మనుస్మృతిచే వృద్ధి చేయబడడాన్ని సమర్థిస్తాడు. మహిళలు మనుస్మృతిచేత నియంత్రించబడతారు అని నమ్మడం తప్పు. ఒక బాలిక చిన్నతనంలో తన తండ్రి సంరక్షణలో వుంటుందని, వయసొచ్చిన మహిళగా తన భర్త రక్షణలో వుంటుందని, వృద్ధాప్యంలో తన కుమారుని సంరక్షణలో వుంటుందని మాత్రమే మనుస్మృతి చెప్పింది. మీరు నేడు మహిళలపై జరిగే అత్యాచారాలు, దాడుల సంఘటనలను చూసినట్లయితే, ఈ ఆజ్ఞ మహిళల రక్షణ కొరకే అనే విషయం మీరు అంగీకరిస్తారు. యిది వారి స్వేచ్ఛను హరించదు".

మనుస్మృతిలో మహిళలు నియంత్రించబడతారు అనే విషయానికి సంబంధించి, కొన్ని ప్రత్యేకమైన పద బంధాలను తీసుకోవడం కన్నా అవసరమైన పద్యాలను సమన్వయిస్తూ చదివితే స్పష్టత వస్తుందని అతడు నమ్ముతాడు.

ప్రసిద్ధ చరిత్రకారుడు డి.ఎన్. ఝా ఆ విధమైన పవిత్ర భావనలకు కొంత దూరంగా వుంటాడు. "మూల గ్రంథం యొక్క రచన కొన్ని శతాబ్దాలుగా (200 బిసి నుండి ఎడి 200) విస్తరించింది మరియు అది ఒక్క వ్యక్తిచేత రచించబడలేదు. ప్రస్తుతం మనం కల్గి వున్న మూల గ్రంథం నిండా వైరుధ్యాలున్నాయి. ఎందుకంటే బ్రాహ్మణులు ఎప్పటికప్పుడు కొన్ని పదాలను కల్పించి చేర్చినారు. ఆఖరికి దళిత వ్యతిరేక, మహిళా వ్యతిరేక గద్యాలను స్పష్టంగా తీసివేసినా, స్వాభావికంగా పక్షపాత ధోరణిని కలిగి వున్న మూలరచన తీసివేయబడలేదు. ఒకవేళ గనక ఆ రచనను మహిళలకు, దళితులకు స్నేహపూర్వకమైనదిగా తయారు చేయాలనుకుంటే, అది (ఆర్.ఎస్.ఎస్.) దాని యొక్క పున: రచన గురించి ఆలోచించాలి. కానీ, అప్పుడు అది మనుస్మృతిగా మిగలదు. అది మోడీ స్మృతిగా తయారవుతుందని" ఆయన పేర్కొంటాడు.

నిష్కపటత్వానికి చెప్పుకోదగిన, దీర్ఘానుభవం కలిగిన చరిత్రకారుడు హర్బన్స్ ముఖియా ఈ విధంగా పేర్కొంటాడు. మనుస్మృతి హిందూ

**❝ ఒక దళితుని నీడ బ్రాహ్మణుని శరీరంపైపడి, ఆ దళితుడు తీవ్రంగా శిక్షించబడిన స్వర్ణ యుగంలోకి భారత దేశం తిరిగి రావాలి. ఒక మ్లేచ్ఛుడు ఒక స్వచ్ఛమైన ఆర్యుని కంట పడకుండా వెళ్ళిపోవాలి. మహిళలు ఎక్కువ మంది పిల్ల లను కనాలి. కొన్ని నెలల క్రితం బ్రహ్మ చారిగా వున్న సాధువు హిందూ మహిళలు ఒక్కొక్కరు 10 మంది పిల్లలను కనాలని అనడం మనం వినలేదా? ❞**

సమాజం యొక్క బ్రాహ్మణవాద మూల గ్రంథాలలో ఒకటి. ఇతరుల లాగానే హిందూ సమాజం ఎంతో ప్రభావాన్ని చూపించే ముఖ్యమైన దార్శనికతకు అనుగుణంగా నడుచుకోవడం వల్ల, యిది కొన్ని శతాబ్దాలుగా అభివృద్ధి చెందుతూ రావడం వలన బ్రాహ్మణవాద దార్శనికత తన అధికార పట్టును కలిగి వున్నది. కాబట్టి ధర్మ శాస్త్రంగా చెప్పబడుతున్న మనుధర్మశాస్త్రంలో చెప్పినట్లుగా మహిళలకు మరియు చిన్న కులాలకు వ్యతిరేకం అపరిమితమైన వివక్ష వుంటూ వచ్చింది. కాబట్టి యిది హిందూ సమాజంయొక్క గతం, వర్తమానాన్ని సక్రమంగా అర్థం చేసుకునే ఒక ముఖ్యమైన రచనగా వుండిపోయింది".

సామాజిక జీవితం యొక్క మార్గదర్శక నియమంగా మనుస్మృతి రాజ్యాంగానికి సమాంతరంగా పరుగుతీయనున్నదా? అక్కడ రెండు పోటీపడుతున్న దార్శనికతలు ఉండబోతున్నాయా?" ఔను, వాస్తవంగా అదే జరుగుతుంది. హిందూత్వవాదాన్ని అనుసరించే వారు తరచుగా, ఏ యితర భేధాలతో సంబంధం లేకుండా ప్రతి ఒక్కరిని సమానంగా చూడాలన్న రాజ్యాంగం పట్ల ద్వేషాన్ని ప్రదర్శించినారు. ఆ రాజ్యాంగాన్ని చెత్త డబ్బాలో పడవేయాలన్న గొంతుకలు పెరిగాయి మరియు దానిస్థానంలో భారతదేశాన్ని పాలించడానికి మనుస్మృతిని భారతీయ చట్టంగా రూపొందించాలని పేర్కొన్నారు. బిజెపి ప్రభుత్వ ఏర్పాటుతో ఆ గొంతుకలు మరింత వడిగా తయారయ్యాయి. వారు ఇస్లామిక్ రాజ్య విధానాలను అనుకరిస్తున్నారని" ముఖియా పేర్కొన్నాడు.

కానీ, నేటి ఆధునిక కాలంలో లింగ సమానత్వం అన్న నియమాన్ని దృష్టిలో వుంచుకుంటే వృద్ధి చేయబడిన (మార్చబడిన) మనుస్మృతి శ్రేష్టమైనది కాదా? "మనుస్మృతి అంత సురక్షితమైనదిగా ఎలా తయారు చేయబడుతుంది? అది హిందూత్వవాదులతో వున్న సమస్య. మనుస్మృతికి పునాది నియమంగా వున్న అసమానతలు మరియు సమానత్వం కావాలన్న డిమాండ్ రెండు కూడ 20 మరియు 21వ శతాబ్దాలలోని సమాజాల యొక్క పునాది నియమాలు. వారి దృష్టిలో, వారు చెయ్యాల్సిందల్లా అసమానతలకు మరియు వివక్షకు సంబంధించిన కటువైన మరియు పరుషమైన ఆజ్ఞలను బాగు చేసుకుంటే (మార్చుకుంటే), ఏ సమస్యలు లేకుండా అంతా సవ్యంగా వుంటుంది. ఒక ఉన్నత ఆధిపత్య సామాజిక సంస్థ యొక్క దార్శనికత మనుస్మృతిలో వున్నది. అది, మార్చడానికి అనువుగా వున్న అంచువద్దలేదు', అని ముఖియా పేర్కొన్నాడు.

కానీ, మనుస్మృతి రచనా తీరులో మార్పు చేయాలన్న సలహా, ఆ రచనలోని హద్దులు మరియు విపరీతములు వున్నట్లు అంగీకరించడం కాదా? "ఆర్.ఎస్.ఎస్. గత కొంత కాలంగా మనుస్మృతిని మార్చాలన్న ఆలోచన చేస్తుండవచ్చు. అదే జరిగితే, అది మన రాజ్యాంగంపైన జరిగే పెద్ద దాడి అవుతుంది. మనుస్మృతి నేటి భారతదేశంలో పొంతనగల రచన కాదు. అది మార్చబడినదైనా లేక వేరొకటైనా మన రాజ్యాంగ ప్రాథమిక రూపానికి వ్యతిరేకమైనది". అని ఝా అంటాడు:

ముఖియా అదనంగా యిలా పేర్కొన్నాడు: "మీ అందరికీ తెలిసినట్లు, మనుస్మృతిలోని లోపాలను తాము గుర్తిస్తామని, రాజ్యాంగం స్థానంలో దానిని (మనుస్మృతి) తీసుకొనివస్తే దానిలో కొన్ని మార్పులు చెయ్యడానికి అంగీకరిస్తామని సంఘ్ పరివార్ ప్రకటించి వుండవచ్చు కూడ. దాని ప్రధానమైన లక్ష్యం రాజ్యాంగంలో పొందుపర్చబడిన అందరూ సమానులేనన్న నియమం. ఎం.ఎస్. గోల్‌వాల్కర్ "We or our Nationalhood Defined" అనే రచనలో భారతీయ సమాజంలో కొన్ని వర్గాలకు హక్కులు నిరాకరిస్తామని ప్రతిపాదించినాడు. అవే మైనారిటీ వర్గాలు. అదే వారిలో ద్వేష భావాన్ని పెంచింది. ఒక దళితుని నీడ బ్రాహ్మణుని శరీరంపైపడి, ఆ దళితుడు తీవ్రంగా శిక్షించబడిన స్వర్ణ యుగంలోకి భారతదేశం తిరిగి రావాలి. ఒక మ్లేచ్ఛుడు ఒక స్వచ్ఛమైన ఆర్యుని కంట పడకుండా వెళ్ళిపోవాలి. మహిళలు ఎక్కువ మంది పిల్లలను కనాలి. కొన్ని నెలల క్రితం బ్రహ్మ చారిగా వున్న సాధువు హిందూ మహిళలు ఒక్కొక్కరు 10 మంది పిల్లలను కనాలని అనడం మనం వినలేదా? లేక అది మాట్లాడింది తాలీ బానా? ఏది ఏమైనా, మీ రాజకీయాల కోసం రెండు సహస్రాబ్దాల వయస్సున్న ఒక పవిత్ర గ్రంథం పునఃపరీక్షింపబడుతుంది? అదేనా చరిత్ర తిరిగి వేరే విధంగా వ్రాయబడబోవడం?

చరిత్ర తిరిగి వ్రాయబడడం గురించి మాట్లాడటం అంటే మనుస్మృతి పున: పరీక్షింపబడడంలో భాగమే. అది కూడ మహిళలు యింటికే పరిమితం కావాలన్న ఆర్.ఎస్.ఎస్. భావజాలానికి అనుగుణంగా వుంటుంది. ఆర్.కె.సింగ్ ఈ విధంగా పేర్కొంటాడు: "మనుస్మృతిని పున: పరీక్షించడంలో వున్న ఉద్దేశ్యం నాకు తెలియదు. ఏ రచన యొక్క ఔచిత్యానికైనా, అది రచించబడిన సమయం, స్థలం మరియు పరిస్థితులను దృష్టిలో వుంచుకోవలసి వుంటుంది. మానవ సమాజ పరిణామ క్రమం మరియు సామాజిక విలువలు ఒక శక్తివంతమైన విధానం. ఒక రచన యొక్క ఔచిత్యం ఆ దృష్టి కోణంలో చూడబడాలి. మీరు దయానంద సరస్వతి లేదా సత్యార్థ ప్రకాష్‌ల రచనలను చదవగలిగితే, తప్పుడు భావనలు సృష్టించే పదాలు జొప్పించబడడం, అనేక వ్యాఖ్యానాలు, ప్రతీది మిగిలిన వాటితో వైరుధ్యం కలిగి వున్నదన్న విషయం మీకు అర్థం అవుతుంది. నేడు మనుస్మృతికి హేతుబద్ధమైన వ్యాఖ్యానాలు అవసరం. శతాబ్దాలుగా కొన్ని పదాలు మరియు కొన్ని ఉదాహరణలు మార్చబడినాయని మనం అర్థం చేసుకోవాలి. అనేక మత గ్రంథాలు నోటిమాట ద్వారా వారసత్వంగా వచ్చినాయి. దయానంద సరస్వతి కూడ ఈ రచన యొక్క కల్పనాశక్తిని సవాల్ చేసినాడు. దాని నూతనరీతికి ప్రాముఖ్యత సాధించాలంటే, అది విద్యాధికుల చేత రూఢీ చేయబడవలసి వున్నది. మనకు అవసరం వున్నటువంటిది నిష్పక్షపాతంగా, వస్తుగత అధ్యయనం ద్వారా మరియు సామాజిక చరిత్రకారులు మరియు ప్రఖ్యాత విద్యాధికులచే పూర్తిగా పరిశోధించబడింది అయి వుండాలి.

ఈ రచన డా. బి.ఆర్.అంబేద్కర్‌చే బహిరంగంగా 1927 డిసెంబర్‌లో తగులబెట్టబడింది. ఈ మధ్యనే ఎ.బి.వి.పి. గతంలో సభ్యులుగా వున్న విద్యార్థులు, జె.ఎన్.యు.లో జరిగిన సంఘటనలో బిజెపి తీరుకు నిరసనగా ఆ పుస్తకాన్ని తగులబెట్టినారు.

**అనువాదం: బోడపట్ల రవీందర్**

అనుభవాలు

# పార్టీ కుటుంబాల సమ్మేళనం

**సిహెచ్. కృష్ణారావు**



రచయిత మేడ్చల్ జిల్లా కమిటీ సభ్యులు

ఉద్యమంలో పని చేస్తున్న పార్టీ కుటుంబాల మధ్య సంబంధాలు మెరుగు పరచుకోవాలని భావిస్తుంటాం. అందులో భాగంగా ఇటీవల తెలంగాణా రాష్ట్రం, మేడ్చల్ జిల్లాలో పార్టీ, ప్రజాసంఘాల కార్యకర్తల కుటుంబాల సమ్మేళనాలు (పిక్‌నిక్స్) 2 సార్లు జరిగాయి. అందరూ ఒక చోట చేరి, కుటుంబాలుగా అందరికి పరిచయాలు చేసుకున్నారు. ఉదయం నుండి సాయంత్రం వరకూ ఆట పాటలతో కుటుంబాల మధ్య సాన్నిహిత్యం పెరిగింది. కుటుంబ జీవన విధానంపై అనేక అంశాలు చర్చకు వచ్చాయి. ఒకరి అనుభవాలను మరొకరు తెలుసుకున్నారు. కుటుంబంలో ప్రజాస్వామిక వాతావరణం, పద్ధతులు మెరుగు పరచుకోవాలన్న ఆలోచనలను రేకెత్తించింది.

భార్యా, భర్తలు ఒకొర్నొకరు పిలుచుకోవటంలో తేడాలు చర్చకు వచ్చాయి. మగవారు మహిళలను కొందరు పేరుపెట్టి, మరికొందరు ఓయ్, నిన్నే, ఏమేవ్ లేదా శబ్దాలతో పిలుస్తున్నారు. ఆడవారు ఏమండీ, ఏమయ్యోయ్, మిమ్మల్నే లేదా పిల్లల ద్వారా నాన్నని పిలవమని చెప్పటం జరుగుతున్నది. ఒకొర్నొకరు గౌరవించుకునేలా వారికున్న పేర్లతోనో,లేదా తమకు నచ్చిన ముద్దు పేర్లతోనో పిలుచుకునే పద్ధతులు బాగుంటాయని చర్చల్లో వచ్చింది. భార్యా భర్తలు పిలుపుల్లో అనుసరించే తేడాల ప్రభావం పిల్లలపై ఉంటుందని చెప్పారు. ఆడ, మగ మధ్య అసమానతల ఆలోచనలే పిల్లల్లోనూ బలపడతాయన్న విషయం చర్చలో వచ్చింది.

భార్యా/భర్త ఉద్యమానికి లేదా ఇంటికి సంబంధించి రోజులో చేసిన పనుల గురించి ఒకరికొకరు చెప్పుకొవటం తక్కువగా ఉంటున్నదని చెప్పారు. ఎవరు చేసిన పని వారికి ప్రాధాన్యతగా అనిపించటం, ఆ పనుల్లో ఎదుర్కొనే ఇబ్బందులు ఎదుటి వారికి తెలియకపోవటం జరుగుతున్నదని చర్చల్లో వచ్చింది. చుట్టూ జరుగుతున్న విషయాలపై ఒకరి నుండి మరొకరు అవగాహన పెంచుకునే అవకాశం ఉండటం లేదని చెప్పారు. జీవిత భాగస్వామితో అవకాశం ఉన్నవరకు చేసే పనులను ఎప్పటికప్పుడు 'షేర్' చేసుకోవటం వలన ఇద్దరి మధ్య అవగాహనలో గ్యాప్ లేకుండా ఉంటుందని చెప్పారు. పిల్లలతో కూడా రెగ్యులర్‌గా 'షేర్' చేసుకోవటం వలన పిల్లలు స్వేచ్ఛగా మనసు విప్పి మాట్లాడటానికి, మన భావాలు- లక్ష్యాల పట్ల వారికీ అవగాహన కల్గటానికి ఉపయోగపడుతుందని చర్చకు వచ్చింది. కొందరు తమ కుటుంబాల్లోని పిల్లలు పోటీ పరీక్షల్లో మంచి ర్యాంకులు, ఉన్నతమైన కోర్సుల్లో సీట్లు పొందిన విషయాలు చెప్తుంటే అందరూ చప్పట్ల మోతల్తో అభినందనలు తెలిపారు.

ఇంటి ఆదాయం ఖర్చులు విషయంలో పిల్లలను కూడా భాగస్వాములను చేయటం చర్చకు వచ్చింది. భాగస్వాములు అవటం వల్లన ఇంట్లో అవసరాల ప్రాధాన్యతను బట్టి, వచ్చే ఆదాయాన్ని ఖర్చు చేయటం అందరికి అలవాటు అవుతుందని చెప్పారు. అవసరాలను గుర్తించటం లేదనే కోపం, లేని దాన్ని పొందలేక పోతున్నామనే అసంతృప్తి వచ్చే అవకాశం ఉండదని చెప్పారు. డబ్బువిలువ, ఖర్చు చేసే పద్ధతిపై చిన్నతనం నుండి అవగాహన పెరుగుతుందని చెప్పారు. ఇతరులను చూస్తున్నప్పుడు వారు వాడే వస్తువులు సౌకర్యాలు తమకూ ఉండాలని కోరుకోవటం సహజం కదా అన్న విషయం చర్చకు వచ్చింది. తమ చుట్టూ జరుగుతున్న విషయాలపై పిల్లలతో తల్లిదండ్రులు చర్చిస్తుంటేనే వారికి అవగాహన ఉంటుందని చర్చల్లో వచ్చింది. కనీస అవసరాలు లేని ప్రజలు ఎందరో ఉన్నారు. అవసరాలు, తీర్చుకోవటానికున్న అవకాశాలపై అవగాహన వలనే పిల్లలు అర్థం చేసుకుంటున్నారని తమ అనుభవాల్ని చెప్పారు.

ఇంట్లో పని-గిన్నెలు తోమటం నుండి చంటిపిల్లలకు కడగటం వరకూ ఏదైనా పనిగా గుర్తించాలన్న విషయం చర్చకు వచ్చింది. స్త్రీ పురుషులకు సమాన హక్కులు ఉండాలని పోరాడుతున్నాం, మరి ఇంట్లో అమలు చేయని వాటిపై బయటవారికి చెప్పలేమన్న విషయాలపై మాట్లాడారు. ఇంటి పని చేయాలన్నది నిజమే గాని సమయం ఉండదనే సాకు మగవారు ఎక్కువగా చెప్పతుంటారని చర్చల్లో వచ్చింది. ఉద్యమంలో బాధ్యత, పని రీత్యా ఎక్కువ సమయం కేటాయించలేక పోవచ్చు, కాని ఇంటి పనికున్న విలువను గుర్తించి, అవకాశం ఉన్న మేరకు భాగస్వాములు అవటం అవసరమని చెప్పారు. ఆ విధంగా ఉంటున్న కుటుంబాల్లో భార్యాభర్తల మధ్య అవగాహన, సహకారం బాగా ఉంటున్నదని చర్చల్లో వచ్చింది. ఇంట్లో ప్రత్యక్షంగా గమనించే పిల్లలపై కూడా ఈ ప్రభావం ఎంతో ఉంటున్నదని చెప్పారు. పితృస్వామిక భావజాలం అలవడకుండా, శ్రమకున్న విలువను గుర్తించేలా చేస్తున్నదని చెప్పారు. తమ పరిసరాలోన్ని ఇళ్ళల్లో జీవిత భాగస్వాములకు తమకున్న తేడాను గమనించి భార్య / భర్తల పనిపై గౌరవం పెరుగుతుందని చెప్పారు. సహజంగానే పార్టీ పైనా, సిద్ధాంతం పట్లా నమ్మకం పెరుగుతుందని చర్చల్లో వచ్చింది.

ఇంట్లో ఆడపిల్ల రజస్వల అయినపుడు ఫంక్షన్లు, మగపిల్లలకు పంచెలు పెట్టడం, సాంప్రదాయ పద్ధతుల్లో పెళ్ళిళ్ళు, మరణించినపుడు- శవదహన కార్యక్రమాలు, గుండు చేయించుకోవటం, పెద్దలకు బియ్యం, తద్దినాలకు పిండాలు పెట్టడం,మంచిరోజులు, జాతకాలు మొ॥వి పాటిస్తుంటే మన కృషితో సమాజం మారుతుందన్న విశ్వాసం ఎట్లా కల్గుతుందన్నది చర్చకు వచ్చింది. ఈ మూఢనమ్మకాలు, మూఢవిశ్వాసాల మూలాలు, కొనసాగుతున్న కారణాలపై అవగాహన ఉన్న కుటుంబాల్లో, భిన్నంగా ఉండటానికి కావాల్సిన ధైర్యం, ఆత్మావిశ్వాసం ఉంటున్నాయని చెప్పారు. నల్గురూ ఏమనుకుంటారోనన్న భావన, అందరిలాగా చేస్తేనే మనకూ గౌరవం ఉంటుందన్న

(మిగతా 27వ పేజీలో)

**అంతర్జాతీయం**

# ఆఫ్ఘన్ విధ్వంసానికి పూనుకున్న అమెరికా

**విజయ ప్రసాద్**

ఆఫ్ఘనిస్థాన్‌తో తనకున్న సుదీర్ఘ అనుబంధాన్ని అమెరికా నిరూపించుకోవలసిన తరుణం ఆసన్నమైంది. తాలిబన్లు తిరిగి అధికారం లోకి వస్తే అమెరికాకు అదో బలమైన ముష్టి ఘాతం అవుతుంది. దీనిని నిరోధించటం కోసం ఆఫ్ఘనిస్థాన్ నాశనంతో పాటు ఏం మేయటానికైనా అమెరికా సిద్ధంగా ఉంది.

ఆఫ్ఘనిస్థాన్, అమెరికా యుద్ధం ఆరంభమై 16వ సంవత్సరంలోకి ప్రవేశించింది. ఈ సుదీర్ఘ యుద్ధంలో అమెరికా, దాని మిత్రదేశాలు 3 వేలకు పైగా సైనికులను కోల్పోగా, అధికారిక లెక్కల ప్రకారం లక్షా యాభై వేల మందికిపైగా ఆఫ్ఘన్ ప్రజలు తమ ప్రాణాలు కోల్పోయారు. పైగా, ఇది నిజంగా హాస్యాస్పదం. ఎందువలనంటే ఉనామా (యునైటెడ్ నేషన్స్ అసిస్టెన్స్ మిషన్ ఇన్ ఆఫ్ఘనిస్థాన్ యుఎన్ఎయమ్ఎ) పరిశీలన ప్రకారం అధికారిక లెక్కల్లోని మహిళల, చిన్నారుల మరణాల శాతం ఇంకా అధికంగా ఉంటుంది, ప్రధానంగా ఆకాశమార్గం నుండి వేయబడుతున్న బాంబుల వర్షం వలన లెక్కలేనంత మంది చనిపోతున్నారు. ఆఫ్ఘన్ వారి అధికారిక లెక్కల ప్రకారం యుద్ధం వలన చనిపోయిన వారు 10,00,000 కు పైగా ఉంటారు. మానవ మృత్యుగంటలు అధికారిక గణాంకాల కన్నా గణనీయంగానే ఉన్నాయి. అమెరికా ఆఫ్ఘనిస్తాన్‌ల మధ్య జరుగుతున్న ఈ సంఘర్షణల వలన 2016లో దాదాపు ఐదు లక్షల మంది ప్రజలు తమ స్వగ్రామాల నుండి తరలిపోయారు. 2008 నుండి తరలిపోతున్న ప్రజానీకం లెక్కల్లో చూసినట్లయితే ఇది అత్యధికం. ఆఫ్ఘనిస్థాన్‌లోని మొత్తం ప్రజానీకం 3.20 కోట్లమందికాగా, ఈ సంఘర్షణల వలన 20,00,000 మంది స్థాన చలనం చెందారు. గత నలభై సంవత్సరాలుగా జరిగిన యుద్ధాల ఫలితంగా 30,00,000 పైగా శరణార్థులు దేశంలో మిగిలారు. ఈ సంవత్సరం మే మాసం నాటికి 90,000 మంది ప్రజలు స్థానచలనం చెంది, వేరు వేరు ప్రాంతాలకు చెల్లా చెదురై పోయారు.

తాలిబన్ల యొక్క "స్ప్రింగ్ అఫెన్స్" ఒక్కసారిగా భళ్లు మంటూ ప్రారంభమైంది. దానికి మూలం ఆఫ్ఘనిస్థాన్ ఉత్తర తీరాన వున్న బాల్క్‌లోని ఆఫ్ఘన్ నేషనల్ ఆర్మీ 209వ సైనిక స్థావరంలో కొందరు తాలిబన్ ఫైటర్లు చొరబడి 140 మంది ఆఫ్ఘన్ సైనికులను హతమార్చారు.

ప్రపంచంలోనే అతిపెద్ద అణురహిత బాంబుగా, "మదర్ ఆఫ్ ఆల్ బాంబ్స్" (యంఒఎబి)గా ఖ్యాతి గాంచిన 9,798 కేజీల బాంబును అమెరికా ప్రయోగించి భయంకరమైన విధ్వసాన్ని సృష్టించిన వారం తర్వాత వెను వెంటనే జరిగిన దాడి అది. ఈ బాంబు అసద్‌ఖేల్ గ్రామంలో పేలింది. 94 మంది ఇస్లాం సైనికులు మరణించారని ప్రకటించింది. 15,00,000 మంది ప్రజలు నివశిస్తున్నట్లుగా చెప్పబడుతున్న ఆ గ్రామంలోకి కనీసం విలేకర్లను సైతం అనుమతించలేదు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ నిర్ణయం 'మదార్ – ఇ– బాంబ్– హ'ను నాశనం చేయాలన్న ఆలోచనను తాలిబన్లు వ్యతిరేకించడం వలన జరిగిన ఉత్పాతం ఇది. ఒక విధంగా చెప్పాలంటే, ఏం చేసినా నోరెత్తి కూడదన్న హెచ్చరిక. బాల్క్ పై జరిగిన దాడి ఈ కోవలోనిదే! ఆఫ్ఘనిస్థాన్‌లోని 40 శాతం ప్రాంతం తాలిబన్ల ఆధీనంలోనే ఉంది. ఈశాన్య ప్రాంతంలోని హెల్మండ్ ప్రావిన్స్, ఉత్తర పాశ్చాత్య ప్రాంతమైన కాందహార్, జాబుల్ ప్రాంతం, మరియు ఉరుజ్గన్ ప్రాంతం వీరికి బలమైన స్థావరాలుగా ఉన్నాయి. అతి త్వరలోనే వీరి దళాలు దక్షిణ ఆఫ్ఘనిస్థాన్‌కు కూడా స్వాధీనం చేసుకుంటాయి. అపుడు పాకిస్థాన్ సరిహద్దుల పొడవున ఉన్న దేశ భూభాగం మొత్తం వీరి ఆధీనంలోకి పోతుంది. తాలిబన్ నాయకులను హత్య చేయటం వలన ఏ విధంగానూ ఆఫ్ఘన్ సైన్యాన్ని, నార్త్ అట్లాంటిక్ టీటీ ఆర్గనైజేషన్ (నాటో) అనుబంధ దేశాల సైన్యాన్ని ఎదుర్కొనే తాలిబన్ శక్తిని ఏ మాత్రం తగ్గించడం లేదు.

అమెరికా ఏమిచేసినప్పటికీ ఆఫ్ఘనిస్థాన్ రాజకీయ, భద్రతా వ్యవస్థ 2018సం౹౹ కల్లా కూలిపోతుందని" అమెరికా నేషనల్ ఇంటలిజెన్స్ డైరెక్టర్ డాన్ కోట్స్ అమెరికా సెనేట్‌లో ప్రకటించాడు. అష్రఫ్ ఘనీ ప్రభుత్వం, ఆ ప్రభుత్వ సారధ్యంలోని ఆఫ్ఘన్ నేషనల్ ఆర్మీ అమెరికా ప్రయోజనాలు కాపాడలేదని ఆయన ఉద్దేశ్యం. తాలిబన్లు విజయాలు సాధిస్తారని, స్ప్రింగ్ అఫెన్సివ్ ద్వారా ఒక పట్టణాన్ని ఆక్రమించుకోవటం ద్వారా ఎత్తుగడల రీత్యా తమ స్థితిని బలపరచు కుంటారని చెప్పాడు. ఆఫ్ఘనిస్థాన్ లో అమెరికా తరుపున పని చేస్తున్న ప్రభుత్వ



రచయిత ప్రముఖ రాజకీయ విశ్లేషకులు

కమాండర్, ఆర్మీ జనరల్ "జాన్ నికోల్సన్" వేల మంది అమెరికా సైనికుల అవసరం ఆఫ్ఘనిస్తాన్ లో ఉందని చెప్పాడు. వెల్లడైన సమాచారం ప్రకారం 3 వేల మంది నుండీ 5 వేలమంది సైనికులు ఆఫ్ఘని స్థాన్‌కు వెళ్ళారు. ఇది ఈ సంవత్సరం మే 25న నాటో బృందాలలో ట్రంప్ ప్రసంగానికి ఖచ్చి తంగా ఒక మాసం ముందు జరిగింది. ఆఫ్ఘని స్థాన్‌కి అదనపు బృందాలను పంపడానికి ఆస్ట్రేలియా ప్రధాన మంత్రి "మాల్కమ్ టర్న్‌బెల్" తన సుముఖత వ్యక్తం చేశాడు. 2014 నాటికే ఆఫ్ఘనిస్థాన్‌లో తన యుద్ధ కార్యకలాపాలను నాటో ముగించింది. ప్రధానంగా అమెరికా గాకుండా మిగిలిన కొన్ని సభ్య దేశాలకు ఆఫ్ఘనిస్థాన్‌ను ఈ విధంగా ఆక్రమించడంలో కొన్ని అభ్యంతరాలున్నాయి. జర్మనీకి చెందిన ఏంజెలా మెర్కెల్, బ్రిటన్‌కి చెందిన థెరిసా మే ఈ ఆక్రమణ విధానానికి వ్యతిరేకం. అంతేగాక ఇరు దేశాలల లోనూ ఈ సంవత్సరం ఎన్నికలున్నాయి. ఆఫ్ఘని స్థాన్‌తో అమెరికా చేసే యుద్ధ ఫలితం ఎన్నికలలో ప్రతిఫలిస్తుంది.

**యునైటెడ్ స్టేట్స్‌లో నిశ్శబ్దం**

2016లో అమెరికా అధ్యక్ష పదవికి జరిగిన ఎన్నికలకు ముందు ట్రంప్, హిల్లరీ క్లింటన్‌లు ఆఫ్ఘనిస్థాన్‌లో అమెరికా చేస్తున్న యుద్ధాన్ని గురించి ప్రస్తావించలేదు. యుద్ధం అమెరికా కోశాగారంపై సంవత్సరానికి కనీసం 23 బిలియన్ డాలర్ల భారం వేస్తున్నది. పునర్నిర్మాణానికి అదనంగా మరో 117 బిలియన్ డాలర్ల వ్యయం అవుతుంది. పునర్నిర్మాణానికి ఖర్చు చేస్తున్న 117 బిలియన్ డాలర్లలోని 61 శాతం, అనగా 71 బిలియన్ డాలర్లు ఆఫ్ఘన్ నేషనల్ ఆర్మీని ఏర్పాటు చేయడానికే ఖర్చు చేస్తున్నారు. 2010వ సంవత్సరంలో ఉన్నట్లుండి లక్షమంది సైనికులను తీసుకుచ్చినప్పటికీ తాలిబన్లను నిరోధించడంలో అమెరికా అపజయం పాలయ్యింది.

2014వ సంవత్సరానికల్లా అమెరికా నిశ్శబ్దంగా తన వ్యూహాన్ని మార్చుకుంది. ఆనాడు ఈ వ్యవహారానికి సంబంధించి చాలా తక్కువ

**"తాలిబన్లు చేసిన విధ్వంస కాండ ఫలితంగా బల్ఖ్ ప్రాంతంలో నాశనమై పునర్నిం చబడిన విద్యాలయాలలో ఏ సమయంలో చూసినా విద్యార్థుల సంఖ్య కేవలం 30 శాతంగానే ఉంటున్నదని సిగార్ సభ్యబృందం పేర్కొంది. ఉపాధ్యాయులు రావడం లేదు. పునఃనిర్మించిన పాఠశాలల భవంతులు "వానకే" కరిగి పోతున్నాయి. గోడలు, పైకప్పులు ధ్వంస మై విరిగిపోయి ఉండటం కూడా ఈ బృందం గమనించింది."**

చర్చ జరిగింది. ఇరు దేశాలకు జరిగిన నష్టం అసామాన్యం. జనాల ధన, ప్రాణ నష్టాలు భారీ స్థాయిలోనే జరిగినప్పటికీ, ఎన్నికల సమయంలో ఈ విషయంపై బహిరంగ చర్చలు, ప్రసంగాలు ఎక్కడా వినిపించలేదు. ధన నష్టం జరిగి పోయి నా ఎక్కడా వాస్తవ పరిస్థితుల పట్ల నిశ్శబ్దమే తప్ప, చర్చల్లేవు.

జరిగిన ధన నష్టంపై "సిగార్" అనబడే స్పెషల్ జనరల్ ఫర్ ఆఫ్ఘనిస్థాన్ రి కనస్ట్రక్షన్ ఈ వ్యవహారంపై 35 నివేదికలను సమర్పిం చాడు. పునర్నిర్మాణంలో జరిగిన అవినీతి, అవకతవకలు, హింసపై అస్పష్టమైన నివేదికలు, నామమాత్రపు పునర్నిర్మాణం తప్ప, ఖర్చు అయి న ధనానికి సరిపడా పునర్నిర్మాణం జరగలేదని స్పష్టీకరించాడు. ఈ ధనంతో నిర్మించినట్లుగా చెప్పబడుతున్న రహదారులు, విద్యాలయాలు, ఆరోగ్య కేంద్రాలు, అత్యంత చౌకబారుగా, నాణ్యతాలోపాలతో నిర్మించబడ్డాయి. హామీ లిచ్చిన తీరుకు అమలు పరిచిన వైనానికి ఎక్కడా పొంతన లేదు. తాలిబన్లు చేసిన విధ్వంస కాండ ఫలితంగా బల్ఖ్ ప్రాంతంలో నాశనమై పునర్నిం చబడిన విద్యాలయాలలో ఏ సమయంలో చూసినా విద్యార్థుల సంఖ్య కేవలం 30 శాతంగానే ఉంటున్నదని సిగార్ సభ్యబృందం పేర్కొంది. ఉపాధ్యాయులు రావడం లేదు. పున:నిర్మించిన పాఠశాలల భవంతులు "వానకే" కరిగి పోతున్నాయి. గోడలు, పైకప్పులు ధ్వంస మై విరిగిపోయి ఉండటం కూడా ఈ బృందం గమనించింది.

మాదక ద్రవ్యాలు, నల్లమందు నిరోధంకై వ్యతిరేకంగా గంజాయి సాగును నిరోధించటం కోసం అమెరికా ఖర్చు చేసిన 8,500 కోట్ల డాలర్లు వృధా అయాయి. 1.56 బిలియన్ డాలర్ల విలువైన ఈ మాదక ద్రవ్యాల వ్యాపారం ఆఫ్ఘనిస్థాన్ స్థూల జాతీయ ఉత్పత్తిలో 7.4 శాతం. సిగార్ తన నివేదికలో వెలువరించిన మరో అంశం 2016 ఏప్రియల్ నాటికి మాదక ద్రవ్యాల వ్యాపారం 43 శాతానికి పెరిగింది. అంటే మాదక ద్రవ్యాల నిషేదమన్నది గాలిలో కొట్టుకుపోయింది. నల్లమందు పంటల పెంప కం 10 శాతం పెరిగింది. ఇది మరీ ముఖ్యంగా తాలిబన్ల అదుపులో నున్న హెల్మండ్, కాందహార్, ఉర్జుగాన్, జబూల్ ప్రాంతంలోనే పెరిగింది. తాలిబన్లకు ఆదాయంలో 60 శాతం ప్రధానంగా గంజాయి/నల్లమందు వ్యాపారం ద్వారానే సమకూరుతుందని అమెరికా స్వయం గా అంగీకరిస్తున్నది. ఇక్కడ మరో ముఖ్యమైన విషయం. 'ప్రపంచంలోని హెరాయిన్ వ్యాపా రంలో 80 శాతం ఆఫ్ఘన్ గంజాయి వలనే సాగుతుంది.' ఈ వ్యాపారాన్ని నిషేధించ డానికి గానీ, నిరోధించడానికి గానీ ఎలాంటి ప్రత్యేక వ్యూహం కన్పించడం లేదు.

సిగార్ ప్రస్తావించిన మరో ప్రధానాంశం ఈ అవినీతి మొత్తం ఆఫ్ఘన్ ఆర్మీలోనే కేంద్రీకృత మై ఉంది. 2017 సంవత్సరం మార్చి 28న ఆఫ్ఘన్ ఆర్మీ మంత్రిత్వశాఖ ఆధారంగా 1,394 మంది అధికారులను అవినీతి కారణంగా సస్పెండ్ చేసింది. 2016లో 35 శాతం మంది 6,800–రక్షణదళాలలోని వారు చనిపోయారు. రక్షణదళాలలో ప్రతి సంవత్సరం 35 శాతం మంది తిరిగి సర్వీస్‌లోనికి రావటం లేదు. ఆఫ్ఘన్ సైన్యం తీవ్రమైన సమస్యల్లో ఉందని సిగార్ చెబుతున్నది. తగిన ఆయుధాలు లేకపోవటం, పరాజయాలు, తరచుగా భూభాగా లను, జెల్లా కేంద్రాలను కోల్పోవటం, అవినీతి, నిరక్షరాస్యత, అధికారుల అసమర్థత, ఉన్నతశిక్షణ పొందిన ప్రత్యేక బలగాలపై ఎక్కువగా ఆధార పడటం తదితరాలు ఇందుకు కారణాలుగా ఉన్నాయి.

పరిస్థితులు ఎంత హీనస్థితికి దిగజారా యంటే, ఆఫ్ఘన్ ప్రభుత్వం గుల్బుద్దీన్ హెక్మత్యార్‌ని రంగంలోకి దింపేంత... 1992 నుండి 1996 మధ్య కాలంలో హిజబ్ ఈ ఇస్లామీ ద్వారా 'కాబూల్ హంతకుడు'గా, మానవ హక్కులను పదేపదే ఉల్లంఘించిన హీనుడిగా ఖ్యాతి గాంచిన వ్యక్తి గుల్బుద్దీన్.... యుద్ధం, రక్తం ఇతని సహజ వాంఛలు. ఆఫ్ఘన్ ప్రభుత్వం అనివార్యంగా అలాంటి వ్యక్తిపై ఆధారపడి, అతన్ని ఆహ్వానించే స్థితికి పరిస్థితులు దిగజారి పోయాయి. ఆఫ్ఘనిస్థాన్‌లో జరుగుతున్న సామా న్య ప్రజల మరణాలను గురించి చర్చించటం కోసం ఉగుల్బుద్దీన్ హెక్మత్యార్ మే 13వ తేదీన మాజీ అధ్యక్షుడు హమీద్‌కర్జాయ్‌తో సమావేశం అయ్యాడు. తన పాలన చివరి కాలంలో కర్జాయ్ అమెరికా వ్యవహరిస్తున్న తీరును విమర్శించటం ప్రారంభించాడు. రాత్రిపూట విమానాల ద్వారా చేస్తున్న బాంబుదాడులు తీవ్రవాదుల కన్నా ప్రజల ప్రాణాలనే ఎక్కువగా తీస్తున్నాయని చెప్పాడు. తమదేశంపై యంఒఎబిని ప్రయోగిం చటాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్న వారిలో కర్జాయ్ ఒకరు. అంతేగాక "ఇలాంటి బాంబుల ప్రయో గం అత్యంత దుర్మార్గమైనదని, అమాయకపు ప్రజలపై ప్రయోగించి ప్రాణాలు తీయడం అమానుషమని, పర్యావరణానికి అత్యంత ప్రమాదకరమని, ప్రజల జీవితాలు, వృక్ష సంప ద, నీరు, భూమి అన్ని ఈ విధ్వంస చర్యల వలన విషతుల్యంగా మారిపోయామని" తన నిరసనను తీవ్రస్థాయిలోనే తెలిపాడు. ఖర్జాయ్ మరియు హెక్మత్యార్‌ల సమావేశం కాబూల్ రాజకీయాలలో అమెరికా వ్యతిరేకశక్తులు రూపొందటానికి దారితీస్తుంది.

ఈ నేపథ్యంలోనే తమ దేశం నుండీ అధిక సైనిక దళాలను ఆఫ్ఘనిస్థాన్ పంపాలని వైట్‌హౌస్ నుండీ ట్రంప్ భావించాడు. సైనికదళాలను పెంచటాన్ని వైట్‌హౌస్‌లో "మాక్ మాస్టర్ యొక్క యుద్ధం"గా వర్ణించేవారు. ఆఫ్ఘనిస్థాన్ విషయంలో దళాలు విఫలమైనట్లయితే నేరం తనపై మోపుతారని, జయప్రదం అయితే "ట్రంప్ విజయం" విజ యం సాధించాడంటారని అతను భావించాడు.

ప్రభావం కాబూల్ వైపు వస్తున్న తాలి బన్లపై 5,000 మంది సైన్యం చూయించే ప్రభావం పరిమితంగానే ఉండవచ్చు. మళ్లించే ప్రయత్నం చేస్తుంది. అమెరికా అనుసరిస్తున్న యుద్ధ విధానం సామాన్య ప్రజల కష్టాలను పెంచుతుంది. ఆఫ్ఘన్ జాతీయసైన్యం దిగజారి పోవటం వలన దానని ప్రజలు విశ్వసించే పరిస్థితి లేదు. అత్యంత క్రూరంగా పాలించటం వలన గత 20 సంవత్సరాలుగా చట్ట విరుద్ధ సంస్థగా మారిన తాలిబన్లు ఇపుడు ఆఫ్ఘనిస్థాన్‌కు స్థిరత్వాన్ని తీసుకురాగల ఏకైకశక్తిగా రంగంలో ఉన్నారు. దీని పరిణామాలు అమెరికా నిఘా వర్గాలకు స్పష్టత నిచ్చేశాయి. తాలిబన్ల పునరా గమనమం అమెరికా ప్రతిష్టకు, ముఖ్యంగా వియత్నాంలో మిలటరీ పరాజయం తర్వాత అతి పెద్దదెబ్బ. దానిని నివారించటం కోసం ఆఫ్ఘనిస్థాన్ నాశనంతో సహా ఏ చర్యనైనా తీసుకోవటానికి అమెరికా సిద్ధమౌతున్నది.

**(అనువాదం: శమంతకమణి)**

# కార్మికోద్యమాలు పునరుజ్జీవం పొందుతున్నాయి

**సందేహాలు సమాధానాలు**



**- బి.వి.రాఘవులు**

**ప్రశ్న : గౌరవనీయులు బి.వి. రాఘవులుగారికి నమస్కారములు... నేను ప్రజాశక్తి దినపత్రికలో ప్రభాత్ పట్నాయక్‌గారు రాసిన 'ప్రపంచీకరణపై పెరుగుతున్న ప్రతిఘటన' వ్యాసం చదివాను. ఈ వ్యాసం ఆఖరిలో వారు యిలా రాశారు. 'కార్మికవర్గం ప్రతిఘటించే శక్తిని కోల్పోతే, అది జనాభాలోని యితర వర్గాలలోకి వ్యాపిస్తుంది. దానితో సాధారణంగా ఉండే వర్గ ప్రతిఘటన బలహీనపడుతుంది' అని రాశారు. ఇలా జరగ దానికి గల కారణాలలో కార్మికవర్గం వర్గ చైతన్యవంతం కానందువల్లనా? లేక ఆర్థిక ఇబ్బందులవల్లనా? అన్నది నాకు అర్థం కాలేదు. ఆయన రాసిన ఈ కొద్ది విషయంలో విశాలమైన భావం ఉందనిపించి మీకు రాస్తున్నాను. దయచేసి వివరించగలరు?**

**– ఇలిపిల్ల సూర్యనారాయణ, విజయవాడ.**

సమాజంలోని అన్ని వర్గాలు, బృందాల కన్నా కార్మికవర్గం అత్యంత సమరశీలమైన విప్లవకరమైనదిగా, వర్గరహిత సమాజాన్ని సాధించడానికి ముందుండి కృషి చేయగలదిగా మార్క్స్ చెప్పిన విషయం మనకు తెలుసు. అందుకే కమ్యూనిస్టు ప్రణాళిక చిట్టచివరన ప్రపంచకార్మికులారా! ఐక్యం కండి. పోరాడితే పోయేదేమీ లేదు బానిస సంకెళ్లు తప్ప అని పిలుపునిచ్చారు. అటువంటి కార్మికవర్గ శక్తి కారణాంతరాల వల్ల ఈ మధ్యకాలంలో బలహీన పడింది. కార్మికవర్గం క్రియాశీలత కోల్పోతే దాని ప్రభావం ఇతర తరగతుల మీద, వర్గాల మీద తప్పకుండా పడుతుంది. కార్మికవర్గం వీరోచితంగా పోరాడుతున్నపుడు ఇతర పీడిత వర్గాలు, అణగారిన తరగతులు ఉత్తేజాన్ని పొంది ఉద్యమాల్లోకి వస్తాయి. అలాగే కార్మికవర్గం వెనుకంజ వేసినపుడు దాని దుష్ప్రభావం ఆయా వర్గాలు, తరగతులపై కూడా ఉంటుంది. ప్రభాత్‌పట్నాయక్ తన వ్యాసంలో ఈ విషయాన్నే మీరు ప్రస్తావించిన సందర్భంలో చెప్పారు.

ఆధునిక చరిత్రలో కార్మికవర్గం వీరోచితంగా పోరాడిన సందర్భాలున్నాయి. ఎదురు దెబ్బలు తగిలి వెనుకంజ వేసిన సందర్భాలున్నాయి. అయితే వెనుకంజ తాత్కాలికమే. ఎందుకంటే పెట్టుబడిదారీ విధానం యొక్క స్వతస్సిద్ధ లక్షణం దోపిడీ చేయడమే. అదనపు విలువ కోసం కార్మికవర్గంపై దోపిడిని నిరంతరం తీవ్రం చేస్తుంది. లాభం కోసం ఈ నిరంతర తపన పెట్టుబడిదారీ విధానాన్ని సంక్షోభం లోకి నెట్టడం కూడా అనివార్యం. మార్క్స్ కాలం నుండి ఈనాటి వరకు పెట్టుబడిదారీ విధానం ఎన్నో విపత్కర సంక్షోభాలను ఎదుర్కోవడం చూశాం. తాజాగా 2008లో అమెరికాలో ప్రారంభమైన సంక్షోభం ప్రపంచాన్ని ముంచి వేసింది. ఇటువంటి సంక్షోభ స్వభావం పెట్టుబడిదారీ విధానానికి ఉన్నందున కార్మికోద్యమానికి తాత్కాలిక ఎదురు దెబ్బలు తగులుతున్నా, మళ్లీ పునరుజ్జీవం పొంది పెట్టుబడిదారీ విధానాన్ని సవాల్ చేసే పరిస్థితి పదేపదే పునరావృతం అవుతునే ఉంటుంది.

సరళీకరణ విధానాలు ప్రపంచవ్యాప్తంగా విస్తరించిన తర్వాత సంప్రదాయక కార్మికవర్గ ఉద్యమం బలహీనపడింది. శాస్త్ర సమాచార సాంకేతిక రంగాల్లో వచ్చిన తీవ్రమైన మార్పులు ఉత్పత్తి పద్ధతుల్లో, పని పద్ధతుల్లో, వినిమయ పద్ధతుల్లో, ఇంకా అనేక రంగాల్లోని సామాజిక పరిస్థితులలో మార్పులు తెచ్చాయి. ఇవి కార్మిక వర్గ ఐక్యతను సులభంగా విచ్ఛిన్నం చేయడానికి దోహదపడ్డాయి. కార్మికోద్యమం ముందు కొత్త సవాళ్లను ఉంచాయి. సోషలిస్టు వ్యవస్థ బలహీన పడటం, సోషలిస్టు సమాజం పట్ల అనుమానాలను వ్యాపింప చేయడంలో పాలకవర్గాలు కొంతమేరకు కృతకృత్యులు కావడం వల్లకూడా కార్మికశక్తి బలహీనపడింది. అయితే ఈ నూతన సవాళ్లను ఎదుర్కొనడానికి కొత్తమార్గాలను అన్వేషిస్తూ, ఐక్యతను పెంపొందించడానికి కొత్త పద్ధతులను అనుసరిస్తూ మళ్లీ కార్మికవర్గ ఉద్యమాలు జీవం పోసుకుంటున్నాయి. రాబోయే కాలంలో కార్మికవర్గ ప్రతిఘటనా శక్తి ఇంకా బలోపేతం అవుతుంది. ఆ పరిస్థితి మిగతా తరగతుల, వర్గాల పోరాటాలను కూడా ఉత్తేజపరుస్తుందనే దాంట్లో సందేహం లేదు.

**ప్రశ్న : బహుళ పార్టీ వ్యవస్థ ఉంటే కార్మికవర్గ నియంతృత్వం అమలు చేయడం సాధ్యం కాదన్నట్లుగా ఏకపార్టీ వ్యవస్థను సోషలిస్టు దేశాలలో కొనసాగిస్తున్నారు కదా! లాటిన్ అమెరికా దేశాలలో అమెరికన్ సామ్రాజ్య వాదానికి, ఆ దేశంలో ఉన్న పెట్టుబడిదారులకు వ్యతిరేకంగా పనిచేస్తూ ఎన్నికలలో గెలవడం జరిగింది కదా. అక్కడ బహుళపార్టీ వ్యవస్థలో కూడా కార్మికవర్గ నియంతృత్వం అమలు జరిగినట్లు కదా. ఇదే కాకుండా కార్మికవర్గ నియంతృత్వం పేరిట పార్టీ నియంతృత్వం, వ్యక్తుల నియంతృత్వం అమలు జరిగినట్లు నేను భావిస్తున్నాను. దీనికి ప్రత్యక్ష ఉదాహరణ ఉత్తర కొరియా. కొంతకాలం క్రితం సెంట్రల్ యూనివర్సిటీ (హైదరాబాద్) నందు జరిగిన సదస్సులో ప్రకాశ్‌కరత్ గారు సోషలిస్టు వ్యవస్థలో కూడా బహుళ పార్టీ వ్యవస్థను కొనసాగించవచ్చని చెప్పినట్లు పత్రికలో చూశాను. బెంగాల్‌లో ఎన్నికలు ఉంటేనే మన పార్టీ కొన్ని పొరపాట్లు చేసినట్లు అనిపిస్తుంది. ఎన్నికలు లేకుంటే ఎలా ఉంటుంది? కార్మికవర్గ నియంతృత్వాన్ని నిజమైన కార్మికవర్గ నియంతృత్వంగా అమలు చేయడం సాధ్యమా?**

**– పి. రమణారెడ్డి, నేరేడుచర్ల**

మార్క్సిజంలో కార్మికవర్గ నియంతృత్వం అన్నమాట చాలా వివాదాలకు, విపరీత అర్థాలకు, విభిన్న వాఖ్యానాలకు గురైంది. పెట్టుబడిదారీ విధానంలో, సోషలిస్టు విధానంలో, కమ్యూనిజంలో రాజ్యం యొక్క స్వభావాన్ని మార్క్స్ వివరించాడు. పెట్టుబడిదారీ విధానంలో రాజ్య వ్యవస్థ స్వభావం బూర్జువా నియంతృత్వం అని, సోషలిజంలో కార్మికవర్గ నియంతృత్వం అని, కమ్యూనిజంలో రాజ్యమే అంతరించి పోతుందని మార్క్స్ చెప్పాడు. ఈ బూర్జువా నియంతృత్వం అనేది స్వభావాన్ని తెలియజేస్తుంది. వివిధ పెట్టుబడిదారీ దేశాల్లో రాజ్యం స్వరూపం వివిధ రూపాల్లో ఉండొచ్చు. రాజ్యాంగబద్ధ పాలనతో ప్రజాస్వామిక దేశాలుగా చెప్పుకునే దేశాల్లో కూడా ఉండే రాజ్యవ్యవస్థ యొక్క స్వభావం బూర్జువా నియంతృత్వమే. అందువల్ల పెట్టుబడిదారీ దేశాల్లో ఆయా పరిస్థితులను బట్టి రాజ్యం రాజ్యాంగబద్ధ రూపంలో (ఇందులో కూడా అధ్యక్షతరహా, పార్లమెంటరీ తరహా, దామాషా పద్ధతి తరహాలుగా ఉండవచ్చు) లేదా నియంతృత్వ రూపంలో కూడా ఉండొచ్చు. రూపాలేమైనా అవన్నీ బూర్జువా నియంతృత్వ స్వభావం కలిగినవే. అలాగే పెట్టుబడిదారీ వ్యవస్థ స్థానంలో సోషలిజం స్థాపన అయినపుడు రాజ్యం యొక్క రూపాల్లో పరిస్థితులను బట్టి తేడాలుంటాయి. కొన్ని దేశాల్లో ఏకపార్టీ పాలనగా ఉండవచ్చు. సోవియట్ యూనియన్, చైనాలలో (అంటే మొట్టమొదట సోషలిజం సాధించుకున్న ఈ దేశాలను నాశనం చేయాలని సామ్రాజ్యవాద దేశాలు నిరంతరం కుట్రలు చేస్తున్న సంద

ర్థంలో) కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో ఏక పార్టీ పాలనలు ఏర్పడినాయి. దీనర్థం కార్మికవర్గ నియంతృత్వం అంటే ఏకపార్టీ పాలన అని కాదు. కార్మికవర్గ నియంతృత్వం అనేక రూపాల్లో ఉండొచ్చు. రాజ్యాంగబద్ధమైన ఎన్నికలు, బహుళ పార్టీల ప్రాతిపదికపై ఏర్పడే పద్ధతి మీద కూడా ఉండవచ్చు. అయితే సార్వత్రిక ఎన్నికల ప్రాతి పదికన బహుళపార్టీలు వ్యవహరించగలిగే సోషలిస్టు ప్రజాస్వామ్యం, ఏకపార్టీ పాలనకన్నా మెరుగుగా ఉండగలదని అనుభవం చెబుతున్నది. అందువలన భారతదేశంలో సోషలిస్టు రాజ్యాం గంపై ఆధారపడిన బహుళపార్టీ వ్యవస్థతో రాజ్యం ఏర్పాటు చేయడం సాధ్యమని, మంచి దని అలా కూడా సోషలిస్టు వ్యవస్థను నిర్మించ వచ్చని సిపియం భావించింది. అందుకే సిపి యం తన విధాన పత్రాల్లో కానీ, సిపియం నాయకులు చేసిన ప్రసంగాల్లో కానీ, సోషలిస్టు వ్యవస్థలో బహుళపార్టీ విధానాన్ని సమర్థించడం జరిగింది. రాజ్య స్వభావాన్ని, రాజ్య రూపాల్నీ గందరగోళ పర్చకపోతే మార్క్సిస్టు పార్టీ యొక్క అవగాహన సులభంగానే అవగతమవుతుంది.

**ప్రశ్న : చైనాలో మార్క్సిజం అమలు జరుగు తుందా; అక్కడ వ్యత్యాసాలు పెరిగిపోతున్నవి కదా! మార్క్సిజం అమలు జరగకుంటే గతంలో మన పార్టీ చౌఎన్‌లై, లిషావ్‌చీలాంటి వారిని సమర్థించి, కొంత మేరకు మావో విధానాలను వ్యతిరేకించింది కదా! డెంగ్, చౌ ఎన్ లై వర్గం వారని తెలిసింది. ఆ రకంగా మన అంచనా తప్పా?**

చైనా కమ్యూనిస్టు పార్టీ మార్క్సిజాన్ని తన దేశ పరిస్థితులకు అన్వయించుకొని విప్లవాన్ని సాధించింది. విప్లవానికి ముందు కమ్యూనిస్టు పార్టీ నిరంతరం తన విధానాలలో పొడచూపిన మితవాద, అతివాద ధోరణులను తగిన సమ యంలో గుర్తిస్తూ, సవరించుకుంటూ ముందుకు సాగడం వలన, అలాగే జాతీయ, అంతర్జాతీయ పరిస్థితులు కలిసి రావడం వలన విప్లవాన్ని సాధించింది. విప్లవం 1949లో జయప్రదం అయిన తర్వాత కూడా దేశంలో సోషలిజం నిర్మాణానికి సంబంధించి అనుసరించాల్సిన విధానాల గురించి చైనా కమ్యూనిస్టు పార్టీలో నిరంతరం మథనం జరుగుతునే ఉన్నది. అతి వాద, మితవాత ధోరణులు పొడసూపి నపుడు వాటిని సరిదిద్దుకోవడంలో ఇప్పటివరకు ఆ పార్టీ జయప్రదం అయింది.

సాధారణంగా కమ్యూనిస్టు పార్టీలో వ్యక్తమ య్యే ధోరణులను పార్టీ నాయకుల పేర్లకు ఆపా దించి చెప్పుకోవడం ఆనవాయితీ అయింది. ముఖ్యంగా బూర్జువా మీడియా ఇటువంటి పద్ధతులతో ప్రచారం చేస్తుంది. కమ్యూనిస్టు పార్టీ సాహిత్యంలో కూడా కృశ్చేవ్ లైన్ అని, గోర్బచెవ్ లైనని, లీషావ్‌చీ లైననీ, మావో లైననీ, డెంగ్ లైననీ యధాలాపంగా వినియోగించడం జరుగు తూ ఉంటుంది. అయితే వాస్తవంగా కమ్యూనిస్టు పార్టీలో వ్యక్తమయ్యే ధోరణులు వ్యక్తులతో వచ్చేవి కాదు. వచ్చిన ధోరణులను సులభంగా వ్యక్తం చేయడానికి వ్యక్తుల పేర్లు వాడుతుంటారు. ఇది అంత శాస్త్రీయమైన పద్ధతి కాకపోయినా ఆనవాయితీ అయిపోయింది. ప్రస్తుతం చైనాలో కమ్యూనిస్టు పార్టీ అనుసరిస్తున్న విధానాల స్వభావం గురించి ఆదేశంలోనూ, బయట కూడా చర్చ జరుగుతున్నది. అయితే సోషలిస్టు నిర్మాణానికి ఎదురౌతున్న సవాళ్లను పరిష్కరించు కోవడంలో ఇప్పటివరకు కమ్యూనిస్టు పార్టీ జయప్రదం అయిందనే చెప్పుకోవచ్చు. భవిష్యత్ గురించి ఊహాగానాల కన్నా అక్కడ జరుగుతున్న పరిణామాలను నిరంతరం పరిశీలిస్తుండటం మంచిది.

**ప్రశ్న : ఒకే దేశం రెండుగా విడిపోయి రెండు భిన్న వ్యవస్థలు అమలు జరిపిన కొరియా, జర్మనీలలో పెట్టుబడిదారి వ్యవస్థ అమలు జరిగి న దక్షిణ కొరియా, పశ్చిమ జర్మనీలు వస్తు గతంగా మెరుగైన స్థితిలో ఎందుకున్నవి?**

రెండో ప్రపంచయుద్ధం తర్వాత కొరియా, జర్మనీ, వియత్నాం దేశాలను రెండు ముక్కలుగా విడగొట్టి సామ్రాజ్యవాదం తన పట్టును నిలుపు కోవడానికి పూనుకున్నది. అయితే వియత్నాంలో విప్లవ శక్తులు పోరాటాన్ని సాగించి మొదట ఫ్రెంచి, తర్వాత అమెరికన్ సామ్రాజ్యవాదులను ఓడించి, 1975లో ఉత్తర, దక్షిణ వియత్నాం లను ఏకీకృతం చేసి సోషలిజాన్ని జయప్రదంగా నిర్మిస్తున్నాయి. అయితే సామ్రాజ్యవాదులుతూర్పు యూరప్‌లోని సోషలిస్టు దేశాలను చుట్టుముట్టి నిరంతర యుద్ధ పరిస్థితులను వాటిపై రుద్ది, బలహీనం చేసి, తుట్టతుదకు అవి కూలిపోయే పరిస్థితిని సృష్టించారు. ఈ పరిస్థితులలో భాగంగానే తూర్పు జర్మనీలో సోషలిజాన్ని దెబ్బతీసి తూర్పు, పశ్చిమ జర్మనీలను విలీనం చేసి తూర్పు ప్రాంతంలో కూడా పెట్టుబడిదారీ వ్యవస్థను పునరుద్ధరించడం జరిగింది. అదే పరిస్థితిని కొరియాలో కూడా తీసుకురావడానికి సామ్రాజ్యవాదులు ప్రయత్నిస్తున్నా ఇప్పటివరకు జరగలేదు. సోవియట్ యూనియన్ ఉన్న కాలం లో కొంత సహాయం అందించినప్పటికీ చిన్న దేశాలైన ఉత్తర కొరియా, తూర్పు జర్మనీలుతమ సోదర భాగాలకన్నా మించి అభివృద్ధి కాగల పరి స్థితులు ఆనాడు లేవు. అందుకే ఆ వెనుక బాటుతనం ఆయా ప్రాంతాల్లో ఇప్పటికీ కొనసాగుతున్నది.

---

# భారత దేశం భావన: ఆర్‌ఎస్‌ఎస్

(23వ పేజీ తరువాయి)

పేదలంటే వారికీ కించిత్తు లెక్కే లేదు. కేవలం వారికీ నిధులను సమకూర్చే ధనికులే వారికి ముఖ్యం. బీజేపీకి ఉన్నత వర్గాలు, ఉన్నత తరగతులు మద్దత్తునిస్తాయి. అందువలన వారు పరిపాలించాలంటే మతతత్వాన్ని ఉపయోగించుకుంటుండవలసిందే. ఇలా చేసే వారిలో వారే మొదటి వారు కాదు. జర్మనీలో నాజీలు ఇలాగె చేసారు. ఆర్‌ఎస్‌ఎస్ గురువు గోల్వాల్కర్ జర్మనీలో హిట్లర్ యూదుల ఎదల అనుసరించిన విధానాలను పూర్తిగా సమర్ధిస్తూ భారత దేశంలో ముస్లింల ఎడల ఇలాగే ఉండాలనేవారు. అందువలనే ముస్లిం వ్యతిరేకతే ఆర్‌ఎస్‌ఎస్ ఏకైక నినాదం. హిందుత్వకి వ్యతిరేకతను ఏమాత్రం సహించదు. ఒక సామాన్య పాఠ్య పుస్తకంలో రుగ్వేదం క్రీ. పూ. 8000 సంవత్సరంలో కాదు 1500 సంవ త్సరంలోది అన్నా సహించే పరిస్థితి లేదు. ఈ రోజు జరుగుతున్న దబోల్కర్, పన్సారే, కల్బుర్గిల హత్యలు ముందే నిర్ణయించిన విధానంలోని అంశాలే. ప్రజలను భయ భ్రాంతులను చేసి నోరుమూయించాలని వారి పన్నాగం. ఐసిఎహెచ్‌ఆర్, ఐసిఎస్‌ఎస్‌ఆర్, జవహర్లాల్ నెహ్రూ విశ్వవిద్యాలయాలను ఎవరు నడుపుతున్నారన్నది కాంగ్రెస్‌కి అనవ సరం. కానీ ఆర్‌ఎస్‌ఎస్‌కి అవసరం. ప్రతి సంస్థని మొద్దులతో నింపుతున్నారు. భారత దేశ చరిత్రని, రాజ్యాంగాన్ని తప్పుగా చిత్రిస్తున్నారు. అందువలన భారత దేశంలోని చదువుకున్న ప్రజలపై లేదా రాతపూర్వకంగా సమాధానాలు చెప్పగల వారిపై, మాట్లాడగల వారిపై మరింత బాధ్యత ఉన్నది. ముస్లింలపై దాడి అంటే కేవలం ముస్లిం తరగతిపైనే దాడి కాదు. అది భారత దేశం పైనే దాడి. ఇప్పుడిప్పుడు ఎక్కువమంది ఈ వాస్తవాన్ని గుర్తిస్తున్నారు. ఇండియన్ ఎక్స్‌ప్రెస్ గాని టైమ్స్ అఫ్ ఇండియా గాని మరే పత్రికయినా చదవండి. అందులో ఈ మార్పు గుర్తించడాన్ని మీరు గమనిస్తారు. హిందీ ప్రచార మాధ్యమాలలో కూడా ఈ గుర్తింపు వస్తుండడం సంతోషించ దగ్గవిషయం. మన మధ్య ఉన్న చిన్న చిన్న పేచీలను పక్కన పెట్టి బీజేపీ ఆర్‌ఎస్‌ఎస్‌ల 'ఆదర్శ భారతం' కి వ్యతిరేకంగా అందరూ కలిసి నిలవడమే మన తక్షణ కర్తవ్యం.

**అనువాదం : కె. ఉషారాణి**

# సాటిలేని సైద్ధాంతిక మార్గదర్శి

( 2వ పేజీ తరువాయి )

తాలు తెచ్చారు. మహా కథనాలు లేదా సిద్ధాంతాలు(గ్రేట్ నారేటివ్స్)కు కాలం చెల్లిందని సూత్రీకరించారు. ఆయన శతవర్ధంతి తర్వాతి రెండవ పాతికేళ్ల కాలం అంటే – 21వ శతాబ్ది నాటికి పరిస్థితి ఏమిటి? బిబిసి మనకాలపు మహాతాత్వికులెవరని ఆన్‌లైన్ పోలింగ్ జరిపితే మార్క్స్ అగ్రస్థానంలో వచ్చారు. సోవియట్ యూనియన్ విచ్ఛిన్నమైపోయిన 1990ల తర్వాత ప్రపంచంలో ప్రబలంగా కాలూనిన ప్రపంచీకరణ 170 ఏళ్ల కిందట మార్క్స్ ఎంగెల్సుతో కలసి రచించిన అసమాన చారిత్రిక పత్రం 'కమ్యూనిస్టు ప్రణాళిక'లో రాసిన దానికి చాలా దగ్గరగా వుండటం ఇందుకు కారణమైంది. 1998లో కమ్యూనిస్టు ప్రణాళిక 150వ వార్షికోత్సవం జరిగిన ఏడాదే ప్రపంచీకరణ మొదటి కుదుపులు చూసింది. తర్వాత మరో పదేళ్లకు అంటే 2008 నాటికి అమెరికాలో ద్రవ్య సంక్షోభం ప్రపంచాన్ని కుదిపేసింది. వీటిని ఎలా అర్థం చేసుకోవాలంటే అనివార్యంగా మార్క్స్‌ను చదవాల్సిందేనని మహా పెట్టుబడిదారీ ఆర్థిక వేత్తలు కంప్యూటర్ యుగ మేధావులు కూడా ఒప్పుకోవలసి వచ్చింది. ప్రముఖ పెట్టుబడిదారులలో ఒకరైన జార్జి సొరెస్ ఏమన్నాడంటే 'పెట్టుబడిదారీ విధానం గురించి మనం ఇప్పుడు చూడాల్సిన విషయాలు ఈ మనిషి 150 ఏళ్ల కిందటే చెప్పాడు' అని వ్యాఖ్యానించారు. మార్క్స్ గురించి కొత్తగా పుస్తకాలు రావడం ఉధృతమైంది. మార్క్స్ పగతీర్చుకుంటున్నాడు, వర్గ పోరాటం ప్రపంచాన్ని మలుస్తున్నది' అని అమెరికన్ పత్రిక టైమ్ 2013 మార్చి 25న పెద్ద కథనం ఇచ్చింది. ఆయన భావాలకు కాలం చెల్లిందని భావించిన వారంతాకళ్లుతెరిచి చూడాలని వర్గపోరాటం యూరప్ దేశా లలో ఎలా పెరుగుతున్నది సోదాహరణంగా పేర్కొంది. పెట్టుబడిదారీ వ్యవస్థపై ఆయన నిశిత విమర్శ చాలా నిజమని జరిగే పరిణామాలు చెబుతున్నాయని వ్యాఖ్యానించింది. అమెరికాలోనే పెరిగిన సంపదలో 74శాతం కేవలం 5 శాతం మంది చేతుల్లోకి వెళ్లినట్టు ఇపిఐ(ఎకనామిక్ పాలసీ ఇన్‌స్టిట్యూట్) ఇచ్చిన నివేదికను ఉటంకిస్తూ ఆర్థిక అసమానతల పెరుగుదల గురించిన మార్క్స్ అంచనాలను ఈ లెక్కలు నిజం చేస్తున్నాయని టైమ్స్ రాసింది.( మన దేశంలోనూ కేవలం ఒక్క శాతం మంది చేతిలో 58 శాతం సంపద కేంద్రీకృతం కావడం చెప్పుకుంటున్నదే) విధాన నిర్ణేతలు ఈ వాస్తవాలను గుర్తించి తగు చర్యలు తీసుకోకపోతే మార్క్స్ చెప్పిన వర్గపోరాటం ఉధృతమవడం తథ్యమని హెచ్చరించింది. మరోసారి మాంద్యం విరుచుకుపడవచ్చని ఎకనామిస్ట్ పత్రిక హెచ్చరించింది.(2015) ఇలాటి తాజా కథనాలు కూడాచాలా వున్నాయి. తర్వాత బ్రెగ్జిట్ వంటి పరిణామాలూ చూశాం. అమెరికాలో గత అధ్యక్ష ఎన్నికల పోరాటంలో మొదట గణనీయమైన ప్రభావం చూపిన బెర్నీ శాండర్స్ ఇదే భాషలో మాట్లాడారు. తర్వాత ఆయనను తప్పించారు.

ఇవన్నీ మార్క్స్ భావనల తాజా చెల్లుబాటును నిరూపించే ఉదాహరణలు. మన దేశంలోనూ ఇటీవల నోట్లరద్దు జిఎస్‌టి, ప్రభుత్వ వ్యవస్థల ప్రైవేటీకరణ, విద్య వైద్యం దిగజారుడు, బ్యాంకురుణాల ఎగవేత, వ్యవసాయ సంక్షోభం వంటివి చూస్తున్న కొద్ది కొంతవరకు భ్రమలు తొలగిపోతున్న స్థితి. దేశ విదేశీ గుత్తాధిపతుల కనుసన్నల్లో నడిచే విధానాలపై కాస్త ఆలోచించ గలిగిన వారు కూడా సంపద ఎవరి పాలవుతుందో అర్థం చేసుకోగల స్థితి. ఈ సమస్యలపై అన్ని ఉద్యమాలూ ఆందోళనలూ ఒకే స్థాయిలో వున్నా లేకున్నా పోరాటం తప్పదని పోరాడేది మాత్రం కమ్యూనిస్టులేనని ప్రత్యర్థులు కూడా అంగీకరిస్తుంటారు. మరోవైపు కరుడుగట్టిన మతవాద మితవాద ప్రభుత్వం వేగంగా కార్పొరేట్లకు దాసోహమై పోవడం కనిపిస్తున్నది. అటు అదానీ ఇటు అంబానీ మధ్యలో ప్రధాని చందంగా మారింది. పశ్చిమ దేశాలలో మితవాద శక్తులు ప్రపంచీకరణను వ్యతిరేకించి జాతీయవాదాన్ని ప్రబోధిస్తుంటే మన దేశం వంటి చోట్ల ఈ శక్తులు దానికి ప్రధాన సేవకులుగా మారడం ఒక విపరీతం. వివిధ పాలక పార్టీల మధ్య రాజకీయంగా గాని ఆర్థికంగా గాని తేడా లేదని తేలిపోతున్నది. ఈ నేపథ్యంలో ప్రగతిశీల ప్రజాస్వామిక శక్తులు మరింత విశ్వాసంతోనూ ముందుకు సాగడానికి మార్క్స్ బోధనలే మార్గదర్శకమవుతున్నాయి. ఇక్కడ మనం ఆర్థికాంశాలే ప్రస్తావించినా సామాజిక సాంస్కృతిక కోణాలలోనూ మార్క్సిజం సూత్రాలను అన్వయించుకోవచ్చు. మార్క్స్ ద్విశత జయంతి సందర్భంలో ఇందుకు సంబంధించిన వివిధ కోణాలపై ప్రత్యేకంగా చర్చించి పాఠాలు తీసుకుంటే ఆచరణ ఇంకా పదునెక్కుతుంది.

❊

# స్ఫూర్తినిచ్చిన అనుభవాలు

(30వ పేజీ తరువాయి)


ధోరణి ఆర్భాటపు ఖర్చుల్లో కన్పిస్తున్నదని చర్చల్లో వచ్చింది. మూఢనమ్మకాలకు, సాంప్రదాయ పద్ధతులకు, ఆచారాలకు భిన్నంగా వుండటంపై మొదట్లో బంధువులు, పరిసరాల వారు వింతగా చూడటం, తేడాగా ఉన్నామని తమ గురించి చెప్పుకునే వారని చర్చల్లో వచ్చింది. తాము అనుసరించే పద్ధతుల వలన టెన్షన్లు, అదనపు ఖర్చులు లేకుండా సంతోషంగా ఉండటాన్ని చూసి, క్రమంగా తమ పట్ల వారు గౌరవంగా, సానుకూలంగా ఉంటున్నారని చెప్పారు. మనం చేస్తున్న పనికి, ఖర్చుకు పొంతన లేకపోతే మన తోటివారికి, చుట్టూ ఉండే ప్రజలకు మన నిజాయితీపై, మన ఆశయాలపై గౌరవం ఉంటుందా? అన్న అంశం చర్చకు వచ్చింది. మన పద్ధతులు ప్రత్యేకంగా ఉంటాయని ఇతరులు భావిస్తుంటేనే మనం గర్వపడాలని చెప్పారు.

పార్టీ కార్యకర్తల కుటుంబాల సమ్మేళనంలో అనేక ప్రయోజనాలు కన్పించాయని చెప్పారు. చర్చకు వచ్చిన అనుభవాలు ఎవరికి వారే ఆలోచించుకొనేలా ఉన్నాయన్నారు. మనం చేస్తున్న కృషి – అవసరం, ప్రాధాన్యతను బట్టి జీవన శైలిలో రావాల్సిన మార్పులు, తోటి వారితో పోల్చుకోవటం గాకుండా ఎవరికి వారే ఇతరులకు మోడల్‌గా ఉండాలన్న ఫీలింగ్ తెచ్చింది. ఇలాంటి కుటుంబ సభ్యుల సమ్మేళనాల్లో రాజకీయ విషయాల బోధన కన్నా అనుభవాలు తెలుసుకోవటంలో ప్రయోజనాలు ఎక్కువగా ఉంటాయని చెప్పారు. ఈ విధంగా కుటుంబాలు తరచుగా కలవాలని సూచించారు.

అనివార్య కారణాల వలన హాజరు కాని తమ కుటుంబ సభ్యుల గురించి ఎంతో 'మిస్' అయ్యారన్న ఫీలింగ్‌ను కొందరు వ్యక్తం చేశారు. ఈ సమ్మేళనంలో వ్యక్తమయిన అభిప్రాయాలను బట్టి కార్యకర్తల కుటుంబాల అవగాహన, పరిపక్వత ఊహించిన దానికంటే బాగా ఉన్నాయని పార్టీ జిల్లా కమిటీ భావించింది. పార్టీ కుటుంబాల సమ్మేళనాన్ని భవిష్యత్తులో 6 నెలలకు లేదా సంవత్సరానికి ఒక సారి తప్పనిసరిగా జరపాలనే నిర్ణయానికి వచ్చింది.

❊

RNI Reg. No. APTEL/2006/17554 Posted on 05-08-2017 (36 pages) Postal Regd. No VJ/172/2015-17



# అట్టడుగు వర్గాల అలవాట్లలో వాళ్ళ గతకాలపు జీవితం, వాళ్ళను నాగరిక సమాజం లొంగదీసుకున్న క్రమం రెండూ గోచరిస్తాయి

**- డి డి కోశాంబి**

మనదేశంలో కొత్త వ్యవస్థ ఎప్పుడు వచ్చినా అది పాత వ్యవస్థను నాశనం చేయకుండా, తనకు లోబరచుకొని అట్టడుగు పొరలలోనికి చేర్చుకుంది. కాబట్టి ఈ అవశేషాలు వెనుకబడ్డ సామాజిక రంగాలలో ఉంటాయి. 'వెనుకబడ్డ' అంటే ఎక్కడో అడవులలో అనికాదు. మహానగరంలోనూ ఉంటాయి. మన కుటుంబాలలోనూ ఉంటాయి. మాతృస్వామ్యం నుండి పితృస్వామ్యానికి జరిగిన మార్పు మన చరిత్రలోని తొలి పరిణామాలలో ఒకటి. కాబట్టి మన కుటుంబాలలోని స్త్రీల అలవాట్లూ, ఆచారాలూ గతం ఛాయలను ఎక్కువగా కలిగిఉంటాయి. స్త్రీలకు ప్రత్యేకమయిన పండుగలు– బ్రాహ్మణుల వరలక్ష్మి వ్రతంగానీ, అ బ్రాహ్మణుల బోనాల పండుగకానీ – చరిత్ర పరిశోధకులకు ఎక్కువగా ఉపయోగపడతాయి. ఆటవికులు ఆహార సేకరణ మాని వ్యవసాయక సమాజం అట్టడుగు పొరల్లోనికి శూద్ర (లేక పంచమ) కులాలుగా వచ్చి చేరడం మరొక ముఖ్యమయిన పరిణామం. కాబట్టి సమాజంలోని అట్టడుగు వర్గాలలో ఇంకా మిగిలిపోయిన అలవాట్లలో, వాళ్ళ గతకాలపు జీవితం, వాళ్ళను నాగరిక సమాజం లంగదీసుకున్న క్రమం, రెండూ గోచరిస్తాయి. బ్రాహ్మణ వాదుల ఆమోదం పొందినదే 'భారతీయ సంస్కృతి' అనీ, సంస్కృతీకరించబడినదే సంస్కారవంతుల భాష అనీ, తక్కినదంతా 'మన సంస్కృతి' కాదని భావించడం వల్ల గతకాలపు ఛాయలు మిగిలి పోయిన రంగాలను తక్కువగా చూడడం జరుగుతోంది. దానివల్ల చారిత్రక దృష్టి లోపించిన చరిత్ర పరిశోధకుడు న్యూనతా భావం వల్ల జనం అలవాట్లలో గమనార్హమయిన విషయాలను విస్మరించే ప్రమాదం ఉంది.

ప్రాచీన సాహిత్య మూలాలను పురావస్తు ఆధారాలు ఉన్న మేరకే విశ్వసించాలి. పద విశ్లేషణ ఆధారంగా, శాసనాల శకలాల ఆధారంగా ఊహాగానాలు చేయడం మానుకోవాలి. సాహిత్య, పురావస్తు ఆధారాలలో రాజవంశాల కాలను క్రమణిక కోసంకాక, ఉత్పత్తి శక్తుల, ఉత్పత్తి సంబంధాల పరిణామం ఛాయల కోసం వెతకాలి. ఈ పరిణామం అన్ని దశలలోనూ వదిలి వెళ్ళిన సామాజిక అవశేషాల నుండి గతాన్ని పునర్నిర్మించుకోవాలి. అన్నిటినీ మించి వర్తమాన సమాజం కింది పొరలలోని ఆచార, వ్యవహార సంబంధమైన అవశేషాలను జాగ్రత్తగా (ఎటువంటి న్యూనతాభావం గాని, అట్లాగని సెంటిమెంటల్ సంస్కరణ మనస్తత్వంగాని లేకుండ) పరిశీలించి, నైసర్గిక భౌతిక పరిస్థితులలో, సాహిత్య పురావస్తు ఆధారాలతో సమన్వయ పరచాలి.

అన్వయంతోనే పద్ధతి అర్థవంతమవుతుంది. ప్రాచీన భారతదేశ చరిత్రకు అంతస్సూత్రంగా ఒక ఆర్థిక క్రమం నడిచింది. ఈ ఆర్థిక క్రమంలో మూడు దశలున్నాయి. ఒకటి. ఆహార సేకరణ స్థానంలో ఆహార ఉత్పత్తి చేపట్టడం. ఈ రెంటింటికీ మధ్య దశగా ఒక్కొక్కసారి పశు పోషణ వస్తుంది. రెండు. ఆహార ఉత్పత్తి ప్రాతిపదికగా గల స్థిర నివాస గ్రామాలు ఏర్పడడం. మూడు. ఆ గ్రామాలలో శ్రమ విభజన అభివృద్ధి చెంది, అవి చాలా వరకు స్వయం పోషకమయి, భూస్వామ్య వ్యవస్థకు పునాది ఏర్పడడం. క్రీ.పూ. 1000 ప్రాంతంలో ప్రారంభమయిన ఈ క్రమం క్రీ.శ. 1000 నాటికి ఒక కొలిక్కి వచ్చింది. (పూర్తి అయిందని కాదు – ఇప్పటికీ పూర్తి కాలేదు)

మూడు దశలు అంటున్నామంటే ఇవి కాల క్రమంలో మూడు స్పష్టమయిన దశలుగా ఉన్నాయని కాదు. అట్లా ఉండివుంటే ప్రాచీన బారత చరిత్రను మూడు కాలాలుగా విభజించి ఉండవచ్చును. కాని ఒకప్రాంతం ఒక దశలో ఉంటే పక్క ప్రాంతం ముందు దశలోనో, తరువాతి దశలోనో ఉంది. గంగా యమునా తీర ప్రాంతంలో స్థిర వ్యవసాయ గ్రామాలు ఏర్పడుతున్న కాలంలో దక్కన్‌లో ఇంకా ఆహార సేకరణే జీవనాధారంగా ఉంది. అయితే ఈ వైవిధ్యానికి ఒక క్రమం ఉంది. చరిత్రకు అంతస్సూత్రంగా నడిచిన ఈ ఆర్థిక క్రమం ఎక్కడికక్కడ స్వతంత్రంగా ప్రారంభం కాలేదు. అది ఒక చోట ప్రారంభమయి ఇతర ప్రాంతాలకు విస్తరించింది. చరిత్ర కాలక్రమంలోనే కాక భౌగోళికంగా గూడ 'ప్రవహిస్తుంది'. ఆహార ఉత్పత్తిని అలవర్చుకొని నాగరికులయిన వాళ్ళు తమ పరిసరాలలోని ఆటవికులకు గూడ ఆహార ఉత్పత్తిని అలవర్చి తమకు లోబరచుకున్నారు. దానికి కావలసిన సామాజిక నిర్మాణాన్ని (ఉత్పత్తి సంబంధాలను) వాళ్ళకు సమకూర్చారు. పంజాబులో ప్రారంభమయిన ఈ మార్పు తూర్పు దిక్కుగా బీహార్ చేరి, అక్కడి నుండి 'దక్షిణాపథం' మీదుగా గోదావరి తీరం చేరి అక్కడి నుండి పడమటి దక్కన్‌కు, తూర్పున గోదావరి ఒడ్డున ఆంధ్ర ప్రాంతానికి విస్తరించింది. ఆ క్రమంలో తొలినాటి సమాజం సంఘర్షణకూ, మార్పుకూ, సమయ్మేళనానికీ లోనయింది. "చరిత్రలో చూస్తే మనకు కనిపించే దేమిటంటే ఆహారాన్ని సేకరించి జీవించే జనం పల్చగా పరచుకున్న దేశంలో ఆహారాన్ని ఉత్పత్తి చేసే సమాజం నెమ్మదిగా విస్తరించడం" అనీ, "గణాలు నివసించే భూమిలోకి వ్యవసాయక గ్రామీణ ఆర్థిక వ్యవస్థ విస్తరించడం భారతదేశంలోని మొట్టమొదటి గొప్ప సామాజిక విప్లవం".

**(డి.డి. కోశాంబి రచించిన 'ప్రాచీన భారతదేశ చరిత్ర' నుండి ఈ వాక్యాలు గ్రహించబడ్డాయి)**

Printed and Published by B.V. Raghavulu on behalf of CPIM AP Committee. Printed and Published at Prajasakti Printers & Publishers private Ltd. D .No 14-12-19, Krishna Nagar, Tadepalli (M) Guntur Dt. Ph: 9490099275 .Editor : S. Venkatarao, RNI Reg.No. APTEL/2006/17554. Vol.12, No.4. Published on August 1, 2017